Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No.14 | సంచిక : 149 Issue No.149 | గురువారం Thursday | అక్టోబరు 23, 2025 23 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 16 Pages 16 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఉద్దేశం ఏంటి.. వ్యవహారం ఏంటి ?

తురక అమరనాథ్ తిరుపతి ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

శిల్పారామం అంటేనే సాంప్రదాయ కళలు, చేతివృత్తులు, పర్యాటకం, సంస్కృతిని ప్రోత్సహించే కేంద్రం. భారతీయ కళల చరిత్ర, హస్తకళల ప్రదర్శనలు, వర్క్‌షాప్‌లు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కళాకారుల ప్రతిభకు వేదిక కల్పించడమే దీని అసలు ఉద్దేశం. కానీ తిరుపతి శిల్పారామం విషయానికి వస్తే, ఈ లక్ష్యం పూర్తిగా దానికి వ్యతిరేకంగా జరుగుతుంది. ఉన్నతధికారులు, రాజకీయ శక్తుల ద్వారా పక్కదారి పట్టిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తిరుపతి శిల్పారామంపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల చేతివాటంతో ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నారనే అభియోగాలు కళాకారుల, సంఘాల నుంచి చేతి వృత్తులు వర్గాలనుంచి వినిపిస్తున్నాయి.

- చేతి వృత్తులు ఫుట్ పాత్ పైన
- ప్రవేట్ సంస్థలకు లీజు పేరుతో దారాదత్తం
- శిల్పారామం ఉన్నత అధికారుల చేతి వాటం
- వెనకున్న అదృశ్య శక్తి ఎవరూ?








ప్రజల మనసుల్లో ఒక్క ప్రశ్న మెదులుతుంది శిల్పారామం ఉద్దేశం ఏంటి, వ్యవహారం ఏంటి? అని. ఇంతటి వ్యవహారాన్ని చేసి తమకేమి తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వారు మంచివారే గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది అనుకుందాం! మరి మంచి ప్రభుత్వం మంచి అధికారులు నియమించాక జరిగిందేంటి? ఆపే బాధ్యత, హక్కు ఉన్నతాధికారులకు లేదా అన్నది మేధావుల ప్రశ్న? ఇలాంటి అనేక సందేహాలు, అనేక ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్న నిమ్మకు నీరుతున్నట్లు శిల్పారామం అధికారుల వ్యవహారం కొనసాగుతూనే ఉంది.

2 పేజీలో..

## మాకు సహకారాన్ని ఇవ్వండి

పారిశ్రామిక బంధం బలపడేందుకు మమేకమవుదాం...

- ఏపీలో అపారమైన అవకాశాలున్నాయి
- తెలుగువారి అభివృద్ధికి తోడ్పాటు అందించండి
- మోదీ చొరవతోనే దేశంలో విప్లవాత్మక మార్పులు
- దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధులతో జరిగిన భేటీలో సీఎం చంద్రబాబు




దుబాయ్ : ఆంధ్రప్రదేశ్-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులను కోరారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.

2 పేజీలో..

## ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

- ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది
- ఏపీ ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఎగుమతులకు మంత్రి లోకేష్ ప్రాధాన్యం
- అమెరికా అధిక సుంకాల నేపథ్యంలో కొత్త అంతర్జాతీయ మార్కెట్లు అన్వేషించే లోకేష్ దృష్టి ప్రశంసనీయం
- ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

2 లో

## అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు పెడుతుంది

- గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు
- సీఎం చంద్రబాబు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్ట పడుతున్నారు..
- వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత
- టిడిపి కంచుకోట పాయకరావుపేట
- హెూం మంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి : అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని యస్ రాయవరం మండలంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం యస్ రాయవరం గ్రామంలో మంత్రులు పర్యటించారు. గ్రామ ప్రజలు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతలతో స్వాగతం పలికారు.యస్ రాయవరంలో మంత్రులు ముందుగా మహాకవి గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

- మిగతా 2లో..

## ప్రభుత్వ మెడలు వంచుతాం

- పేద విద్యార్థుల భవిష్యత్తుకు వైయస్ఆర్‌సీపీ అండ
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనలు
- ఈనెల 28న అసెంబ్లీల పరిధిలో, నవంబర్ 12న అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు
- నవంబర్ 24న పార్టీ కార్యాలయానికి చేరుకోనున్న కోటి సంతకాలు
- గవర్నర్‌ను కలిసి కోటిసంతకాల ప్రతులను మాజీ సీఎం వైయస్ జగన్ సమర్పిస్తారు
- పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వైయస్సార్సీపీ పోరాడుతుందని, కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో కలిసి ఉద్యమిస్తామని వైయస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం" పై రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రస్తుతం పార్టీ ఆధ్వర్యంలో

2 పేజీలో..

## నేను షాక్‌కు గురయ్యా

ఆ కామాంధుడికి కటకటాల్లోకి పంపాం

- తప్పు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదు
- మంత్రి నారా లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచార యత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్ కు గురయ్యానని మంత్రి నారా లోకేష్ అన్నారు . సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఇటువంటి ఘటనలకు పాల్పడే వాడెవరైనా ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినులకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారునారా లోకేష్.

## జూ పార్కులో జంతువుల మరణాలపై కలకలం

- అధికారుల నిర్లక్ష్యమే కారణమా?
- సంరక్షణలో లోపాలు బహిర్గతం


ప్రజాభుమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి : తిరుపతి జూ పార్కులో జంతువుల మరణాలు వరుసగా చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రత్యేకంగా కృష్ణజింకల మరణాలు ప్రజల్లో, జంతు ప్రేమికుల్లో కలకలం రేపుతున్నాయి.

2 లో..



## కూటమి ప్రభుత్వంలో కామాంధులెక్కువయ్యారు

పసిపిల్లలకుకు రక్షణ లేకుండా పోయింది





- అత్యాచారాలను అరికట్టడం కూటమి వైఫల్యం
- తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై అత్యాచారయత్నం దారుణం
- నిందితుడు టీడీపీకి చెందిన వ్యక్తే
- అందుకే చర్యలు నిల్
- అధికార పార్టీ ఒత్తిడితో కేసును నీరుగారుస్తున్నారు
- రాజమండ్రిలోనూ హాస్టల్ విద్యార్థినిపై అత్యాచారం
- ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకునే బాలికలకు ఈ ప్రభుత్వంలో రక్షణ లేదా?
- వైసీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : కాకినాడ జిల్లా తునిలో గురుకుల పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలికపై అత్యాచారయత్నంకు పాల్పడిన ఘటనలో నిందితుడు టీడీపీకి చెందిన వ్యక్తి కావడంతో అతడిని కాపాడేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్సీ, వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహ వ్యక్తం చేశారు.

తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో అధికారపార్టీకి చెందిన నేతలు పోలీసులపై ఒత్తిడి తీసుకురావడం వల్ల నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో అధికార తెలుగుదేశం

2 పేజీలో..



## నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి: నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడిందని ఏపి విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. మధ్యాహ్నానికి నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి,దక్షిణకోస్తా తీరాల వైపు కదులుతూ తదుపరి 24 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. దీని ప్రభావంతో నేడు ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

- మిగతా 2లో..

ప్రజాభూమి
గురువారం, అక్టోబర్ 23, 2025


# సంపాదకీయం

## కాలుష్యకారక పరిశ్రమలను నిలువరించాల్సిందే !



పరిశ్రమలు పెట్టుబడుల వేటలో కాలుష్యం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి, ఉద్యోగాలు దక్కుతున్నాయని ఊదరగొడుతున్నారు. దీపావళి టపాసులకే వాయు కాలుష్యం తట్టుకోలేక పోతున్నాం. ఈక్రమంలో కాలుష్యకారక పరిశ్రమల స్థాపనలో ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధి పతులకు లాభాలు సమ కూర్చడం పైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఇప్పటికే ఉప్పాడ కార్మికులు సముద్రంలో కలుస్తున్న కాలుష్యాన్ని నిలిపివేయాలంటూ పాలకులను నిలదీసారు. చేపలవేట సాగడం లేదని అంటున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణం చొరవ తీసుకుని సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనకాపల్లి సెజ్ ఏర్పాటుపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వారు అంటున్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. నిజానికి ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..అంటూ మత్స్యకారులు డిమాండ్ చేస్తున్న తీరును ఆలోచించాలి. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అన్న మాటకు కట్టుబడి దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదనడానికి ఇదో నిదర్శనం మాత్రమే. పైగా ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చాలన్న ప్రభుత్వ పెద్దల ఆరాటానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు యత్నించినా చాలా ప్రాంతాల్ఓ తిరగబడుతున్నారు.ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. బల్క్ డ్రగ్ ఒక్కటే కాదు ఎక్కడ భూ సేకరణ జరిగినా రైతులు తిరగబడుతున్నారు. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడు అడుక్కు తింటున్నారు. భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తి దారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. తెలంగాణ, ఆంధ్రా అన్న తేడా లేకుండా పరిశ్రముల, రోడ్లు, ప్రాజెక్టులకు భూములు లాక్కోవడం వారిని వదిలివేయడం ప్రభుత్వాల కు అలవాటుగా మారింది. పోలవరం బాధితులు, మల్లన్నసాగర్ బాధితులు ఇదే కోవలోకి వస్తారు. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియజేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు భీష్మించుకున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. ఇదే క్రమంలో ఆదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి. ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా? చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. ప్రజలకు హానికరంగా నిబంధనలు సవరించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి సిద్ధపడింది. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినకుండా వుండాలంటే పర్యావరణ ప్రమాణాలను పరిశ్రమలు పాటించేలా నిబంధనలు కఠినతరం చేయాలి. అలాగే కాలుష్యకారక పరిశ్రమలతో పర్యావరణాన్ని దెబ్బతీసే పరిశ్రమలను దూరం పెట్టడమే మంచిది.

## అభివృద్ధిలో రాష్ట్రం పరుగులు పెడుతుంది



అనంతరం జరిగిన బహిరంగ సభలో హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం దిశగా రాష్ట్రం ముందుకు వెళ్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధి చూడలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఒకేసారి పింఛన్‌లను వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు. ఎన్డియే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో మేలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం త్వరలో ఇవ్వనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలోనే లక్ష ఉద్యోగాలు కల్పించనున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో బల్క్ డ్రగ్ పార్క్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అప్పుడు పాలాభిషేకాలు చేసి, ఇప్పుడు ధర్నాలు చేయడం విచారకరమని అన్నారు.ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, మెడికల్ కాలేజీల అంశంపై తప్పుడు ప్రచారం జరుగుతోందని విమర్శించారు. ఎన్డియే ప్రభుత్వ ధ్యేయం రాష్ట్ర అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. తెలుగు ప్రజలు గర్వించే వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.గత ఎన్నికల్లో 44 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డియే కూటమి కట్టుబడి పనిచేస్తోందని, కూటమిని విడగొట్టే ప్రయత్నాలను చేస్తురన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నుండి టీడీపీలో చేరిన యస్ రాయవరం %గ్రుజ% కాకర దేవి, పలువురు వైసిపీ నేతలను మంత్రులు స్వాగతించారు. గ్రామ ప్రజలు యస్ రాయవరం నుండి పెనుగొల్లు వరకు రహదారి నిర్మాణం కోరగా, త్వరలో ఆ రహదారి శంకుస్థాపన చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా యస్ రాయవరంలో జూనియర్ కాలేజ్ మంజూరు అయినట్లు మంత్రి ప్రకటించారు. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, జనసేన పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ గెడ్డం బుజ్జి, ఎన్డియే కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ఉద్దేశం ఏంటి.. వ్యవహారం ఏంటి?

మొదటి పేజీ తరువాయి

**చేతివృత్తుల స్థానం ఫుట్‌పాత్ పైనే!**

ఒకప్పుడు శిల్పారామంలో తమ సాంప్రదాయ వస్తువులు, హస్తకళా ఉత్పత్తులు విక్రయిస్తూ జీవనం సాగించిన కళాకారులు, ఇప్పుడు ఫుట్‌పాత్ పైన చిన్నచిన్న స్టాళ్లలో రోజువారీ వ్యాపారం చేసుకుంటున్నారు. ఇక మరోవైపు, అధికారుల చేతివాటంతో శిల్పారామం భూమిని ప్రైవేట్ సంస్థలకు లీజు పేరుతో దారాదత్తం చేశారు. ధన బలంతో ప్రైవేట్ సంస్థలు, రాష్ట్ర ఉన్నతాధికారులను తమ గుప్పెట్లో పెట్టుకొని, నిర్మాణ పనులు యథేచ్ఛగా కొనసాగిస్తు చివరి దశలో ఉన్నాయి. గతంలో ఆగిపోయిన పనులు ఇప్పుడు వేగంగా కొనసాగుతుండటం వెనుక ఏ అదృశ్య శక్తి ఉన్నది? అనే ప్రశ్న ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. లోపల ఉండాల్సిన వారు బయట ఫుట్ పాత్ ల పైన రోజువారి వ్యాపారం చేసుకుంటుంటే. బయట ఉండాల్సిన వ్యక్తులు (సంస్థలు) దర్జాగా ప్రభుత్వ స్థలంలో శాశ్వత భవనాలు నెలకొల్పుకొని వ్యాపార రంగాన్ని విస్తరించుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు అధికారులకు కానీ, ప్రభుత్వానికి కానీ చిత్తశుద్ధి ఉందా? అని అనుమానం వ్యక్తం అవుతుంది. తిరుపతి జిల్లా, ఏర్పేడు



మండలం, మాధవమాల గ్రామం, అక్కడ తయారయ్యే కలప బొమ్మలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ గ్రామంలోని మూడు వందల కుటుంబాలు ఈ కళపై ఆధారపడి జీవిస్తున్నాయి. పూర్వీకుల కాలం నుండి వంశపారంపర్యంగా సాగుతున్న ఈ కళ నేటికీ ఆ గ్రామానికి జీవనాధారం. అలాగే శ్రీకాళహస్తి కలంకారీ కళ శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి మొదలై, ప్రపంచవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులు తెచ్చుకుంది. ఈ కళలో ప్రతిభ చూపిన శ్రీకాళహస్తికి చెందిన రామచంద్రయ్య గిన్నిస్ రికార్డు పొందారు. కానీ ఇలాంటి ప్రతిభావంతుల కళాకారులకు శిల్పారామంలో చోటు దక్కకపోవడం బాధకరం. జిల్లాలో ఇలాంటి అనేక చేతి కళావృత్తులు ఉన్న వారికి అర్థిక, ఆదరణ కరువై వృత్తినే విస్మరించే ప్రమాదంలో జారుకుందంటే తప్పు ప్రభుత్వానిదా? లేక ప్రైవేటు సంస్థల కాసులకు కక్కుర్తి పడ్డ అధికారులదా? అని అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.

కళాకారులను విస్మరించి, డబ్బు బలం ఉన్న ప్రైవేట్ సంస్థలకు శిల్పారామం దారాదత్తం చేయడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే, రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములు మిగిలి ఉంటాయి? అనే ఆవేదన అటు ప్రజల్లో, ఇటు చేతి వృత్తి కళాకారులలో మిగిలిపోయింది. ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ భూములు, అందులోను చేతి వృత్తులు చేసుకుని జీవనం సాగించే వారి కోసం కేటాయించాల్సిన భూములను ప్రైవేటు సంస్థలు అప్పజెప్పడం వెనుక ఆంతర్యమేమిటి అని, ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వ భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని మేధావుల నోటి మాటగా మారింది. ఇన్ని జరుగుతున్న శిల్పారామం చైర్మన్ కానీ, సీఎంఒ కానీ ఇతర ఏ అధికార యంత్రాంగం నోరు మెదపడం లేదంటే శిల్పారామంలో ఏం జరుగుతుంది?.

# కూటమి ప్రభుత్వంలో కామాంధులెక్కువయ్యారు

పార్టీకి చెందిన వారు కాలకేయులుగా మారి మహిళలు, బాలికల ఉసురు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు.

తాము ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడిన, అధికార పార్టీ తమను కాపాడుతుందని, కూటమి ప్రభుత్వం తమకే అండగా నిలుస్తుందనే ధీమా నిందితుల్లో పెరిగిపోయిందని అన్నారు. తుని ఘటనలో బాలికపై నిందితుడు అత్యాచారయత్నం చేస్తే, దానిని చూసి సదరు నిందితుడిని పట్టుకున్న వ్యక్తిపైన పోలీసులు ఎదురుకేసు పెట్టారని అన్నారు. పట్టుకున్న వ్యక్తిపైనే ఫోక్సో కేసు పెడతామని బెదిరించారని, ఈ ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేయాలని వైయస్ఆర్‌సీపీ నేతలు ఆందోళనలకు దిగితే తప్ప, పోలీసులు కనీస చర్యలు తీసుకోలేదు. పట్టుకున్న తరువాత కూడా కేసును నిర్వీర్యం చేసేందుకే ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటన జరగడానికి 24 గంటలకు ముందు



రాజమండ్రి సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న మరో మైనర్ బాకలిను కూడా యువకుడు బయటకు తీసుకువెళ్లి అత్యాచారం చేశాడని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రోజుకు డెబ్బై నుంచి ఎనబై ఘటనలు అంటే గంటకు మూడు, నాలుగు ఘటనలు మహిళలు, బాలికలపైన జరుగుతున్నాయని అన్నారు. ఒక మహిళా హెూంమంత్రి ఉన్న రాష్ట్రంలోనే మహిళలకు కనీస రక్షణ లేని దారుణమైన పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. నిత్యం మహిళా రక్షణ అంటూ మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే, తునిలో ఇటువంటి ఘటన జరిగిందంటే, నిందితులకు ఈ ప్రభుత్వంపైన ఉన్న ధీమా ఏమిటో అర్థమవుతోందని అన్నారు. వైయస్ జగన్ హయాంలో మహిళా రక్షణ కోసం దిశాయాప్‌ను రూపొందించారు, దాదాపు 1.30 కోట్ల మంది మహిళలు దిశాయాప్‌ను వినియోగించారని అన్నారు. గత ప్రభుత్వం పద్దెనిమిది దిశా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసింది, ఎక్కడైనా తమకు ఆదప ఉందని గమనిస్తే వెంటనే ఆ యాప్ ద్వారా దుండగుల ఆట కట్టించారని తెలిపారు. దిశాచట్టాని కూడా తీసుకువచ్చారని, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ రక్షణ వ్యవస్థలను పూర్తిగా నీరుగార్చారని మండిపడ్డారు.

# ప్రభుత్వ మెడలు వంచుతాం

మొదటి పేజీ తరువాయి

జరుగుతున్న కోటి సంతకాల సేకరణతోపాటు ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నట్టు వివరించారు. నవంబర్ 24 నాటికి సంతకాల సేకరణ పూర్తవుతుందని, ఆ సంతకాల ప్రతులను మాజీ సీఎం వైయస్ జగన్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రాష్ట్ర గవర్నర్‌కి అందజేస్తారని తెలిపారు." రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు అప్పజెబుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, మాజీ సీఎం వైయస్ జగన్ నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలనే డిమాండ్ పై ప్రజల్లోనూ చైతన్యం తీసుకురావాలని వైయస్సార్‌సీపీ సంకల్పించింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆందోళనను ప్రజల అభిప్రాయంగా కోటి సంతకాల రూపంలో రాష్ట్ర గవర్నర్‌కి సమర్పించడం జరుగుతుంది. ఈ కోటి సంతకాల సేకరణలో భాగంగా విద్యార్థులు, ఉద్యోగులు, మేథావులు, ప్రజల మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించనున్నాం. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా భవిష్యత్తు తరాలు ఏవిధంగా నష్టపోతున్నాయో తెలియజేస్తాం. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కోటి సంతకాల ఉద్యమం మొదలవగా, ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో, నవంబర్ 12న అన్ని జిల్లా కేంద్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించనున్నాం. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాలు, మేథావులు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది రాజకీయాలకు సంబంధించిన విషయం కాదు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకి సంబంధించిన అంశం. అందరూ చేయిచేయి కలపాల్సిన అవసరం ఉంది. అన్ని వర్గాల ప్రజలను, అన్ని రాజకీయ పార్టీలను, అన్ని ప్రజా సంఘాలను, ఉద్యమ నాయకులను ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాం. వైయస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం (రేపు) అక్టోబర్ 23న అన్ని జిల్లా కేంద్రాల్లో, 24న నియోజకవర్గ కేంద్రాల్లో, 25న మండల కేంద్రాల్లో జరుగుతుంది.

కోటి సంతకాల సేకరణ పూర్తయిన ప్రతులు నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి అన్ని జిల్లా కేంద్ర కార్యాలయాలకు, నవంబర్ 24న అక్కడ్నుంచి కేంద్ర కార్యాలయానికి చేరతాయి. ఆ వెంటనే రాష్ట్ర గవర్నర్ అపాయింట్‌మెంట్ తీసుకుని ప్రజాభిప్రాయంగా ఈ ప్రతులను ఆయనకు అందజేయడం జరుగుతుంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలో పార్టీ సీనియర్ నాయకులు, రీజినల్ కోఆర్డినేటర్‌లు, జిల్లా అధ్యక్షులు, ఇతర నాయకులతో గవర్నర్‌ని కలిసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకతను సంతకాల ద్వారా వెల్లడించిన విషయాన్ని వివరిస్తార"ని సజ్జల తెలిపారు.

# మాకు సహకారాన్ని ఇవ్వండి

దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ ప్రతినిధులకు సీఎం సూచించారు. యూఏఈ - ఏపీ పారిశ్రామిక బంధం ధృఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని... యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని.. భారత్‌ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికి ప్రధాని చేస్తున్న కృషే కారణమని ముఖ్యమంత్రి తెలిపారు.

**విద్య వైద్య రంగాల్లో యూఏఈ ఆసక్తి**

ట్రేడ్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ దేశానికి యూఏఈ భాగస్వామిగా ఉందని దుబాయ్‌లోని కాన్సులేట్ జనరల్ సతీష్ కుమార్ శివన్ వివరించారు. ఇరుదేశాల పరస్పర పెట్టుబడులతో బంధం మరింత బలపడిందని సీఎంకు వివరించారు. మూడేళ్లలో 50 శాతం మేర ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం యూఏఈ టెక్నాలజీ రంగంపై ఎక్కువగా వ్యయం చేస్తోందని భారత్ నుంచి వచ్చే నిపుణులకు భారీ ఎత్తున అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. ప్రస్తుతం యూఏఈ నాన్ ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని సీఎంకు సతీష్ కుమార్ శివన్ తెలిపారు. మరోవైపు యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలిపారు. భారత్‌లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సీఎంకు సాదర స్వాగతం**

దుబాయ్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళ్లు ఉన్నారని...వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పోరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్‌కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. దుబాయిలో ఉన్న తెలుగు వారు.. ప్రత్యేకించి మహిళలు తెలుగు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం తెలియచేశారు. తనకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని సీఎం ఆప్యాయంగా పలకరించారు.

### ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి

## అభినందనీయం

ఆస్ట్రేలియా పర్యటనలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా ఆలోచించిన మంత్రి లోకేష్ నిబద్ధతను ఆయన అభినందించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలోమీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతిశీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్రమాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివృద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## జూ పార్కులో జంతువుల మరణాలపై కలకలం

అధికారిక లెక్కల ప్రకారం ఇటీవల నాలుగు కృష్ణ జింకలు, అయితే అనధికారిక సమాచారం ప్రకారం ఎనిమిది వరకు జింకలు చనిపోయినట్లు తెలిసింది. ఇవన్నీ 2 నుంచి 8 నెలల వయస్సు గల పిల్ల జింకలేనని సమాచారం. సరైన ఆహారం, సంరక్షణ లేకపోవడమే ఈ మరణాలకు ప్రధాన కారణమని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. జూ పార్కులో ఇలాంటి ఘటనలు కొత్తవి కావు. గతంలో హైదరాబాద్ జూ పార్కు నుంచి 2011 ఆగస్టులో తెచ్చిన వైట్ టైగర్ ఇటీవల మరణించగా, వయసు పెరగడమే కారణమని అధికారులు చెప్పి కేసు మూసేశారు. అంతేకాక, జూలో ఉన్న లవ, కుశ అనే రెండు పులులలో కుశ కొంతకాలం క్రితమే చనిపోయింది. లవ అనే టైగర్ ప్రస్తుతం క్యాన్సర్‌తో బాధపడుతూ 6 నెలల నుంచి చికిత్స పొందుతోందని సమాచారం. ఇంతలో, సఫారీ జంతువులకు సరైన షెడ్లు లేకపోవడం, జూ పార్కులో ఉన్న జంతువుల సంరక్షణ దగ్గర శుభ్రతా చర్యలు నిర్లక్ష్యం కావడం, ఆహారం సరైన ప్రమాణాలతో అందకపోవడం వంటి లోపాలు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయి. వర్షాకాలంలో పక్షుల విభాగంలో పెద్ద చినుకులు పడి పక్షులు చనిపోతున్న సంఘటనలు తరచూ జరుగుతున్నా, వాటి కోసం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది.

జంతు సంరక్షణలో ఇంతటి నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోంది? ఒకే అధికారి ఆధ్వర్యంలో ఇన్ని లోపాలు కొనసాగుతుంటే, పైస్థాయి అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్న ఇప్పుడు ఉధృతంగా మారింది. ప్రజా భూమి ప్రతినిధులు అనేకసార్లు ఈ అంశాన్ని లేవనెత్తినా, చర్యలు వేగవంతం కాకపోవడం వెనుక ఉన్న అసలు కారణాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదన్నారు. దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 35-55 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్ల క్రింద, భారీ హెూర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, పొంగిపొర్లే వాగులు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని కోరారు.




## లాజిస్టిక్స్, గిడ్డంగుల ఏర్పాటుకు రాష్ట్రానికి రండి

### షరాఫ్ గ్రూప్ సంస్థకు సీఎం చంద్రబాబు ఆహ్వానం

దుబాయ్: షరాఫ్ గ్రూప్ వైస్ ఛైర్మన్, షరాఫ్ డీజీ సంస్థ వ్యవస్థాపకుడు షరాఫుద్దీన్ షరాఫ్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలపై షరాఫ్‌తో చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని మౌలిక వసతులు, మానవ వనరుల లభ్యత, అలాగే ఇతర అనుకూలతల గురించి వివరించారు. బుధవారం యూఏఈలో తొలి రోజు పర్యటనలో భాగంగా షరాఫ్ గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమైన సీఎం... ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ ప్రాజెక్టుల ఏర్పాటు గురించి ప్రధానంగా చర్చించారు. <

షరాఫ్ గ్రూప్ ఇప్పటికే భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో లాజి స్టిక్స్ పార్కులను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఏపీ చేపట్టిన పారిశ్రామిక కారిడార్లలో ఆధునిక లాజిస్టిక్స్ పార్కులు, గిడ్డంగులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. దీనికి ఆసక్తి చూపిన షరాఫ్ గ్రూప్ తమ అనుబంధ సంస్థ అయిన హింద్ టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్, గిడ్డంగి సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరిచింది. ఇందుకోసం రైల్వే, పోర్ట్ అనుసంధానం కలిగిన ప్రాంతాన్ని గుర్తించాలని షరాఫ్ గ్రూప్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే పాలసీల్లో మార్పులు చేస్తాం 'మా రాష్ట్రంలో పోర్టులు, నేషనల్ హైవేలు విస్తారంగా ఉన్నాయి. కార్గో రవాణాకు రాష్ట్రం అనుకూలం. మేం ఇప్పుడు కొత్త పాలసీలు తెచ్చాం. రాష్ట్రానికి మేలు జరుగుతుందనుకుంటే పాలసీల్లో మార్పులు తేవడానికి సిద్ధం. లాజిస్టిక్స్‌పై 14 శాతం ఖర్చు పెడుతున్నాం. దీన్ని 8 నుంచి 9 శాతానికి తగ్గించాలని చూస్తున్నాం. ఇందుకోసం పోర్టులు, జాతీయ రహదారులు, రైల్వే, రహదారి ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. లాజిస్టిక్ వ్యయం తగ్గించడానికి సహకరించండి. రాయలసీమలో ఆటోమొబైల్ పరిశ్రమలు వస్తున్నాయి. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖలో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు హాజరుకండి.' అని షరాఫ్ గ్రూప్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి అన్నారు. దీనికి స్పందించిన ఆ సంస్థ ప్రతినిధులు భారత్‌లో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నామని, ఆంధ్రప్రదేశ్‌కు తప్పనిసరిగా వస్తామని చెప్పారు.

## మంత్రి నారా లోకేష్ బాబు కృషితోనే ఆక్వా రైతులకు ఆస్ట్రేలియా మార్కెట్ లో ఊరట!

### ఎగుమతులకు అడ్డంకులు తొలగించి ఆక్వా రైతులకు కొత్త ఊపిరి

### మొన్న రష్యా, నేడు ఆస్ట్రేలియా మార్కెట్‌లో ప్రవేశం సాధించడం రాష్ట్ర ఆక్వా రంగానికి మైలురాయిగా నిలిచింది

### మంతెన సత్యనారాయణ రాజు

ప్రజాభూమి ప్రతినిధి,మంగలగిరి:
"రొయ్యలు సాగు చేసిన రైతు మీసం తిప్పేలా చేసిన యువనేత నారా లోకేష్ బాబు. ఒకవైపు యువత, మరోవైపు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్న విషయం మంత్రి నారా లోకేష్ బాబు ఆస్ట్రేలియా పర్యటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఆక్వా రైతులు ఎగుమతులు లేక నష్టపోతున్న సమస్యను అధిగమించేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయం. ఆక్వా రైతుల పట్ల మంత్రి నారా లోకేష్ బాబు నిబద్ధత, దూరదృష్టి వల్లే ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు అంతర్జాతీయ మార్కెట్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఆస్ట్రేలియా మార్కెట్‌లో ప్రవేశం సాధించడం రాష్ట్ర ఆక్వా రంగానికి మైలురాయిగా నిలిచింది. అమెరికా భారీ సుంకాలు, అనేక అడ్డంకుల మధ్య కూడా రెండు దేశాల ప్రభుత్వాల మధ్య సఖ్యత సాధించి, ఆక్వా రైతులకు కొత్త జీవం పోయడం ప్రశంసనీయం. ఇది భారతదేశానికే గర్వకారణం. ప్రభుత్వ చర్యలతో ఏపీ ఆక్వా రంగం ప్రపంచ చిత్ర పటంలో మరింత బలంగా నిలుస్తోంది. కూటమి ప్రభుత్వం ఆక్వా రైతు క్షేమం కోసం కట్టుబడి ఉంది. ఆక్వా రైతులు ఆర్థికంగా బలంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. నేడు యువనేత చొరవతో అమెరికా సుంకాల కారణంగా ఆర్థికంగా కుదేలైన ఆక్వా రంగం, ఆక్వా రైతులకు ఆస్ట్రేలియా తీసుకున్న ఈ నిర్ణయం ఊరటనిచ్చిందని'మంతెన సత్యనారాయణ రాజు చెప్పుకొచ్చారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రమాణస్వీకారం

### విజయ కుందావారి కండ్రిక సంఘం లిమిటెడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి బ్యాంక్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ పరిధి కండ్రికలోని ది విజయ కుందా వారి కండ్రిక సంఘం లిమిటెడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసాదం శ్రీనాథ్, డైరెక్టర్ గా నియమితులైన పొన్నం శేషగిరి , దేవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు ప్రమాణ స్వీకార కార్యక్ర మం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విచ్చేసి నూతనంగా నియమితులైన బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేపించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రజలకు, ముఖ్యంగా రైతులకు, ఒక నూతన భద్రత, భరోసా లభించిందని అన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం రైతన్నల సంక్షేమం కోసం ఎన్నో రకాల ప్రయత్నాలను చేపట్టింది అని, ఈ ప్రయత్నాల ఫలితంగా రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలి పారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో బి య్యం అమ్ముకున్నా కూడా డబ్బులు సకా లంలో అందేవి కావుఅని అన్నారు. కూటమి ప్రభుత్వం ధాన్యం బకాయిలన్నింటినీ దాదాపు 1250 కోట్ల రూపాయల ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసింది అని, రైతన్న నేస్తం' అనే పథకం కింద సంవత్సరానికి ఎకరాకు 20,000 రూపాయలు అందిస్తా మని, హామీ ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం, తొలి విడతగా 7,000 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం రైతన్నలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని రైతుల సమస్యలను అర్థం చేసుకొని, వాటికి శాశ్వత పరిష్కారాలను కనుగొనడానికి నిరంతరం కృషి చేస్తోంది అని అన్నారు. రైతుల భాగస్వామ్యంతోనే వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం ఆశిస్తోంది అని, రైతుల అభిప్రాయాలను, సూచన లను పరిగణనలోకి తీసుకొని విధానాలను రూపొందిస్తోంది అనీ ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంఅని పేర్కొన్నారు. రైతులను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తన కృషిని కొనసాగిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తాను కృషి చేస్తానని, ఈ నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యత కూడా తాను తీసుకుంటానని తెలియజేస్తూ నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

తొలత పాతపాడు లోని శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి ర్యాలీగా బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద కు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో 64 వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కాకొల్లు రవికుమార్ ప్రధాన కార్య దర్శి ఎస్కే బాబు, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు, బ్యాంకు యాజమాన్యం పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్డీ సహకారంతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి

### విజయవాడ ఎంపీ & కేశినేని ఫౌండేషన్ చైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని)

### ఎస్ హెచ్ జి లతో క్లస్టర్ల ఏర్పాటు చేస్తాం: జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్డీ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్

### ఏ.కొండూరు అభివృద్ధికి డిపిఆర్ రూపొందిస్తాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ ఐ ఆర్ డి) భాగస్వామ్యంతో, జిల్లా యంత్రాంగం సహకారంతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషిచేస్తామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు & కేశినేని ఫౌండేషన్ చైర్మన్ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్ ఐ ఆర్ డి, కేశినేని ఫౌండేషన్ అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) అమలుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు ఉపాధి కల్పన అత్యంత కీలక మన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్డీ) తో కలసి స్వయం సహాయక సంఘాల కు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తామని తెలిపారు. సీడ్ బ్యాంకు, గిరిజన దుస్తులు, ఆభర ణాల రూపకల్పన, విస్తరాకులు, వర్మీ కంపోస్ట్ తయారీ మొదలైన వాటికి అవసరమైన యంత్రా లను అందిస్తామని చెప్పారు. ఎస్సీ ఎస్టీ జనాభా అధికంగా ఉన్న ఎ.కొండూరు, జక్కంపూడి ల లో కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం సహకరించాలని కోరారు.

**జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ ఐ ఆర్ డి) డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ....**

భారత ప్రభుత్వం నూతనంగా రూరల్ ప్రాస్పరిటి & రూరల్ రెస్లియన్స్ అనే కార్యక్ర మాన్ని ప్రారంభించినట్లు తెలిపా రు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్ర ప్రెన్యూర్ అనే ఆలోచన ను సాకా రం చేయడానికి కేసినేని ఫౌండేషన్ తో కలసి ఎస్ హెచ్ జి ల కు శిక్షణ ఇస్తామన్నారు. స్వయం సహా య క బృందాలతో మైక్రో ఎంట రై్రజెస్ ఏర్పాటు చేయాలని, వీటికై క్లస్టర్లు ఉండాలని చెప్పారు. పెద్ద కంపెనీల నుంచి ఎస్ హెచ్ జి లకు ఆర్డర్లు ఇప్పించి అవి ఆర్థికంగా ఎదిగేందుకు కృషిచేస్తామన్నారు.


**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ...**

ఏ.కొండూరు, జక్కంపూడిలలో కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఏ. కొండూరు అభివృద్ధికి డిపిఆర్ రూపొందిస్తామన్నారు. ఆకాంక్షిత బ్లాకులకు ఉన్న 40 సూచీలలో 25 సూచీలలో సంతృప్త స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ఏ కొండూ రు కూడా ఆకాంక్షిత బ్లాకుల తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్డీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహమ్మద్ ఖాన్, డి ఆర్ ఒ లక్ష్మీ నరసింహం, డిఆర్డిఏ పిడి నాంచారరావు, డీఎంహెచ్ఓ సుహాసిని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్కలెక్టరేట్ లో రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
జిల్లాలో నెలకొన్న పలు రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవితో కలిసి రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలపై సానుకూల ప్రజా దృక్పథం (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ – ఐవిఆర్ఎస్) నివేదిక, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, భూమి పరాయీకరణ, భూసేకరణ సమస్యలు, అందరికీ ఇళ్ళు, శ్మశాన వాటికలు, వాట్స్ యాప్ సూచనలు, కోర్టు కేసులు, సీనియర్ సిటిజన్స్ కేసులు, ధాన్యం సేకరణ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, రీసర్వే పురోగతి, ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డులు, ఉద్యోగుల ఫిర్యాదులు (గ్రీవెన్స్), ఐ గాట్ కర్మయోగి, బ్యాంకు ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వ జీత ప్యాకేజీ అప్డేట్ తదితర అంశాలపై ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు సెషన్ లుగా సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహసి ల్దార్లు వారి మండల పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో అర్హత గల లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం రూపొందిం చిన నిబంధనల ప్రకారం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. తాసిల్దారులు వారి వీఆర్వోలు, సర్వేయర్లతో కలిసి ప్రస్తుతం జిల్లాలో ఉన్న లేఔట్లను క్షేత్రస్థాయిలో సందర్శించి ఖాళీలను గుర్తించాలన్నారు. పొలాలు, ఇళ్ల స్థలాలకు సర్వే చేయాలని అర్జీ పెట్టుకున్న దరఖాస్తుదారుల విషయంలో నిర్లక్ష్యం సరికాదని సర్వేయర్లకు సూచించారు. సర్వే చేసిన అనంతరం రాష్ట్ర స్థాయిలో లబ్ధిదారులకు ఫోన్ లో ఐవిఆర్ఎస్ ద్వారా.. సర్వేయర్లు వచ్చి మీ భూమికి సర్వే చేశారా, సర్వేకు ముందు నోటీసు ద్వారా లేదా ఫోన్ ద్వారా తెలియజేశారా లేదా, సర్వే సమయంలో సిబ్బంది డబ్బులు డిమాండ్ చేశారా వంటి విషయాలపై అభిప్రాయాలు తెలుసుకొని అర్జీదారులు ఇచ్చే సమాధానం ఆధారంగా జిల్లాకు ర్యాంకులు కేటాయిస్తున్నారన్నారు. ఈ విషయంలో సర్వేయర్లు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అవకతవకలకు తావు ఉండకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.



మీకోసం అర్జీలు పరిష్కరించడంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అర్జీదారునికి ఎండార్స్మెంట్ బాగానే చేస్తున్నప్పటికీ ఆన్లైన్లో అప్లోడ్ చేసే సమయంలో సరియైన ఆప్షన్ను ఎంచుకొని సమర్పించడం లేదని, దీనివల్ల దరఖాస్తు తిరిగి రీఓపెన్ అవుతుందన్నారు. అర్జీను పూర్తిగా పరిష్కరిస్తేనే ఆన్లైన్ పోర్టల్ లో సిటిజన్ బెనిఫిటెడ్ అనే ఆప్షన్ ను ఎంచుకొని సమర్పించాలన్నారు. అలా కాకుండా సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటే గనక సిటిజెన్ యెట్ టు బి బెనిఫిటెడ్ అనే ఆప్షన్ను ఎంచుకొని సమర్పించాల్సి ఉంటుందని, తప్పులు పునరా వృతం కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిం చారు. జిల్లాలో ధాన్యం సేకరణ అత్యంత ప్రాధాన్యత అంశమని, గత ఏడాది ఖరీఫ్ సీజన్లో కొన్ని ఇబ్బందులు పడ్డామని గుర్తు చేస్తూ, ఈసారి అలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తగినన్ని గోనె సంచులు సిద్ధం చేసుకోవడం, రవాణ వాహనాలను సమకూర్చుకోవడం పక్కాగా ఉండాలన్నారు. జీపీఎస్ వ్యవస్థ కలిగిన వాహనాల రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతుల సౌకర్యార్థం ధాన్యం సేకరణకు సంబంధించి న అధికారుల ఫోన్ నంబర్లను మిల్లులతో పాటు ఆర్ ఎస్ కె ల వద్ద ప్రదర్శనగా ఉంచాలని సూచించారు.ప్రస్తుతం జిల్లాలో 312 రైతు సేవా కేంద్రాల (ఆర్ ఎస్ కె) ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, సుమారుగా 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, 99 శాతం ఈ పంట నమోదు పూర్తయినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో 5,17,835 కార్డులకు 4,75,549 కార్డులు పంపిణీ చేశారని, మిగిలిన 42,286 కార్డుల పంపిణీ తరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు తమ బ్యాంకు ఖాతాలను రాష్ట్ర ప్రభుత్వ జీత ప్యాకేజీకు అప్డేట్ చేయించుకోవాలని, దీనివల్ల ఉచిత బీమా వంటి ఎన్నో వ్యక్తిగత ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఇంకా 119 మంది ఉద్యోగులు చేసుకోవాల్సి ఉందని, మిగిలిన వారు కూడా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)లో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని, కార్డులు డౌన్లోడ్ చేసుకోనివారు ఇంకా 125 మంది ఉద్యోగులు ఉన్నారని, అనుకోని పరిస్థితుల్లో ఇది ఎంతో అక్కరకొస్తుందని గుర్తు చేశారు.జిల్లాలో జరుగుతున్న 3వ దశ రీసర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సూచిస్తూ క్షేత్ర స్థాయిలోని సమస్యలపై ఆరా తీశారు. గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్, 13వ నోటిఫికేషన్ జారీ చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరంమేరకు అదనపు సిబ్బందిని డిప్యూటేషన్ పద్ధతిలో నియమించుకోవాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, సర్వే ఏడి జోషిలా, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి పోతురాజు, డీఎస్ఓ జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, తదితర శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు


ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు ఆదేశాల మేరకు కెఆర్ మార్కెట్ నుండి భవన్ నారా యణ స్ట్రీట్ లో గల వివిధ రకాలైన దుకాణదారులు మరియు పండ్ల వ్యాపారులు వారి యొక్క సామాగ్రిని రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టి వ్యాపారం చేస్తున్నందున, మరియు వారి యొక్క షాపు ఎదురుగా ద్విచక్ర వాహనా లను నిలుపుదల చేరుస్తున్నందున సదరు భవన్ నారాయణ వీధి నందు నడుస్తున్న పాదచారులకు ఆటంకం, మరియు రద్దీ ఎక్కువ ఉండటం వలన సదరు కెఆర్ మార్కెట్ నుండి భవనారాయణ వీధి వరకు గల ప్రాంతంలో ట్రాఫిక్ కి, పాదచారులు కు అంతరాయం కలిగిస్తున్న షాపు లపై బుధవారం నాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం అయినది. ఈ యొక్క కార్యక్రమంలో షాపులు ముందు పెట్టిన వివిధ రకాల వస్తువులను తొలగించడం అయినది.మరియు ద్విచక్ర వాహనాలకు స్పాట్ చలానాలు విధించడం అయినది. అక్కడ వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ రకాలైన షాపుల యజమానులను పిలిపించి పాదచారులకు, ట్రాఫిక్ నకు అంతరాయం కలగకుండా వ్యాపారం నిర్వహించాలని, లేనియెడల చర్యలు తీవ్రంగా ఉంటాయని కౌన్సిలింగ్ ఇవ్వడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ అధికారులు వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సీఐ ఉమామహేశ్వర రావు , వన్ టౌన్ సిఐ గురు ప్రకాష్ ,ఎస్సై శ్రీధర్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్, అందరికీ ఇళ్లు అంశా లపై భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మి బుధవారం నిర్వ హించి న దృశ్య మాధ్యమ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఇళక్కియ తో కలసి ఆయన పాల్గొన్నారు. సమావేశం అనంత రం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడు తూ... పిజిఆర్ఎస్ అర్జీలలో అపరిష్కృతం గా ఉన్నవాటి వివరాలు శాఖల వారీగా, మండలాల వారీగా తెలియజేయాలన్నారు. అర్జీల పరిష్కార విషయంలో అలసత్వం చూపరాదని, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కీలక ప్రగతి సూచికల్లో (కె పి ఐ) ఐసిడిఎస్, పోలీస్ శాఖల అంశాలలో పురోగతి ఉండాలన్నారు. ఈ క్రాప్ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లక్ష్మీ నరసిం హం, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఏ.పోసి బాబు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి, గ్రామ,వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి, డి ఎస్ ఎల్ ఓ వై.మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగింది

### ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహించిన సర్వేలో వెల్లడి:మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:



రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలపై రాష్ట్ర ప్రజల్లో 75 శాతం మందికి పైగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైనట్లు రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల నాడి, ప్రభుత్వ సేవలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఎప్పటికప్పుడు సర్వే నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. మిగిలన 25 శాతం అసంతృప్తికి కారణాలు తెలుసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టనున్నామని, నూటికి నూరు శాతం కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షలో ప్రజల సంతృప్త స్థాయి 75 శాతంకు పైగా ఉండటం తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారన్నారు. అయితే నూటికి నూరు శాతం సంతృప్త స్థాయి చేరేవరకు కృషి చేయాలని ఆయా శాఖాధిపతులను ఆదేశించారని మంత్రి తెలిపారు. ప్రజల అసంతృప్తికి కారణాలు తెలుసుకుని పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించడం జరిగిందన్నారు. మిగిలిన అసంతృప్తికి కారణాలు అధికారుల వైఫల్యమా, ప్రజా ప్రతినిధుల వైఫల్యమా తెలుసుకుని దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని మంత్రి పార్థసారథి తెలిపారు. విద్యుత్ వినియోగంలో లో ఓల్టేజీ, విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. సబ్ స్టేషన్ ఒక యూనిట్ గా తీసుకుని సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తున్నదని, ప్రభుత్వం ఏర్పడి కేవలం ఏడాదిన్నర కాలంలోనే 34 క్యాబినెట్ సమావేశాలు, 26 ఎస్.ఐ.పి.బి. సమావేశాలను నిర్వహించి రాష్ట్రంలో బారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టే అంశాలపై లు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. దాదాపు రూ.7.65 కోట్ల పైబడి పెట్టుబడులు రాష్ట్రానికి రావడం జరిగిందని, తద్వారా 182 ప్రాజక్టుల్లో 7.21 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుచున్నదన్నారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం రాకపోయినా త్యాగం చేసి మరీ ఉచిత ఇసుక అందిస్తున్నామన్నారు. అలాగే హౌసింగ్ లో ఏ విషయంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారో తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందని, హౌసింగ్ బిల్లులు త్వరలోనే చెల్లించనున్నామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ లో భాగంగా 741 సర్వీస్ లు అందుబాటులోకి మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, కాని ప్రజలు ఆశించినంత స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదని సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షలో గుర్తించారన్నారు. ఈ సేవలను యూజర్ ఫ్రెండ్లీగా రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవేర్ సాఫ్ట్ వేర్ ద్వారా 42 సర్వీసులు ప్రజలకు అందిం చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 27 సర్వీసులు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నా రు. ముఖ్యాంగా వేసవిలో వేడి గాలులు, వర్షాకాలంలో పిడుగులు పడే ప్రాంతాలు, భారీ వర్షాలపై ప్రజలను అప్రమత్తం చేసే మెసేజ్ లు ప్రజలకు చేరవేయడంలో ముందున్నామన్నారు. తుఫాన్ ప్రభావంకు గురయ్యే ప్రాంతాలను సైతం ఖచ్చితత్వంతో కూడిన సమాచారం అందిస్తున్నామన్నా రు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రజలకు ఆ సేవలు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభు త్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. డ్రోన్ పాలసీ రూపొందించిన తర్వాత రాష్ట్రంలో 2,10,047 గంటలకు పైగా డ్రోన్లను వినియోగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సేవలకు 64,759 గంటలు, ప్రైవేట్ గా 1,45,288 గంటలు వినియోగించడం జరిగిందన్నారు. గృహాలు లేనివారు నవంబర్ 5 లోపు అర్బన్ హౌసింగ్ కు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పార్థసారథి కోరారు.

## జల కాలుష్య వ్యర్థాలను అరికట్టాలి: ఎమ్మెల్యే- బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి




ఏలూరు జిల్లా ఆంధ్ర-తెలంగాణ సరిహద్దులోని అశ్వరావుపేట ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీ తులసి పేపర్ మిల్లు నుండి వెలువడుతున్న వ్యర్థ జలాల వలన జీలుగుమిల్లి మండల లో పలు ప్రాంతాల్లో పశుపక్షాతులు పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పై పలువురు రైతులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సంబంధిత కాలుష్య నియంత్రణ అధికారులతో కలిసి వ్యర్థ జలాలు చేరుతున్న వాగు ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రైతుల సమస్యలపై ఎలాంటి రాజీ ఉండదు. ప్రజల ఆరోగ్యం, పంటల రక్షణ కోసం అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని కాలుష్య నియంత్రణ శాఖ అధికారులకు ఆదేశించానన్నారు. పేపర్ మిల్లు నుండి వ్యర్థాలు శుద్ధి చేయకుండా బయటకు వదలకుండా చర్యలు తీసుకోవాలనీ. ప్రజల ప్రయోజనమే మా ప్రాధాన్యత" అని ఎమ్మెల్యే తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు కేంద్రం అనుమతి

### నవంబర్ 5 వరకు గడువు పెంపు.

### అర్హులు హౌసింగ్ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి.

ప్రజాభూమి, జీలుగుమిల్లి



రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలకు కేంద్రం తీపికబురు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం కింద రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలను గుర్తించేందుకు కేంద్ర గృహనిర్మాణశాఖ చేపట్టిన ఈ సర్వే గడువు దేశవ్యాప్తంగా రెండు నెలల క్రితమే ముగిసింది. వివిధ నియోజకవర్గాలలో శాసనసభ్యులు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేంద్రానికి లేఖ రాయడంతో దరఖాస్తుల పొడిగింపు చేసింది. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల మందికిపైగా పేదలు ఇళ్లు లేకుండా ఉన్నారని అధికారులు గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇటీవల నివేదించారు. దీనిపై స్పందించిన సీఎం..వెంటనే కేంద్రానికి లేఖ రాశారు. దీంతో తాజాగా కేంద్రం ఆంధ్రప్రదేశ్లో సర్వేకు ప్రత్యేకంగా అవకాశం కల్పించింది. నవంబర్ 5 వరకు గడువిచ్చింది. అర్హులెవరైనా ఉంటే గృహనిర్మాణశాఖ ఏఈ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చనీ తెలిపారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోయ అంకంపాలెంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం 'జల్ ,జంగిల్, జమీన్" అనే నినాదంతో పోరాటం చేసిన కొమరం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ ఎస్. పి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణంరాజు ముందుగా కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు . అనంతరం కృష్ణంరాజు మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు .స్వతంత్రం వచ్చి సుమారు 76 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ ఆదివాసి బతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయని వారి హక్కులను చట్టాలను పట్టిష్టంగా అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వాలు మరియు అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. మన హక్కులు మనకు దక్కాలంటే వారి ఉద్యమస్ఫూర్తితో ఆదివాసులు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్తు బుట్టాయిగూడెం మండల సహాయ కార్యదర్శి పుసం శ్రీను ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు మోసం కన్నప రాజు, మొడియం రాముడు, నుపా పాపారావు, పుసం ముత్యాల రావు, నూప రాముడు, బాడిస రాజు, గొడ్డ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మద్ది లో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

### ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు పూర్ణ కుంభంతో పండితులస్వాగతం

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆలయం మద్ది ఆంజనేయ స్వామి వార్షిక కార్తీక మాసోత్సవాలను బుధవారం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రారంభించారు పెద్ద సంఖ్యలో హాజరై న భక్తులు కూటమి నేతల సమక్షంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన తో లాంఛనంగా ఉత్సవాలను మొదలుపెట్టారు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారని కోరారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడు తూ అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారని తెలిపారు భక్తులు వాటిని సద్వినియోగం చేసుకుని స్వామి కృప కు పాత్రులు కావాలని కోరారు సుదూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రీకులకు ఎక్కడా అసౌకర్యం కలగ కుండా చూడాలని అందరికి అన్న ప్రసాదం అందాలని కోరారు తొలుత ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు ఆలయ మర్యాద లతో పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు ఎమ్మెల్యే స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దానం ప్రారంభించారుఆలయ ఈ ఓ అసిస్టెంట్ కమీషనర్ ఆర్ వి చందన మాట్లాడు తూ వచ్చే నెల 20వరకు కార్తీక ఉత్స వాలకు ఏర్పాట్లు జరిగాయని తెలిపారు కాగా కార్యక్రమం లో ఈ ఓఆలయ సిబ్బంది ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు పెద్ద సంఖ్య లోకూటమి నేతలు పాల్గొన్నారు



## ఆదివాసి గిరిజన సమస్యల పరిష్కారమే నా ధ్యేయం

### జీలుగుమిల్లిలో ఘనంగా కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే- బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



కొమరం భీమ్ జయంతిని పురస్కరించుకొని జీలుగుమిల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"జాతి స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప గిరిజన యోధుడు కొమరం భీమ్ త్యాగాలు స్ఫూర్తిదాయకం



అన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడవాలి" అని అన్నారు. ఆదివాసి గిరిజనుల సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని అన్నారు. ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించామని, పోలవరం నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టింది అని అన్నారు. ఏ ఒక్కరిద్దరూ చెప్పిన మాటలు విని అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆయన కోరారు. రానున్న రోజులలో యువతదే భవిష్యత్తు అని ఆయన దీమా వ్యక్తం చేశారు. రానున్న రోజులలో యువతకి ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ, జడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపిపి కోర్సా పోశమ్మ, ఎంపీటీసీలు సున్నం సురేష్, నాలి శ్రీనివాస్, సర్పంచ్ కోర్సా వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పూనెం ఆదిత్య, కొమరం భీమ్ యూత్ చిర్రి శ్రీనివాస్, చిర్రి వెంకటేశ్వరరావు, పద్దం వెంకట కృష్ణ, తెల్లం హేమంత్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి పోలవరం నియోజకవర్గ సమన్వయకర్తగా బాలరాజు ఎంపిక

ప్రజా భూమి, జీలుగుమిల్లి



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మా నాయకులు బాలరాజు ని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందుకు పి అంకంపాలెం గ్రామంలో మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో బాలరాజు పెద్ద ఎత్తున సన్మానంతో సత్కరించారు. మాజీ శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ మీ అభిమానలు ఎల్లప్పుడూ నాపై ఉండాలని మీ ఆశీర్వాదలు ఎల్లప్పుడూ నాపై ఉండాలని అన్నారు. రానున్న రోజులు వైఎస్ఆర్సీపీఏ అని, పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పడనవసరం లేదని అన్నారు. పద్ద కష్టాలు ఊరికే పోవని, ఇందుకు ఫలితం రావడం అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వాల విధానాలు వల్లనే పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు..

### రైతుల పంటలకు కనీస మద్దతు ధరలు అందడం లేదు..

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య విమర్శ..

ప్రజాభూమి ఏలూరు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్లనే రాష్ట్రంలో రైతాంగ ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఏలూరు అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు పండించిన ఏ పంటకు కనీస మద్దతు ధర కూడా రావడం లేదన్నారు. ఉల్లి,శనగలు, మిర్చి, పొగాకు, టమోటా వంటి పంటలకు కనీస ధరలు రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి పథకానికి ఒక పైసా కూడా కేటాయించడం లేదన్నారు. వ్యవసాయ నష్టాలతో రాష్ట్రంలో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుంటే కేవలం 50 లక్షలు మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించడం అన్యాయమన్నారు. మిగిలిన 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎవరికి అమ్ముకోవాలని ప్రశ్నించారు. రైతుల పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. యూరియా సబ్సిడీ తగ్గించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కోటా యూరియాను సరఫరా చేయకుండా కృత్రిమ కొరత సృష్టించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన కోటాలో 25% యూరియా దిగుమతిని తగ్గించుకోవడం వలన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం రూ.1700 కోట్లు ఇచ్చిందని చెప్పారు. యూరియా కొరత సృష్టించడం తగదన్నారు. రాష్ట్రంలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 30,31 తేదీలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలనీ కోరారు. ఇంకా ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు సిరి బత్తుల సీతారామయ్య, బొడ్డు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం అగ్రహారంలో రోడ్లకు మహర్దశ పట్టనుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు బుధవారం గ్రామంలో 385 మీటర్లతో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ రోడ్లను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు తొందర్లో అన్ని రోడ్లు సిసి రోడ్లుగా మార్చి నియోజకవర్గాన్ని వృద్ధి పథంలో నడిపిం తీసుకువెళ్లాలని నియోజవర్గంలో ఉన్న ఏ సమస్యలైనా తన దృష్టికి తీసుకు వస్తే దాన్ని వీలైనంత తొందరగా పరిష్కారం చూపుతానని ప్రతి బుధవారం జంగారెడ్డిగూడెం పలు గ్రామాల్లో సమస్యలు వింటూ వాటికి పరిష్కారం చూపుతానని ఈ సందర్భంగా తెలిపారు.

## దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం.....

### భక్తులు,యాత్రికులకు స్వయంగా వడ్డించిన మంత్రి రామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు :


పంచారామ క్షేత్రమైన పాలకొల్లు లోని క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నెల రోజులపాటు దాతల సహకారంతో నిర్వహించే ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. ఆయన స్వయంగా ఆలయానికి వచ్చిన భక్తులు యాత్రికులకు వడ్డించారు. ముందుగా అమ్మవారికి పూజా కార్యక్రమం జరిపారు. ఆలయ పాలకవర్గం ఆధ్వర్యంలో రేపాక వారి సత్రంలో జరిగే ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ భారతదేశంలోనే పంచారామ క్షేత్రాల్లో ఒకటైన పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయానికి కార్తీకమాసం రోజుల్లో స్వామివారిని దర్శించుకునేందుకు లక్షలాదిమంది భక్తులు, జిల్లా రాష్ట్రాల నుంచి యాత్రికులు వస్తారని తెలిపారు. వీరికి ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నెలరోజుల పాటు దాతల సహకారంతో రుచికరమైన వేడిగా ఉండే



వంటలతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రభుత్వం తరపున అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ చైర్మన్ మీసాల రాము, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్టీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు..

## ఏలూరు ఒకటవ పట్టణ ఎస్సైగా వై సుధాకర్

ప్రజాభూమి ఏలూరు.



ఏలూరు ఒకటవ పట్టణ ఎస్సైగా వై సుధాకర్ ఏలూరు ఒకటో పట్టణ ఎస్ఐ గా వై సుధాకర్ బుధవారం ఉదయం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం భీమడోలు ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఉండగా సాధారణ బదిలీలలో భాగంగా ఏలూరు ఒకటో పట్టణానికి బదిలీ అయ్యారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ఉన్నతాధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, కామవరపుకోట

ఆపద వస్తే ఆదుకునే నాయకుడు, ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు కోటగిరి శ్రీధర్ అని కావరపుకోట జడ్పిటిసి కడిమి రమేష్ అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం నందు మాజీ పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కడిమి రమేష్ , సర్పంచ్ కొత్తపల్లి రజని శ్రీనివాస్, ఎంపీటీసీ మరియు తడికలపూడి పార్టీ ప్రెసిడెంట్ గంగుల కడియాలు, ఎంపీటీసీ 2 కొప్పర్తి లక్ష్మీ నాగేంద్ర, ఉప సర్పంచ్ కోలా విష్ణుమూర్తి, గంగుల కాశీ , గంగుల వెంకట్రావు ,పెరవలి రాజు, ముల్లపూడి నాగరాజు, కొండపల్లి ధర్మరాజు, చలమాల సుబ్బారావు, అన్నపురెడ్డి రాంబాబు , మద్దుల ఆశీర్వాదం, బోట్ల రఘు కిషోర్, వార్డ్ మెంబర్లు నాయకులు పాల్గొన్నారు.

## ఆగ మేఘాల మీద కల్వర్టు పనులు

### వంక వారు గూడెంకు రాకపోకలు పునర్దన



ప్రజాభూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం కాలువ కల్వర్టు ఇటు వలె వర్షాలకు భారీ వరద ప్రవాహంలో పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలగడంతో బుధవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేరుగా అక్కడికి చేరుకొని కల్వర్టు తాత్కాలిక పనులు చేపించి రాక పోకలు సాగేలా చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ం"తీవ్ర వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం మన బాధ్యత. వంకవారి గూడెం కాలువ కల్వర్టు దెబ్బతినడంతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాం. శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. త్వరితగతిన కొత్త కల్వర్టు నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటాం," అని అన్నారు.

## పశువులు కొట్టాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జనసేన పార్టీ నేతలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



పాడి రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పశువుల కొట్టాల నిర్మాణానికి జనసేన పార్టీ నేతలు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని అచ్చియ్య పాలెం, రెడ్డి గణపవరం పంచాయతీ గ్రామాలలో నిర్మించనున్న పశువుల కొట్టాలకు బుధవారం బుట్టాయిగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాదం నాగకృష్ణ , మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల గోపాల కృష్ణ ఆధ్వర్యంలో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మండలంలో 30 మంది పాడి రైతులకు పశువుల కొట్టాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ఒక్కొక్క పశువుల కొట్ట నిర్మాణానికి పశువుల సంఖ్యను బట్టి ఒక్కొక్క రైతుకు రూ. 1.85 లక్షల నుండి రూ. 2.30 లక్షల వరకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పూనం రాజా, గురజాల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు దుర్గారావు, అచ్చయ్య పాలెం, రెడ్డి గణపవరం పంచాయతీ సర్పంచులు, సచివాల సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

గురువారం, 23 అక్టోబర్, 2025

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జ్యోతుల నవీన్.



ప్రజాభూమి ప్రతినిధి. జగ్గంపేట.

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని, పేద కుటుంబాలు వైద్యంకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన కంటిపూడి సునీత రమాదేవికి 36,278 రూపాయలు, గోకవరం మండలం గాదేలపాలెం గ్రామానికి చెందిన పీత రాజేశ్వర్ కి 71834 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ఎవరికైనా సహాయం అందించేందుకు ముందుంటారని అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కోట్లాది రూపాయలు తీసుకువస్తున్నారని వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికి సహాయం అందుతుందని నవీన్ అన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో టీడీపీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుజ్జిబాబు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, బీసీ నాయకులు పిలా మహేష్, క్లస్టర్ ఇంచార్జి బస్వా చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...

-నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్.

-ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో కాంపౌండ్ వాల్ ప్రారంభించి మొక్కలు నాటిన జ్యోతుల నవీన్, ఆర్డీవో శ్రీ రమణి.



ప్రజాభూమి.ప్రతినిధి.జగ్గంపేట.

యువత, ఉద్యోగులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛతాహి సేవలో భాగస్వాములు కావాలని జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సూచించారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల్లో భాగంగాగండేపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జ్యోతుల నవీన్, ఆర్డీవో శ్రీ రమణి పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్ వాల్ ను ప్రారంభించి మొక్కలను నాటారు. ఈసందర్భంగానవారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటూ మనచుట్టుప్రక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ముఖ్యంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఏదో ఒక సమస్య పరిష్కారం కోసం ఎమ్మార్వో కార్యాలయానికి రావడం జరుగుతుందని ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే వచ్చిన వారికి ప్రశాంతమైన వాతావరణం లో కొద్దిసేపు గడపడానికి అవకాశం ఉంటుందని ఇంత చక్కని కార్యక్రమం నిర్వహించిన ఎమ్మార్వో శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, వైస్ ఎంపీపీ కుంచె రాజా, క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడిసత్యనారాయణ, కందుల చిట్టిబాబు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్, యర్రంశెట్టి బాబ్జి, బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలమాకి కాశి, డిప్యూటీ ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామంలో ఆత్మనిర్భర్ భారత సంకల్ప అభియాన్.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు, ఆత్మనిర్భర్ భారత్ కో కన్వీనర్ కొత్తపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం



ముఖ్య అతిథిగానూ,అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు వక్తగానూ, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, వాడ్రేవు వెంకటరావు,బిజెపి నాయకులు పి.కె.రాఘవేంద్ర, అవసరాల వెంకటరమణ మూర్తి,హసన్ బాద గ్రామ సర్పంచ్ ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా బిజెపి వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్త చిట్టిబాబు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆదేశానుసారం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పాన్ని,ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ నినాదంతో,బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తద్వారా దేశ స్వయం సంవృద్ధికి దోహద పడాలని కోరారు.అనంతరం అందరూ కలిసి ఆత్మనిర్భర్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, గంగవరం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు,రామచంద్రపురం పట్టణ బిజెపి అధ్యక్షుడు దునే శ్రీను,కాజులూరు బిజెపి మండల అధ్యక్షుడు పుణ్యవంతుల శివాజీ, ఆరెస్సెస్ నాయకులు బి.వి.బి.ఎల్.నారాయణ, రామచంద్రపురం నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం, సేవాగుణం గొప్పవరం

## - సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు ఆదర్శం

## - సేవే సత్యం -సేవే నిత్యం పురస్కారాలు ప్రధానంలో మంత్రి సుభాష్

ప్రజాభూమి ప్రతినిథి,రామచంద్రపురం.



నేటి సమాజంలో దాతృత్వం, సేవాగుణం కలిగి ఉండడం గొప్ప వరమని, ఆదిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సామాజిక సేవలో ముందుకు సాగడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిర్వహించిన సేవే సత్యం సేవే నిత్యం పురస్కార్ -2025 కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజసేవే పరమావధిగా భావిస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు, వితంతువులకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం జాబ్ మేళాలో నిర్వహించి తమ వంతు పాత్రను పోషిస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. సమాజం నుంచి మనం ఏమి పొందామని కాకుండా సమాజానికి మనం తిరిగి ఏమి



ఇచ్చాం అనే ఆలోచన గొప్పదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం పేబ్యాక్ టు ద సొసైటీ నినాదం అన్నారు. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలని ఈ అవార్డులు ప్రధానం చేయడం ఆనందకరమన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సాటివారి కష్టాల్లో సహాయ పడటం లో ఉన్న సంతృప్తి మరి ఎక్కడా దొరకదు అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం ప్రజలు రుణం తీర్చుకునే అవకాశం సామాజిక సేవల ద్వారా కలిగిందన్నారు. ఇకనుంచి ప్రతి ఏటా తన పుట్టినరోజున అక్టోబర్ 20న ఈ అవార్డుల ప్రధానోత్సవం కొనసాగిస్తామన్నారు.

అందరినీ ప్రేమించు అందరినీ సేవించు ఎప్పుడూ సాయం చేయి ఎవరిని బాధించకు అనే మానవత్వపు సందేశాలతో ముందుకు సాగుతామని వెల్లడించారు. జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తసంబంధీకులు కూడా పట్టించుకోని ఈ రోజుల్లో సేవే కర్తవ్యంగా సొంత నిధులను వెచ్చించి ఎంతోమందికి దారి చూపుతున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందరికి ఆదర్శం అన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ మాట్లాడుతూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తాము ఎప్పుడు అండగా ఉండి వెన్ను దన్నుగా నిలుస్తామన్నారు. సత్యం వాసంశెట్టి ట్రస్టు సేవలు నియోజవర్గ పేదలు పాలిట వరమన్నారు. అనంతరం సమాజానికి పలు రూపాల్లో సేవలు అందిస్తున్న ఐదుగురు ప్రతిభావంతులకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం చేసారు.

**అవార్డు గ్రహీతలు వీరే**

రాజా కాకర్లపూడి నరసరాజు మాజీ మున్సిపల్ చైర్మన్, వెల్ల కామెర్ల మందును ప్రజలకు అందిస్తూ సేవలు అందిస్తున్న గుండుభోగుల లక్ష్మణరావు, నిరుపేదలకు తమ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న పోలిశెట్టి చంద్రశేఖర్ (జనసేన ఇన్చార్జి ), కొప్పిశెట్టి శ్రీకృష్ణ సాయి (రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు), అంగవైకల్యాన్ని అధిగమించి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఎన్నికైన కసిరెడ్డి సత్తిబాబును, ఆయనకు అన్నీ తానై నడిపించిన సోదరుడు సురేష్ ను అవార్డులతో మంత్రి సుభాష్ జ్ఞాపికలు, దుసశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి పార్టీ నాయకులు పాల్గొని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సభలో కొనియాడారు.

# గండేపల్లి లో కాకినాడ జిల్లా మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం

## ప్రారంభించిన తోట సుధీర్, జ్యోతుల నవీన్, జిల్లా అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



కాకినాడ జిల్లా జగ్గంపేటనియోజకవర్గం, గండేపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయ ఆవరణలో కాకినాడ జిల్లా మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం చేయడం జరిగింది. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జిల్లా వ్యవసాయ అధికారి, డిఎం సివిల్ సప్లై, డిసిఓ, డిఎస్ఓ, ఆర్డిఓ, పెద్దాపురం, ఏడిఏ జగ్గంపేట, గండేపల్లి మరియు జగ్గంపేట వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, జగ్గంపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్



అడపభరత్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు హాజరు అయ్యారు.

ఈ సందర్భంగా సన్నరకం ధాన్యానికి క్వింటాలకి 2389/- మరియు గ్రేడ్ ఏ ధాన్యానికి 2369/ కుంటాలకి చెల్లించడం జరుగుతుందని సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ చెప్పారు. రైతుల తన ధాన్యాన్ని శుభ్రం చేసుకుని ఆరబెట్టుకుని తేమ శాతం 17% కంటే తక్కువ ఉండేలాగా తయారు చేసుకుని రిక్రూట్మెంట్ సెంటర్లో ఎక్కువ ధరకు అమ్ముకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. రైతులకు సేవ చేసే భావంతో అధికారులు ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటించాలని అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా సులువైన పద్ధతులను తయారుచేసి ప్రణాళికలు సిద్ధం చేయాలని జ్యోతుల నవీన్ కోరారు.రైతులకి తేమ శాతమే పెద్ద సమస్య అని వర్షాకాలం పంట ఆరబెట్టడం కష్టమవుతుందని కాబట్టి రైస్ మిల్లుల్లో డ్రయర్స్ ఏర్పాటు చేసి తేమ ధాన్యాన్ని కూడా కొనే లాగ చర్యలు తీసుకోవాలని పలు రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులకి అవసరమైతే డ్రైవర్లను మార్కెట్ కమిటీల్లో ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కాబట్టి రైతులు తేమ శాతం గురించి పడుతున్న ఇబ్బందులు తీరతాయని సివిల్ సప్లై చైర్మన్ సుధీర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం జెడ్ రాగంపేట రైతు వెంకట్రావుకు ప్రభుత్వ పథకం అయిన డ్రోన్ 80% సబ్సిడీ పై మంజూరున అయిన డ్రోను అందజేశారు. గండేపల్లి మండలం తాళ్లూరు లో ఉన్న గండేపల్లి ం ఎప్.పి.వొ. వారి సిబ్బంది జీవ ఎరువులు, మందులపై ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు, కూటమి నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ పై దాడికి నిరసనగా ఆర్డీవోకు వినతిపత్రం.



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ గావాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా దళిత సంఘాలు ప్రజా నాయకులు ఆధ్వర్యంలో పలువురు నిరసన తెలియజేశారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం పట్టణలో ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజా సేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలు దళిత సంఘాలు, నాయకులు, ప్రజాసంఘాలు, బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళ సంఘాలతో ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేసారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం నందు నందు డిటి కి వినతి పత్రం అందజేశారు.

# గట్టును ఢీకొని బోటు బోల్తా

## మత్స్యకారులు సురక్షితం - నాలుగు లక్షల ఆస్తి నష్టం



యు. కొత్తపల్లి ప్రజా భూమి

అమీనాబాద్ రేవు వద్ద నిర్మిస్తున్న హార్బర్ గట్టును ఢీకొనడంతో మత్స్యకారులు సముద్రంలోకి దూకి సురక్షితంగా ఒడికి చేరుకున్నారు గట్టును ఢీకొనడంతో బోటు, వల ధ్వంసం కావడంతో సుమారు నాలుగు లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు మత్స్యకారులు బుధవారం తెలుపుతున్నారు. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం అమీనాబాద్ గ్రామానికి చెందిన బోటు యాజమని పల్లేటి గాబ్రియల్ బోటుపై ముగ్గురు మత్స్యకారులు మంగళవారం ఉదయం అమీనాబాద్ రేవు నుంచి వేటకు వెళ్లారు సముద్రంలో మత్స్య సంపద లభించకపోవడంతో తిరిగి అర్ధరాత్రి వస్తుండగా రేవులో నిర్మిస్తున్న హార్బర్ రాళ్ల గట్టును తగులుకొని బోటు బోల్తా కొట్టింది.దీంతో బోట్లో ఉన్న ముగ్గురు మత్స్యకారులు సముద్రంలోకి దూకి ప్రాణాలు రక్షించుకున్నారు.ఈ ప్రమాదంలో బోటు ధ్వంసం, వలలు తెగిపోవడంతో మత్స్యకారులు లబోదిబోమంటున్నారు. సుమారు నాలుగు లక్షలు నష్టం వాటిల్లినట్టు బోటు యజమాని తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇక్కడికి రాగా వారు ఇదే సమస్య తెలిపారు. ఆయన ఈ ప్రాంతాన్ని ఏరియల్ సర్వే చేసి వెళ్లారు. మళ్లీ సంఘటన జరిగింది. దీంతో మత్స్యకారుల్లో ఆవేదన వ్యక్తం అవుతోంది.

# గ్రామసభలోఉపాధి హామీ పనులు గుర్తింపు

యు.కొత్తపల్లి ప్రజా భూమి

మండలంలో నిర్వహిస్తున్న గ్రామసభలో ఉపాధి హామీ కొత్తపనులను గుర్తించడానికి గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీ రెడ్డి అన్నారు. బుధవారం ఎండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో పాల్గొని ఈ, శ్రమ కార్డులు పంపిణీ చేశారు. 2026,27 సంవత్సరానికి గ్రామ సభలో తెలిపిన పనులకే కాకుండా కొత్త పనులు గుర్తించడానికి రెండు రోజులు సమయం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమానికి ఏపీవో కొండబాబు, సర్పంచ్ ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మానవాళికి మొక్కలు ప్రాణాధారం-చెట్లను సంరక్షించుకోవాలి

## మొక్కలు నాటిన మంత్రి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం.



మానవాళి మనుగడకు చెట్లే ఆధారమని, వాటిని మనం ఎల్లప్పుడూ పరిరక్షించుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం జన్మదినం సందర్భంగా స్థానిక పసలపూడి జంక్షన్ నుంచి వి ఎస్ ఎం కళాశాల వరకు జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ 70 వసంతాల జన్మదిన వేడుక సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఒక్కో వసంతానికి గానుఒక మొక్క చొప్పున 70 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటితే వాతావరణ కాలుష్యం తగ్గి హరితవనం ఏర్పడుతుందన్నారు. ఒకేసారి 70 మొక్కలను ట్రీ గార్డ్ రక్షణతో నాటడం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం మంత్రి సుభాష్తో కలిసి మొక్కలు నాటారు. తన పుట్టినరోజున పురస్కరించుకుని పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం కూడా తల పెట్టామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పచ్చదనం -పరిశుభ్రత కు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇప్పటికే నిరుపేదలకు బడ్డీ కొట్లు అందచేత, పలు చోట్ల అన్నదానాలు, ఆస్పత్రిలో రోగులకు పళ్ళు, రొట్టెలుపంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఏఈ సునీల్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు, ఉండవిల్లి శివ, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కూటమి పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్,సంపత్ సత్యనారాయణమూర్తి, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ల లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, పలువురు కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటారు. తొలుత పసలపూడి జంక్షన్ లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# సక్సెస్ దిశగా.. 'విజయపథం'

**- కేజీబీవీల్లో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు**



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి : రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో(కేజీబీవీ) విద్యార్థినుల సామర్థ్యం మెరుగుపరిచేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 'విజయపథం' అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేజీబీవీ బాలికలు సబ్జెక్టులపై పట్టు సాధించి మంచి మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా నూతన విధానం అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని దోనిముక్కల రోడ్డులో ఉన్న కస్తూర్బా బాలికల (మైనార్టీ) విద్యాలయంలో కూడా ఈ 'విజయపథం' కార్యక్రమం అమలవుతోంది. పాఠశాల ప్రిన్సిపల్ ఎం. మహబుదా బేగం ఆధ్వర్యంలో బోధ నా సిబ్బంది విద్యార్థినులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు చదువుతున్న బాలికలు 270 మంది ఉన్నారు. ఈ ఏడాది జూన్ 12 వ తేదీ నుంచి ఈ విద్యాలయంలో 'విజయపథం' పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

**ప్రత్యేక తరగతులు పెట్టి:** విజయపథంలో భాగంగా ప్రతిరోజూ బాలికలతో ఒక సబ్జెక్టును చదివిస్తారు. మరుసటి రోజు ఉదయం 7.15 నుంచి 8.30 గంటల మధ్య చదివిన సబ్జెక్టు పై పరీక్ష స్లిప్ టెస్ట్) నిర్వహిస్తారు. జవాబు పత్రం దిద్ది అందులో తప్పులు ఉంటే బాలికలకు తెలియజేస్తారు. 6, 7,8,9 తరగతుల వారికి రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు, 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థినులకు స్టడీ అవర్ ఉంటుంది. ప్రత్యేకంగా 10 వ తరగతి, ఇంటర్ అభ్యసించే బాలికల్లో అభ్యాసన సామర్థ్యం పెంచడం, వెనుకబడిన వారిని గుర్తించి మెరుగుపరచడం, పరీక్షల భయం తొలగించడం, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సత్ఫలితాల సాధనే లక్ష్యంగా దీనిని అమలు చేస్తున్నారు. 9 వ తరగతి విద్యార్థినులకు ఇప్పటినుంచే 10 వ తరగతి సిలబస్ బోధిస్తున్నారు. 10వ తరగతి పాఠాలు ఇలా ముందుగా చెప్పడం ద్వారా అభ్యాసన సామర్థ్యం మెరుగవుతుందని, సంవత్సరాంత పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.



**బాలికల అభ్యాసనలో మార్పు:** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సెక్రటరీ దేవానంద రెడ్డి ఆదేశాలతో ఈ విద్యా సంవత్సరంలో జూన్ 12 వ తేదీ నుంచి కేజీబీవీల్లో 'విజయపథం' కార్యక్రమం అమలు చేస్తున్నామని గుంతకల్లు కస్తూర్బా గాంధీ బాలికల (మైనార్టీ) విద్యాలయం(కేజీబీవీ) ప్రిన్సిపల్ ఎం. మహబుదా బేగం పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం 'ప్రజాభూమి' ప్రతినిధి తో మాట్లాడారు. విద్యాలయంలో ప్రత్యేక తరగతులు, పరీక్షల ద్వారా బాలికల అభ్యాసన సామర్థ్యంలో మార్పు కనిపిస్తోంది. విద్యార్థినులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి మెరుగుపరిచేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.

# కాలభైరవస్వామి ఆలయంలో ఘనంగా కార్తీక మాస పూజలు ప్రారంభం

## రెండు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అమావాస్య పూజలు దీపోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు





ప్రజాభూమి,ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో రెండు రోజుల పాటు అమావాస్య పూజలు, కంకణధారణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. ధర్మవరం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుమ్మడికాయలపై దీపాలు వెలిగించి.. భైరవునికి పూజలు చేశారు. అమావాస్య తరువాత కంకణధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వద్ద పూజించిన కంకణాలను భక్తులకు అందజేశారు. ఆ తర్వాత భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పూజారి ధనుంజయ ఆచారి మాట్లాడుతూ ఆలయంలో కార్తీక మాస పూజలు ప్రారంభమయ్యాని తెలిపారు. నెల రోజుల పాటు ప్రతి సోమ, మంగళ, శనివారాల్లో ప్రత్యేక పూజలు ఉంటాయని చెప్పారు. పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో శివుడి ఎదుట దీపాలు వెలిగించి పూజలు చేస్తే.. ఈతి బాధలు తొలగి.. విశేషమైన పుణ్యఫలం లభిస్తుందన్నారు.


# గుత్తిలో వైసిపి ఆధ్వర్యంలో 'రచ్చబండ'



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి): రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసిపి పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో భాగంగా బుధవారం గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లాఎన్నికల అబ్జర్వర్ తిప్పేస్వామి, గుంతకల్లు వైసీపీ మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రతి నియోజకవర్గంలో 50 నుండి 60 వేల వరకు సంతకాలు సేకరించాలని అనంతరం రాష్ట్రంలో కోటి సంతకాలు పూర్తయినతరువాత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు వైసిపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో రాష్ట్ర గవర్నర్ ను కలసి సమర్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ వన్నూర్ బీ, మున్సిపల్ వైస్ చెర్మన్ వరలక్ష్మి, ఎంపీపీ విశాలాక్షి, గుత్తి పట్టణ, మండల వైసిపి అధ్యక్షులు కప్పల బంద మధుసూదన్ రెడ్డి , గంగరాజు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రవీణ్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, కోన మురళి ధర్ రెడ్డి,మైనుద్దీన్, హుస్సేన్ పీరా, గురు ప్రసాద్ యాదవ్, సివి రం గారెడ్డి, మల్లయ్య యాదవ్, బేడల వెంకట్రాముడు. మహిళా నాయకులు శాంతి ప్రియ,శ్రీదేవి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి, వైసీపీ కౌన్సిలర్లు రంగస్వామి ,వరద రాజులు,శివ, రమణ, దస్తగిరి, రామాంజి నరేష్, అన్సర్, నజీర్,సుభాష్ రెడ్డి, పలువురు సర్పంచులు , ఎంపీటీసీ సభ్యులు,వైయస్సార్ సీపీ గుంతకల్లు నియోజకవర్గ వైసిపి అనుబంధ సంఘాల నాయకులు, పామిడి పట్టణ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ వర్షాభావ ప్రాంతాల పరిశీలన

## గ్రామాల్లో ప్రజలకు అప్రమత్తత సూచనలు మద్దిలేరు ప్రాజెక్ట్ పరిస్థితి పరిశీలన




ప్రజాభూమి, ముదిగుబ్బ
మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ముదిగుబ్బ తహసిల్దార్ నారాయణస్వామి బుధవారం పలు గ్రామాలను సందర్శించి వర్ష పరిస్థితులను సమీక్షించారు. కొడవండ్లపల్లి, రంగాపురం, ఈదులపల్లి, మర్తాడు గ్రామాల్లో వర్ష ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాత మిద్దెల్లో నివసిస్తున్న వారు తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని, విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. వంకలు, వాగులు, నది పరివాహక ప్రాంతాల్లో గొర్రెల కాపరులు రాత్రివేళలు గడపకూడదని తహశీల్దార్ సూచించారు. గ్రామ సిబ్బంది ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ఆయన కొడవండ్లపల్లి వద్ద మద్దిలేరు వాగుపై పునర్నిర్మించిన బ్రిడ్జ్‌ను పరిశీలించారు. వాహన రాకపోకలు సాఫీగా సాగుతున్నాయా, భద్రతా చర్యలు సక్రమంగా ఉన్నాయా అన్న అంశాలను పరిశీలించారు. అనంతరం ఏబిపల్లి సమీపంలోని మద్దిలేరు (వైవిఆర్) జలాశయాన్ని సందర్శించారు. ఇరిగేషన్ శాఖ సిబ్బంది సిద్ధారెడ్డితో నీటి నిల్వ స్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి మట్టం తక్కువగా ఉందని, పైప్రాంతాల నుండి ప్రవాహం లేకపోవడం వల్ల జలాశయం పూర్తిగా నిండలేదని ప్రాజెక్ట్ ఇంజనీరు తెలిపినట్లు తెలిపారు. ప్రస్తుత వర్షాల ప్రభావంతో డ్యామ్ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని తహసిల్దార్ కు ప్రాజెక్టు సిబ్బంది తెలియపరిచారు. మరో రెండు మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో దండోరాల ద్వారా వర్ష సూచనలు, జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్ వెంట వీఆర్వోలు వీరయ్య, జయరాంరెడ్డి, వీఆర్ఏ శ్రీనివాసులు ఉన్నారు.

# కార్మికుల పట్ల డిపో మేనేజర్ వేధింపులు ఆపాలి

- ఒకే యూనియన్ కు వత్తాసు పలకడం తగదు
- డిపో ఎదుట ఎర్రబ్యాడ్జీలతో ఎంప్లాయిస్ యూనియన్ నిరసన




ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ కార్మికుల పట్ల వేధింపు చర్యలకు పాల్పడడం తగదని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విమర్శించారు. కేవలం ఒకే యూనియన్ కు వత్తాసు పలుకుతూ మిగిలిన యూనియన్లను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. డిపో మేనేజర్ వైఖరిని నిరసిస్తూ బుధవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిపో ఎదుట కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ నాయకులు నారాయణస్వామి, డిపో కార్యదర్శి మల్లికార్జున, గ్యారేజ్ కార్యదర్శి ఇర్షాదుల్లా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడానికి ఉద్యోగులు ఎంతో సహకారం అందిస్తున్నా డిపో మేనేజర్ వైఖరి కారణంగా ఉద్యోగుల నడుమ అశాంతి నెలకొందన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. డ్రైవర్, కండక్టర్లకు కొత్త డ్యూటీ చార్టు వెంటనే వేయాలని, డ్యూటీ చార్టు వద్ద జరుగుతున్న అవకతవకలను సరిచేయాలని, ఒకే యూనియన్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న కంట్రోలర్ రంగా నాయక్‌ను తొలగించాలని, స్త్రీ శక్తి పథకం అమలులో భాగంగా ప్రయాణికుల రద్దీ కారణంగా డీజల్ ఆదా కాలేదని కేఎంపిఎల్ పేరిట వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు డ్రైవర్లపై దురుసుగా వ్యవహరిస్తున్న సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. పెరుగుతున్న మహిళా ప్రయాణికుల కు అనుగుణంగా అదనపు సర్వీసులను ఏర్పాటు చేయాలన్నారు. కాగా ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఎండి లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రతాప్ రెడ్డి, రూపేంద్ర కుమార్, మోహన్, ప్రభావతి, నాగరత్న, వెంకటేష్, అశ్వర్థ నారాయణ, శ్రీనివాసులు, నాగరాజు, విఘ్నేశ్వర పాల్గొన్నారు.

# గుంటకల్ పట్టణంలో ఆలూరు రోడ్డు విద్యుత్ ఏడి ఆఫీస్ వద్ద విద్యుత్ కార్మికులతో నిరసన సి.ఐ.టి.యు.



ప్రజాభూమి, గుంటకల్
గుంటకల్ పట్టణంలో ఆలూరు రోడ్డు విద్యుత్ ఏడి ఆఫీస్ వద్ద విద్యుత్ కార్మికులతో నిరసన సి.ఐ.టి.యు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఊరించి చివరకు ఊసూరనిపించింది. ఉద్యోగులకు దీపావళి బొనాంజా అంటూ హడావుడి చేసింది. కానీ కనీసం ఇవ్వాల్సిన డిఎ బకాయిలు, ఇతర బకాయిలు ఇవ్వకుండానే కేవలం ఒక డిఎ తోనే సరిపుచ్చడం సరైందికాదు. రాష్ట్ర ప్రభుత్వం 2025 జూల్కై నాటికి ఇవ్వాల్సిన 4 డిఎ బకాయిలు ఉద్యోగులకు చెల్లించాలని సిఐటియు పట్టణ కమిటీ కోరుతున్నది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక, ఉద్యోగ వర్గాలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తోంది.ఈ విధానాలను విడనాడాలని సిఐటియు కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఉద్యోగులకు దాదాపుగా 32వేల కోట్ల రూపాయాలు బకాయిలున్నాయి. 4 విడతల సరెండర్ లీవుల బకాయిలున్నాయి. వీటిలో పోలీసులకు చెందిన బకాయిలే దాదాపు 835 కోట్ల రూపాయలున్నాయి. వీటిని చెల్లించకుండా కేవలం పోలీసులకు మాత్రమే 105 కోట్ల రూపాయల మేరకే బకాయిలను 2 విడతలుగా చెల్లిస్తామని నిన్నటి చర్చల్లో తెలిపారు. మిగిలిన వాటిపై హామీలతో సరిపుచ్చారు. ఒక విడత డిఎ ఇవ్వడం వలన నెలకు 165 కోట్ల రూపాయలు భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం సెలవిచ్చింది. కానీ ఈ డిఎ గత సంవత్సరం జనవరి నుండి ఇవ్వాల్సి ఉంది. అంటే దాదాపు 19 నెలల తర్వాత ఇప్పుడు చెల్లిస్తామని చెబుతూ దీనివల్ల భారం పడుతుందనడం సరైంది కాదు. ఇప్పటికైనా మిగిలిన 3 విడతల డిఎ బకాయిలు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్సీ ఇస్తామని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామన్న హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని సిఐటియు పట్టణ కమిటీ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యుత్ కార్మిక నాయకులు భాష,పట్టణ అధ్యక్షులు జగదీష్, విద్యుత్ కార్మికులు. వనూరప్ప,నాగరాజు,అనిల్,రాజు, బొగేశ్,బసప్ప పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో విద్యుత్ కార్మికుల నిరసన



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు దీపావళి బోనాంజ అంటూ హడావిడి చేసి డిఏ బకాయిలు, ఇతరత్రా బకాయిలను ఇవ్వకుండానే ఒక డిఏతో సరిపుచ్చడాన్ని నిరసిస్తూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని ఆలూరు రోడ్డులో ఉన్న ఏపీ సిపిడిసిఎల్ ఏడిఈ కార్యాలయం ఎదుట విద్యుత్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఊరించి చివరకు నిరాశపరిచిందన్నారు. ఉద్యోగులకు దీపావళి బొనాంజా అంటూ హడావుడి చేసింది. కానీ కనీసం ఇవ్వాల్సిన డిఎ బకాయిలు, ఇతర బకాయిలు ఇవ్వకుండానే కేవలం ఒక డిఎ తోనే సరిపుచ్చడం సరైందికాదు. రాష్ట్ర ప్రభుత్వం 2025 జూల్కై నాటికి ఇవ్వాల్సిన 4 డిఎ బకాయిలు ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక, ఉద్యోగ వర్గాలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తోందన్నారు. ఉద్యోగులకు దాదాపుగా రూ.32వేల కోట్ల బకాయిలున్నాయి. 4 విడతల సరెండర్ లీవుల బకాయిలున్నాయి. వీటిలో పోలీసులకు చెందిన బకాయిలే దాదాపు రూ.835 కోట్లు ఉన్నాయన్నారు. వీటిని చెల్లించకుండా కేవలం పోలీసులకు మాత్రమే రూ.105 కోట్ల మేరకే బకాయిలను రెండు విడతలుగా చెల్లిస్తామని మంగళవారం నాటి చర్చల్లో తెలిపారు. మిగిలిన వాటిపై హామీలతో సరిపుచ్చారు. ఒక విడత డిఎ ఇవ్వడం వల్ల నెలకు రూ.165 కోట్ల భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం సెలవిచ్చింది. కానీ ఈ డిఏ గత సంవత్సరం జనవరి నుండి ఇవ్వాల్సి ఉంది. అంటే దాదాపు 19 నెలల తర్వాత ఇప్పుడు చెల్లిస్తామని చెబుతూ దీనివల్ల భారం పడుతుందనడం సరైంది కాదు. ఇప్పటికైనా మిగిలిన 3 విడతల డి ఏ బకాయిలు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్సీ ఇస్తామని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామన్న హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి అనుబంధం) ఎస్.కె ఎం. బాష, సిఐటియు పట్టణ అధ్యక్షుడు జగదీష్, విద్యుత్ కార్మికులు వనూరప్ప,నాగరాజు,అనిల్,రాజు, బొగేశ్,బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి షటిల్ పోటీలకు పాంచజన్య విద్యార్థిని

## -అభినందించిన యాజమాన్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని పాంచజన్య ఉన్నత పాఠశాల విద్యార్థిని టి. సన్నిధి రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని టి. సన్నిధి ఈ నెల 18వ తేదీన అనంతపురం లో జరిగిన జిల్లాస్థాయి అండర్ -19 షటిల్ బ్యాట్మింటన్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సన్నిధి త్వరలో విశాఖపట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వ కారణమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి, పరిపాలన అధికారి భాస్కర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సదరం శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి న్యాయం చేయండి..!

**– జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. ఎస్. హరి ప్రసాద్ యాదవ్ వినతి**



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:
అంగవైకల్యానికి సంబంధించి సదరం క్యాంపునకు హాజరైన అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి న్యాయం చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్. హరిప్రసాద్ యాదవ్ గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు బుధవారం ఆయన దివ్యాంగులతో కలిసి ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ అంగవైకల్యానికి సంబంధించి సదరం శిబిరం కు హాజరయ్యే దివ్యాంగులకు కొందరు దళారులు మాయమాటలు చెప్పి సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ దృష్టికి తెచ్చారు. అలాంటి దళారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జయ వర్ధన్ రెడ్డి స్పందిస్తూ దళారుల మాయమాటలు నమ్మి మోసపోయిన బాధితులు తన దృష్టికి తెస్తే అలాంటి వారిపై తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కమిటీ సభ్యులు విజయ్, పవన్ కుమార్, శంకర్, భార్గేవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం 23, అక్టోబర్ 2025

# మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు

## - గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుధీకర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్టమల్లేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుండి కార్తీకమాసం ప్రారం భోత్సవ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు శివ, రుద్రా ల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతా భిషేకం, సహస్రనామార్చన, బిల్వార్చన, భస్మాభి షేకం, తదితర పూజా కైంకర్యాల అనంతరం మిట్టమల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం



లాగే కార్తీకమాసంలో నిర్వహించు పూజా కార్యక్రమాలను స్వామివారి ఆశీస్సులతో యధావిధిగా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్తీకమాసంలో మహిళలు పెద్ద సంఖ్య లో రావడం జరుగుతుందని, ఆలయానికి వచ్చు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు ఈ కార్తీక మాసంలో భక్తులు తెల్లవారుజామున ఆలయాలకు వచ్చి శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారన్నారు. నదులలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల వద్ద కార్తీక దీపాలు వెలిగించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్తీక మాసం నెలంతా భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది అన్నారు. ముఖ్యంగా సోమవారాలు పౌర్ణమి రోజులలో భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకుని స్వామివారికిఅభిషేకాలు శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు అన్నారు. ఆలయాల ముందు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగు తుందన్నారు. ఈ మాసంలో భక్తులు విశేష పూజలు నిర్వహించి మిట్టమల్లేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఆలయానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఆలయ ఈవో రమణ తెలిపారు.

# ముస్లింలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

## - ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాభూమి, పులివెందుల

ముస్లింలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పులివెందుల మండలం పరిధిలోని రాయాలాపురం నుండి కొత్త బస్టాండ్,నాలుగు రోడ్లు,పూల అంగళ్ల సర్కిల్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయంలో ముస్లింలు,అన్ని రాజకీయ పార్టీల ముస్లిం సంఘాల నాయకులు ఏవో కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ జాఫర్ వల్లి, రాష్ట్ర ముస్లిం హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న ముస్లింలకు రాజకీయాల్లో రిజర్వేషన్ లేదన్నారు.ముస్లిం రిజర్వేషన్ కొరకు సఛార్ రంగనాథన్ మిశ్రా కమిషన్ నివేదికను పాలకులు పట్టించుకోవడం లేదని, ముస్లింలకు రాజకీయంగా రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




పట్టించుకోవ డం లేదన్నారు. అలాగే పార్లమెంట్, రాజ్యసభ, శాసనసభ,శాసన మండలి లో ముస్లింలకు ప్రాధాన్యత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ముస్లింలకు స్థానిక సమస్యలు ఎన్నికల నుండి రాజ్యసభ పార్లమెంటు ఎన్నికల వరకు రిజర్వేషన్ అమలు చేసి సీట్లు కేటాయించాలన్నారు. సఛార్ రంగనాథన్ మిశ్రా కమిటీ ఇచ్చిన నివేదికలో ముస్లింల కుటుంబాలు దీనస్థితిలో ఉన్నాయని, విద్య



లేక ముస్లిం పిల్లలు బైకులు ఏసీలు ఇతర ఇతర వస్తువులు మెకానికల్ గా పనిచేస్తున్నారని సఛార్ రంగనాథ మిశ్రా కమిటీ నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ నివేదిక ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్ కల్పించలేకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ముస్లింలకువిద్య రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన ముస్లిం నాయకులు, డైరెక్టర్లు, చైర్మన్లు, పార్టీల ప్రతినిధులు ముస్లిం ఐక్యవేదిక నాయకులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ప్రారంభం - శివుని ఆశీర్వాదం కోసం భక్తుల దీపారాధన సందడి!

ప్రజా భూమి తొండూరు:

శివభక్తుల ఆరాధనతో ఇనగలూరులో ఆధ్యాత్మిక వాతావరణం శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్రమైన కార్తీక మాసం ఈ రోజు నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇనగలూరు గ్రామం శివభక్తులతో కిటకిటలాడుతోంది. గ్రామంలోని అనేక మంది భక్తులు శివ మాల ధరించి ఆధ్యాత్మిక నియమాలను



ఆచరిస్తున్నారు. ప్రతి రోజూ ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన ఈ మాసంలో, భక్తులు సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి, అనంతరం శివపార్వతులకు పూజలు అర్పిస్తున్నారు. దీపారాధనతో పాపాలు హరించి పుణ్యం పొందుతారనే విశ్వాసం కార్తీక మాసంలో దీపారాధన చేయడం అత్యంత పుణ్యప్రదమైనదిగా భావిస్తారు. భక్తులు సాయంత్రం వేళ శివాలయాలకు చేరుకొని దీపాలు వెలిగించి, శివునికి నమస్కరిస్తారు. ఇలా చేసినవారికి జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని, ఇహలోక, పరలోకాలలో శ్రేయస్సు లభిస్తుందని ప్రజల నమ్మకం.ఈ పుణ్య మాసం మొత్తం శివుని ఆరాధనలో గడిపే భక్తులు, తమ జీవితంలో శాంతి, సుఖసంపదలు రావాలని కోరుకుంటున్నారు.

# అసలే మలుపు - రోడ్డులో పెద్ద గుంత

## -వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని అంబక పల్లె రింగ్ రోడ్డు వైయస్సార్ సర్కిల్ సమీపంలో రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. ఈ గుంత ఆర్ అండ్ బి అధికారులు తవ్వారో, లేక పెద్ద వాహనాలు వెళ్లి గుంత ఏర్పడిం దో అర్థం కావడంలేదని వాహనదారులు అంటున్నారు. వర్షం పడినప్పుడు ఈ గుంత నిండా నీళ్లు ఉండడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డులో చూడకుండా వెళ్తే ఈ



గుంతలో పడే ప్రమాదం ఉందని వాహనదారులు అంటున్నారు. కొంతమంది వాహనదారులు రోడ్డులో వెళ్తూ ఆ గుంతలో పడి ఇక్కడ గుంత ఉంది అని తెలిపేందుకు గుంత వద్ద పెద్ద రాళ్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న గుంతలను పూడిపించాలని వాహనదారులు కోరుతున్నారు. లేదంటే వర్షాకాలంలో ఎంతోమంది ప్రమాదానికి గురి అయ్యే ప్రమాదం ఉందని వారు అంటున్నారు.

# అమ్మవారి శాలలో ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దీపావళి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు ధనలక్ష్మి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారిని నగదు, బంగారు, వెండి ఆభరణాలతో కలిపి కల్పవృక్ష సమేత శ్రీ ధనలక్ష్మి దేవిగా రూ.1,50,00,000/-లతో (ఒక కోటి యాభై లక్షలు) అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వాసవి మాతకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నివేదన, నక్షత్ర హారతి, మహా మంగళ హారతి,



మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు ధనలక్ష్మి పూజ,లక్ష్మీ అష్టోత్తరాలు, వాసవి అష్టోత్తరాలు,కుంకుమ పూజ, తదితర పూజలు నిర్వహించారు.తీర్థ ప్రసాదాలు అందజేశారు.మహిళలు పాటలు పాడుతూ అమ్మవారికి హారతులు పట్టారు. ఈ కార్యక్రమాలు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అధ్యక్షులు గోనుగుంట్ల హరికృష్ణ పర్యవేక్షణలో జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలు వినియోగించుకోవాలి

ప్రజాభూమి,పులివెందుల

పట్టణ ప్రజలు ఆధార్ సేవలు వినియోగించుకోవాలి అని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయో మెట్రిక్ అప్డేషన్,డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంప్స్ లు నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. నేటి నుంచి 30వ తేదీ వరకు ఆధార్ సేవలు



ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు నేడు నుంచి 27వ తేదీ వరకు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, అలాగే 28వ తేదీ నుంచి లయోలా డిగ్రీ కాలేజి,ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ లలో ఆధార్ నమోదు కేంద్రాలు నిర్వహించబడుతాయని,కావున సదరు ఆధార్ నమోదు కేంద్రాల లో ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థు లు వినియోగించు కోవాలని ఆయన తెలిపారు.

# శివమాల ధరించి నియమ, నిష్ఠలతో శివపార్వతులకు పూజలు చేయడం ఎంతో పుణ్యం

ప్రజాభూమి, పులివెందుల

శివుడికి ఎంతో ఇష్టమైన మాసం కార్తీకమాసం. బుధవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం కావడంతో పులివెందుల నియోజకవర్గం పరిధిలో పలు గ్రామాలలో శివ భక్తులు శివమాల ధరించారు. ఇందులో భాగంగా పులివెందుల ప



ట్టణ కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు శివమాల ధరించారు. ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టమైనదే కార్తీక మాసంలో దీపారాధన చేయడం ద్వారా సర్వపాపాలు హరించుకు పోతాయని ప్రజల నమ్మకం అనే పెద్దలు చెప్తారు. సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివపార్వతులకు పూజలు చేయడం. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుంది. తద్వారా శివ మల్ల ధరించిన భక్తుల బాధలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. అందుకే చాలామంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడంవల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని వారు విశ్వసిస్తారు.

# ఒంటిమిట్టలో పందుల బెడదపై గ్రామస్తుల ఆవేదన

## ఎస్.ఐ.కి వినతిపత్రం అందజేసిన గ్రామ ప్రజలు



ఒంటిమిట్ట, అక్టోబర్ 22:

ఒంటిమిట్ట మండలంలో పందుల సంచారం తీవ్రంగా పెరిగిపోయి ప్రజలకు నిత్య జీవితంలో ఇబ్బందులకు కారణమవుతోందని, తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బుధవారం రోజున ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు ప్రజల వివరాల ప్రకారం, పందులు ఊరిలో యథేచ్ఛగా సంచరిస్తుండటంతో అపరిశుభ్రత పెరిగిపోతోంది. వీటి వల్ల గ్రామంలో దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు వ్యాపిస్తున్నాయి. దీంతో ప్రజలు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యను పంచాయతీ కార్యాలయం పలు మార్లు మండల అభివృద్ధి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటికీ ఎలాంటి ప్రభావవంతమైన చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు. పంచాయతీ సెక్రటరీ సుధాకర్ పందుల పెంపకందారులకు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పందుల పెంపకాన్ని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డిని కలిసి, సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఎస్.ఐ. మాట్లాడుతూ, "ఈ విషయం మా దృష్టికి ఇదివరకే వచ్చింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత పందుల పెంపకందారులతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటాం. గ్రామ ప్రజలు ఇబ్బంది పడకుండా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సత్తార్, సయ్యద్ ఫయాజ్, మరియు మరికొంతమంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కన్నీళ్లను తుడవాలి, ప్రభుత్వమే ముందుకు రావాలి

ప్రజాభూమి తొండూరు

రైతుల గోడు,మద్దతు ధర లేక నష్టాల్లో కూరుకుపోతున్న రైతులు ఉల్లి పంటకు తగిన మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ,గంగనపల్లె గ్రామానికి చెందిన ,రైతు రామిరెడ్డి రఘునాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన



మాట్లాడుతూ, గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే సమయానికి సరైన ధరలు లభించకపోవడంతో రైతులు కష్టాల్లో కూరుకుపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే ఉల్లి పంటకు మద్దతు ధరను ప్రకటించి, ప్రత్యక్షంగా కొనుగోలు చేసి రైతులకు ఆర్థిక భరోసా ఇవ్వాలని రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. అరటి, చీనీ, బొప్పాయి, ఉల్లి వంటి పంటలకు సరైన ధరలు లేక రైతులు అల్లాడిపోతున్నారని ఆయన తెలిపారు. నష్టపోయిన ఉల్లి రైతుల కోసం ప్రభుత్వం హెక్టారుకు రూ.50,000 చొప్పున రైతుల ఖాతాల్లో తక్షణం జమ చేయాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజంపేటలో టీడీపీ ప్రజా దర్బార్

ప్రజా భూమి ఒంటిమిట్ట:

"సమస్య మీది –పరిష్కారం మాది" అనే నినాదంతో, రాజంపేటలో టీడీపీ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు నాయకత్వం వహించారు బుధవారం రోజున స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో అనేక మంది



స్థానికులు హాజరై, తమ సమస్యలను చమర్తి గారి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ సమస్యలపై వివరాలు తెలుసుకున్న చమర్తి, తక్షణ పరిష్కారం సాధ్యమైన వాటిపై సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించి తగిన చర్యలు తీసుకునేలా చేశారు. ఇంకా కొన్ని సమస్యల పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉంటుందని పేర్కొంటూ, వాటి పరిష్కారానికి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన ధ్యేయం. ప్రజా దర్బార్ వేదికగా ప్రజల అభ్యర్థనలపై సమగ్ర చర్యలు తీసుకుంటాం. ప్రజల అభివృద్ధే మా సంకల్పం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గా గుజ్జల ఈశ్వరయ్య ఎంపిక హర్షణీయం

## - ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి విజయభారతి

ప్రజాభూమి, వేంపల్లె

సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జల ఈశ్వరయ్య నియామకం పట్ల ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి విజయభారతి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి విజయభారతి మాట్లాడుతూ బాల్యం నుంచే ఎర్రజెండా చేతపట్టి విద్యార్థి, యువజన, రైతు ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన గుజ్జల ఈశ్వరయ్య కు పదవి వరించడం



పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పెండింగ్ స్కాలర్షిప్ ల పట్ల అనేక పోరాటాల చరిత్ర గుజ్జల ఈశ్వరయ్య దని ఆమె గుర్తు చేశారు. పేదల పక్షాన నిరంతరం పోరాడే గుజ్జల ఈశ్వరయ్య పులివెందుల వాసి కావడం కడప జిల్లాకే గర్వకారణమని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో కడప జిల్లా నుంచి హేమాహేమీలు నాయకులు ఉన్నా, మొట్టమొదటి సారి రాష్ట్ర కార్యదర్శి పదవి గుజ్జల ఈశ్వరయ్యకు దక్కడం ఆయన ఉద్యమ చరిత్రకు నిదర్శనమని పేర్కొన్నారు. పేద ప్రజల, పీడిత ప్రజల, రైతుల పక్షాన ఆయన పోరాటం చేయాలని భూమిరెడ్డి విజయభారతి ఆకాంక్షించారు.

# అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని రైతుల ఆవేదన

ప్రజాభూమి పోరుమామిళ్ల :

వై.యస్.ఆర్. కడప జిల్లా కలసపాడు మండలంలో మరియూ అత్యధికంగా తెల్లపాడు గ్రామ పంచాయతీలోని రైతులు, ఎడతెరిపి లేని వర్షాల వల్ల చేతికొచ్చిన పంట మొలకలు ఎత్తి నష్టపోయిన రైతుల ఆవేదన, ఉల్లి, మొక్కజొన్న, ఆముదాలు,పొగాకు



రైతులను తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వం దృష్టికి తీసుక వెల్లి నష్టపోయిన రైతులకు కనీస పెట్టిన పెట్టుబడులు ప్రభుత్వం, ప్రోత్సాహకం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం విశిష్టత పూజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడవ జిల్లా పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణవీధిలో వెలిసిన శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం నుండి కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా తెల్లవారుజాము నుండి ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి అభిషేకం అర్చనలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక అలంకారాలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక మాసం ఎంతో విశిష్టత కలిగిన మాసమని భక్తులు కార్తీక



మాసంలో తమ కోర్కెలు తీరుతాయని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 23, అక్టోబర్ 2025

# దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

### - ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, రాష్ట్ర ప్రతినిధులతో కలిసి ఆత్మీయ ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు రోజులపాటు దుబాయ్ పర్యటనలో భాగంగా సోమవారం దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోగా ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్, తిరుపతి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ గుడ్లూరు మయూర్, శ్రీకాళహస్తికి చెందిన ఉన్నం చైతన్య నాయుడు, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్ నేతృత్వంలోని ఎన్ఆర్ఐ వింగ్ సభ్యులు ఎయిర్‌పోర్ట్‌లో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు..ముఖ్యమంత్రి నాయుడు దుబాయ్ పర్యటనలో భాగంగా, నవంబర్ 14, 15 తేదీలలో విశాఖపట్నంలో జరగబోయే ఇండస్ట్రియల్ ప్రమోషన్ మీట్ కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. ఈ మీట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని వివరించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా డాక్టర్ గుడ్లూరు మయూర్ 40వ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. అనంతరం సీఎం తో పాటు మయూర్ రాష్ట్ర ప్రతినిధులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి నారా లోకేష్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఇండస్ట్రియల్ ప్రమోషన్ మీట్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.



# ఐఐఎస్ఈఆర్‌లో ఘనంగా 'స్వచ్ఛోత్సవ్

## -సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం 'స్వచ్ఛోత్సవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తిరుపతిలోని భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ ఐఐఎస్ఈఆర్ లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి స్వచ్ఛతే సేవ%-%2025 కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొనే స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణ సవాళ్లకు ఐఐఎస్ఈఆర్ విద్యార్థులు, శాస్త్రవేత్తలు వినూత్న పరిష్కారాలు కనుగొనాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న పట్టణీకరణ, మారుతున్న ప్రజా అలవాట్లతో దేశం ఎదుర్కొనే పారిశుధ్య, పర్యావరణ సమస్యల పరిష్కారమే మానవాళి మనుగడకు కీలకమని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ అభియాన్ 2014లో ప్రారంభించిన నాటినుంచి గ్రామాలలో, పట్టణాలలో స్వచ్ఛత పట్ల సమాజంలో పెరిగిన అవగాహన సానుకూల ఫలితాలనిస్తున్నదని రమేష్ చంద్ర వివరించారు. ఆరు లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన నుంచి బయటపడగా, దేశంలో 85 శాతానికి పైగా గృహాలలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందని, తద్వారా ఆరోగ్య, ఆర్థిక సూచికల్లో భారత్ పైకి చేరుతున్నదని తెలిపారు. దేశాన్ని 2047 కల్లా వికసిత భారత దేశంగా ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి ప్రతి పౌరుడు పరిశుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, 'పరిశుభ్రతే సేవ' అనే సందేశాన్ని ఇవ్వడమే స్వచ్ఛతా హి సేవ ముఖ్య ఉద్దేశమని రమేష్ చంద్ర తెలిపారు. భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హుస్సేన్ భుక్య మాట్లాడుతూ, కళాశాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్లాస్టిక్ రహిత కళాశాలగా మార్చడంలో ముందడుగు వేస్తున్నామని తెలిపారు.

డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కుమార్ హిమాన్ను శేఖర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కళాశాల ఆవరణలో మొక్కలు పెంచుతున్నామని అందులో భాగంగా అమ్మ పేరిట ఒక్క మొక్క అనే కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి మొక్కలు యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. స్వచ్ఛతే సేవ ఇతివృత్తంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అందరూ స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను మండల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి తొట్టంబేడు మండల ఎంపీపీ నిర్మల వాసుదేవ నాయుడు డిమాండ్**



ప్రజా భూమి ప్రతినిధి - తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజక వర్గంలో వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు తొట్టంబేడు మండలంలోని పలు పంచాయతీలో లోతట్టు ప్రాంతంలో ఉన్న గ్రామాలు, పంట పొలాల్లో వరినాట్లు, కొనతనేరి,ఇలకనూరు, పొయ్య, చియ్యవరం, చోడవరం, కొమ్మనగుంట, గురుకులపాలెం, పూడి, రౌతు సూరమాల, తదితర గ్రామాలలో వరి నాట్లు పూర్తిగా మునిగిపోయాయని భారీ వర్షాలకు మండలంలోని ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు కొన్ని గ్రామాలలో పూరిగుడిసెలు, పడిపోవడం, ఇళ్లల్లో స్లాబులు, నుంచి బొట్టులు బొట్టుగా, పడే దుస్థితి. ఎప్పుడు కూలిపోతాయని మండల ప్రజలు భయభ్రాంతులు వర్షాలకు, వర్షపు నీరు ఎటు పోలేక ఇళ్లల్లోకి నీరు వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారని లోతట్ట ప్రాంత ప్రజలు ఎక్కడికి పోలేక మండల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని చెరువులు, వాగులు, వంకలు, తెగిపోయాయని లోతట్ట ప్రాంత ప్రజలు భయభ్రాంతులతో బతుకుతున్నారని ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు మండల ఎంపీపీ ఉన్నం.నిర్మల వాసు దేవ నాయుడు, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను మండల ప్రజలను ఆయా పంచాయతీల నుంచి అధికారులు పర్యవేషించి బాధితులను ఆదుకుని వర్షాలకు లోతట్టు ప్రాంత ప్రజలకు ఆహార పొట్లాలను నిత్యవసర సరుకులు అందజేసి నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు...

## తుఫాను బాధితులను పరామర్శించిన వీఆర్వో



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

తొట్టంబేడు మండలంలో ఎల్ఐసి కాలనీ ఈదల గుంట గ్రామాలలో సిపిఐ పిలుపు మేరకు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి దినేష్ తుఫాను బాధ్యతలను పరామర్శించడం జరిగింది. సిపిఐ నాయకులు మించల.శివకుమార్ మండల కార్యదర్శి రుద్రపాకు శ్రీనివాసులు వీఆర్వోకి వివరించారు. నాయకులు మాట్లాడుతూ..గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రతి ఇంటికి తిరిగి వారి బాదసాధకాలు వివరించారు. కార్మికులు ఇండ్లులో పాసి పని చేసుకుంటున్నా వారికి పని లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారని తిన్నడానికి తిండి లేక అల్లాడుతున్నారని వారికి ప్రభుత్వం తుఫాను బాధ్యతలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీధి దీపాలు రోడ్లు పూర్తిగా లేవని వారికి సిమెంట్ రోడ్లు మురికి కాలువలు సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు. వీధులలో పారుతున్న మురుకు నీరు వల్ల ప్రజలు అంటూ రోగాల బారిన పడే పరిస్థితి దాపరించిందని తక్షణమే ప్రభుత్వం వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాసారపు.నరసింహారావు, పరశురామయ్య, సుబ్బమ్మ, ధనలక్ష్మి, కుసుమ, శివమ్మ, బాలాజీ, వసుంధర, అమరావతి, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

### - వేదాశీర్వచనంతో ఆలయ అధికారులు సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్. మానవేంద్రనాథ్ రాయ్ స్వామివారి దర్శనానికి విచ్చేశారు. ఆలయ అధికారులు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్‌ను సాదరంగా ఆహ్వానించి, వారికి అంతరాలయ దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఏ ఈ ఓ విద్యాసాగర్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓ రవి, అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీనివాస నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాం పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై చిన్న బలరామయ్య

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

అకాల భారీ వర్షాలు ఉన్నందున,మల్లాం పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిట్టమూరు ఎస్సై చిన్న బలరామయ్య అన్నారు. తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం నాయుడుపేట - మల్లాం తాకేటమ్మ ఆలయం లెవెల్ బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న వరద నీటి ఉధృతిని ఆయన పరిశీలించి పరివాహక ప్రాంతంలో, వాగులు, బ్రిడ్జిల రాకపోకలపై అప్రమత్తంగా ఉంటూ డైవర్షన్ ఏర్పాటును పక్కాగా నిర్వహించారూ. వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవరిని అనుమతించవద్దని ఆదేశించారు. జంట నగరాల్లో కురిసిన భారీ వర్షాలు, నీటిని విడుదల చేసినప్పుడు వరద ఉధృతంగా ఉంటుందని, ఎస్సై చిన్న బలరామయ్య పోలీస్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రవహిస్తున్న వరద నీటిలో వెళ్లకుండా చూడాలని, రోడ్డు దాటడం లాంటివి చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోకూడదని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, ఎక్కడ ఏం జరిగినా సమాచారం వెంటనే చేరేలా చూడాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు అక్షర కళాశాల విద్యార్థిని షాహినా

### - శ్రీ సత్య సాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

శ్రీ సత్య సాయి సేవా ఆర్గనైజేషన్ పుట్టపర్తి నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి తిరుపతి జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించిన నాగలాపురం అక్షర జూనియర్ కళాశాల విద్యార్థిని ఎస్.కె. షాహినా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది..జిల్లా స్థాయిలో తన సృజనాత్మకత, చక్కటి భాషా నైపుణ్యంతో ఆకట్టుకున్న షాహినాకు కళాశాల ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్, డైరెక్టర్ ఉదయ్ కుమార్, కరస్పాండెంట్ హరిబాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, షాహినా కృషి, క్రమశిక్షణ, సృజనాత్మక ఆలోచనలతో జిల్లా స్థాయిలో అగ్రస్థానం సాధించడం గర్వకారణం. రాష్ట్రస్థాయిలో కూడా ఆమె విజేతగా నిలుస్తుందనే నమ్మకం ఉందన్నారు కళాశాల వాతావరణం విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఎల్లప్పుడూ దోహదపడుతుందని, ఇలాంటి విజయాలు సంస్థ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్తాయని డైరెక్టర్ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలకు పోలీసు శాఖ విజ్ఞప్తి

### -సోషల్ మీడియాలో భయాందోళన కలిగించే ఫేక్ న్యూస్‌ను షేర్ చేయవద్దు -జిల్లా ఎస్పీ.యల్. సుబ్బరాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నేర విభాగం

తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే రెండు మూడు రోజులు మరింత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు భద్రతాపరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. పాడుబడిన భవనాలు, హోర్డింగ్ బోర్డులు, చెట్లు లేదా విద్యుత్ తీగల దగ్గర ఉండవద్దు. వాగులు, వంకలు, చెరువులు, నదులు మరియు లోతైన నీటి గుంటల వద్దకు వెళ్లవద్దు. అవసరంలేకుండా బయటకు రాకండి రోడ్ల పై నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నచోట ప్రయాణించవద్దు కాలువలు, వాగులు ప్రవహిస్తున్నప్పుడు ఎంత అత్యవసరం అయినా బైక్‌లు లేదా కార్లతో దాటకండి. రీల్స్ లేదా సెల్ఫీలు తీసుకోవద్దు. తల్లిదండ్రులు పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా జాగ్రత్తపడాలి. వర్షకాలంలో నీటి మట్టం అకస్మాత్తుగా పెరగవచ్చు. ఎక్కడైనా చెట్లు కూలిపోవడం, విద్యుత్ తీగలు తెగిపోవడం లేదా వాగులు పొంగిపోవడం వంటి ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కోసం 112 సేవను వినియోగించుకోవాలని ప్రజలు పోలీస్ వారి సూచనలను తప్పక పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు...

## తిరుచానూరులో రోడ్లు సముద్రాన్ని తలపిస్తున్నాయి

### వర్షాల ధాటికి జలమయమైన వీధులు

### ప్రజలుకు, యాత్రికులుకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుచానూరు పంచాయతీ పరిధిలో కురిసిన వర్షాల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయమయ్యాయి. ముఖ్యంగా పంచాయతీ



కార్యాలయం పరిసరాలు, ప్రధాన రహదారి దేవాలయా నికి వెళ్లే మార్గాలు మొత్తం వర్షపు నీటితో నిండిపోయి సముద్రాన్ని తలపిస్తున్నాయి. ప్రతి మూలలో నీరు నిలిచి ఉండటంతో ప్రజలు, యాత్రికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటోలు, బైకులు నీటిలో చిక్కుకొని ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. రహదారుల పై గుంతలు, బురదతో ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. స్థానికులు మాట్లాడుతూ..ప్రతి సారి వర్షం పడితే ఇదే పరిస్థితి. డ్రెయిన్‌లు సరిగా లేక నీరు రోడ్ల పైకి వస్తోంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు పరిస్థితిని పరిశీలించి నీటిని బయటకు పంపేందుకు తాత్కాలిక పంపులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు...

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్

గత కొన్ని రోజులుగా పడుతున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని తీవ్రమైన వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప బయట ప్రయాణాలు వాయిదా వేసుకోవడం సురక్షితమని శ్రీకాళహస్తి మండలం దొమ్మరపాలెం వద్ద గల వాగును అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్సై అరుణాచలం వీఆర్వో వెంకటరమణ తో కలిసి సందర్శించడం జరిగినది. వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో అ మార్గాన్ని మూసి వేస్తున్నట్టు వీఆర్వో తెలియుజేయుడం జరిగినది. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శంకర్, పురుషోత్తం, అరుణ్, చరణ్, సారధి, తదితరులు పాల్గొన్నారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
గురువారం 23, అక్టోబర్ 2025

# నారాయణలో ఏఐ - డ్రైవెన్ నెట్వర్క్ సెంటర్ ప్రారంభం





ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు టౌన్ నందు గల నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో జూనిపర్ నెట్వర్క్స్ ఆధ్వర్యంలో ఆధునిక జూనిపర్ ఏఐ డ్రైవెన్ నెట్వర్క్ సెంటర్ అఫ్ ఎక్సెన్స్ 22-10-2025 తేదీన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళైమణి, ఏజీఎం, బీఎస్ఎన్ఎల్, గూడూరు, లక్ష్మి ఏజీఎం, బీఎస్ఎన్ఎల్, నాయుడుపేట. అతిథులు డాక్టర్ బి.దత్తాత్రేయ శర్మ, డైరెక్టర్ ఎన్.ఇ.పి.సి, మరియు డాక్టర్ కె.వి.ఎస్.రెడ్డి డీన్ ప్లానింగ్ మరియు డెవలప్మెంట్ ఎన్.ఇ .పి.సి ప్రారంభోత్సవం నిర్వహించారు. కళైమణి, లక్ష్మి మాట్లాడుతూ..ఏఐ సాంకేతిక పరిజ్ఞానం నెట్వర్క్ రంగం లో పెద్ద మార్పు తీసుకువస్తోంది. ఈ నూతన నెట్వర్క్ ట్రైనింగ్ సౌకర్యం విద్యార్థుల అభ్యాసాన్ని మరింత సులభతరం చేస్తుంది అన్నారు. జూనిపర్ యొక్క మిస్ట్ ఏఐ ఆధారిత నెట్వర్క్ సాంకేతికత ద్వారా ఇన్స్టిట్యూషన్స్ క్యాంపస్ అంతటా వేగవంతమైన సురక్షితమైన మరియు నిరంతర నెట్వర్క్ కనెక్టివిటీని ఏలా అందించాలో నేర్పడమే లక్ష్యం. ఈ ఏఐ సాంకేతికత నెట్వర్క్ సమస్యలను స్వయంచాలకంగా గుర్తించి వెంటనే పరిష్కరించే సామర్థ్యం కలిగి ఉంది అని తెలియజేశారు. డీన్ డాక్టర్ కె.వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ..ఏఐ ఆధారిత నెట్వర్కింగ్ విద్యా సంస్థల్లో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ను మార్గం సుగమం చేస్తుంది. నారాయణ ఇంజినీరింగ్ కాలేజ్ ఈ సాంకేతికతను స్వీకరించడం గొప్ప ముందడుగు అని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ బి.దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ..ఇది మా క్యాంపస్ ను డిజిటల్ లెర్నింగ్లో ముందడుగు వేయిస్తుంది అన్నారు. సాఫ్ట్వేర్ సర్టిఫికేషన్ కోర్సులు రిక్రూటర్స్ కు నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని ధృవీకరించడానికి తోడ్పడుతాయని ఫ్రెషర్స్ ను ఉద్యోగాల నియామకాల కు దోహదపడుతుంది అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రవి ప్రసాద్ మాట్లాడుతూ జూనిపర్ ఏఐ - డ్రివెన్ నెట్వర్క్ ప్రారంభం మా విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, పాల్గొని కొత్త నెట్వర్క్ వ్యవస్థను పరిశీలించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెంపొందించడంలో ఒక ముఖ్య ఘట్టంగా నిలుస్తుందని అధ్యాపకులు ఈ.రమేష్ రెడ్డి తెలియజేశారు. ఏఓ కొండారెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు...

## నియోజకవర్గంలో వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలి
- లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్



ప్రతిభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిరుపతి గూడూరు పట్టణం నందు గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడినట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని దీని వలన మన ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఎక్కడైనా వర్షాల వలన ఇబ్బందులు కలిగిన స్థానిక నాయకులు అందుబాటులో ఉండి వారికి సహాయం అందించాలని అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు తక్షణం చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు...

## ఆంధ్రప్రదేశ్లో - తెలంగాణలో దూసుకుపోతున్న హెల్పింగ్ హ్యాండ్ సంస్థ

### చిలకూరు గ్రామంలో 20,000 ఆర్థిక సహాయం
### ఒక్కసారి పేదవాడికి మాట ఇస్తే వెనక్కి తీసుకోము
### హెల్పింగ్ హాండ్స్ డైరెక్టర్ - డాక్టర్ జానన్ బెనై
### పేదోడికి అండగా కేరాఫ్ అడ్రస్ గా మారిన హెల్పింగ్ హాండ్స్ సంస్థ
### ఎక్కడ పేదలు ఉన్న మేము సహాయం చేస్తాం అంటున్న
### హెల్పింగ్ హాండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ జోనన్ బెనై



ప్రజాభూమి ప్రతినిధి - చిలకూరు

తిరుపతి జిల్లా చిలకూరు మండలం చిలకూరు గ్రామంలో ఇటీవల బ్రెయిన్ ట్యూమర్స్ బాధపడతున్న సందీప్ కు తన ట్రీట్మెంట్ కొరకు 20,000 ఆర్థిక సహాయం చేసారు. ఆర్థికంగా ఇబ్బంది పడతుండగా మేమున్నాము అంటూ వారి కుటుంబానికి అండగా 20,000 నగదు హెల్పింగ్ హాండ్స్ టీం అందించారు. ఈ కార్యక్రమంలో వై.యం.సుమంత్, బి.రాజకుమార్ మరియు పాల్ పాల్గొన్నారు. ఈ విధంగా ప్రతి నెల కూడా వివిధ ప్రాంతాల్లో సహాయం చేస్తా మని హెల్పింగ్ హాండ్స్ టీం తెలిపారు. సహకరించిన వారి టీంకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్న తనంలోనే చాలా చక్కగా హెల్ప్ చేస్తున్నారని ప్రజలు హెల్పింగ్ హాండ్స్ టీమ్ ని హర్షించారు...

## తాండవాడలో ఉధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి వంక...!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండలంలో పలుచోట్ల వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. వీటిలో భాగంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు అప్రమత్తమయ్యారు. రెవెన్యూ పోలీస్ పంచాయతీ అధికారులు వాగులు వంకల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలు ఆ ప్రాంతాలకు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు. చంద్రగిరి మండలం బుచ్చినాయుడు పల్లి గ్రామంలో రెండు రోజులుగా కులుస్తున్న వర్షాలు కారణంగా వాగు పొంగి తొండవాడలో స్వర్ణముఖి వంక ఉధృతంగా ప్రవహిస్తున్నది. పనబాకం గ్రామంలో స్వర్ణముఖి వాగు వరదనీటితో రోడ్డుపైనే ప్రవహిస్తూ ఉంది. శానంబట్లపంచాయతీ కట్టుగోలు వంక ప్రవహిస్తుండడంతోఅధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో చంద్రగిరి పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా పోను ద్వారా తెలుసుకుంటున్నారు.బీడీ కాలనీ వెంకటంపేట రాయలపురం అరుణ కాలనీ వంటి ప్రాంతాలతో పాటు కొండకు దిగువన ఉన్న గోపులాపురం కాటికోన నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ ప్రాంతాల్లో వర్షపు నీటి ప్రభావం ఎంతవరకు ఉందో పట్టణములో ప్రజలు ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అన్న విషయాలనుఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా కూడా వివరాలు సేకరిస్తున్నారు.ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.

## అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న విస్తార వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బుచ్చినాయుడు కండ్రిగ - ఎస్ఐ హరి ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్పీ సుబ్బారాయుడు, ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, పర్యవేక్షణలో శ్రీకాళహస్తి సీఐ తిమ్మయ్య, ఆధ్వర్యంలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని మండలంలోని ఇతర శాఖలతో కలిసి మండలంలో పర్యవేక్షిస్తున్నామని.. వర్షం ఇదే స్థాయిలో పడితే ముంపుకు గురయ్యే గ్రామాలు జల దిగ్బంధనానికి గురయ్యే గ్రామాల లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తామని ప్రధాన రహదారుల పై వంతెనల వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు హాని కలవకుండా నిఘా పెట్టామని తెలుపుతూ..మరో వైపు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పూర్తిగా నిండిన చెరువులు వాగులు వంకలు గుంటల వద్ద స్నానాలకు చేపల వేటకు వెళ్లకూడదని అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు కూడా చేయరాదని వంతెనల వద్దన మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రమాదవ స్థాయిలో నీరు ప్రవహిస్తుంటే దాటి సాహసం చేయకూడదని మరి ముఖ్యంగా వృద్ధులు, వయో వృద్ధులు మహిళలు పిల్లలు, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ఆలత్తూరు పుత్తెరి కేటీ రోడ్డుకు జెసిబి సహాయంతో మరమ్మత్తులు చేయించారు...

## తలకోన ఏరువాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఎంపీడీవో మదన్ మోహన్ రాజు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన
### యర్రావారిపాలెం ఎస్ఐ బాలకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి - యర్రావారి పాలెం

తిరుపతి జిల్లా యర్రావారి పాలెం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో యర్రావారిపాలెం ఎంపీడీవో మదన్ మెహన్ రాజు, ఎస్ఐ బాలకృష్ణ ఉదృతంగా ప్రవహిస్తున్న తలకోన ఏరువాగును సందర్శించారు. వీరితో పాటు ఆయా శాఖ సిబ్బంది ఉన్నారు. ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని చూసి అక్కడ ఎవరు ఉదృతితగ్గే వరకు వెళ్ళకూడదని జాగ్రత్తగా ఉండాలని చూచనలు చేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా



వెంటనే అధికారులు స్పందించేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయడంతో సమీప గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. అధికారులతో పాటు కోటకాడదపల్లి పంచాయతీ సెక్రటరీ కృష్ణ కాంత్, టిడిపి మండల అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాధ, కో-క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ లు నిరంజన్, చిన్నపరెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు...

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### -గూడూరు డిఎస్పీ గీత కుమారి..!



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

ఉమ్మడి నెల్లూరు జిల్లా తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గూడూరు డిఎస్పి గీతా కుమారి తెలియజేశారు. వారు మాట్లాడుతూ..వచ్చే రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ భద్రతాపరమైన జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలి అని సూచించారు. పాడుబడిన భవనాలు, హోర్డింగ్ బోర్డులు, చెట్లు లేదా విద్యుత్ తీగల దగ్గర ఉండవద్దు. వాగులు, వంకలు, చెరువులు, నదులు మరియు లోతైన నీటి గుంటల వద్దకు వెళ్లవద్దు అని సూచించారు. అవసరం లేకుండా బయటకు రాకండి. రోడ్ల పై నీటి ప్రవాహం ఉన్నచోట ప్రయాణించవద్దు. వాగులు, కాలువలు దాటేటప్పుడు అత్యవసరం అయినా వాహనాలతో దాటవద్దు. రీల్స్ లేదా సెల్ఫీలు తీసుకోవద్దు. తల్లిదండ్రులు పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడ నీయకుండా జాగ్రత్త వహించాలి. నీటి మట్టం అకస్మాత్తుగా పెరగవచ్చు. చెట్లు కూలిపోవడం, విద్యుత్ తీగలు తెగిపోవడం లేదా వాగులు పొంగిపోవడం వంటి ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కోసం డైల్ 112 సేవను వినియోగించుకోండి. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మీ భద్రత, మీ కుటుంబ భద్రత కోసం పోలీసుల సూచనలు తప్పక పాటించండి అని గూడూరు డిఎస్పి గీత కుమారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు...

## ఉబ్బలమడుగు డ్యామ్ సందర్శించిన తహసీల్దార్ - శ్రీదేవి

### -ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలొ కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తహసీల్దార్ ఉబ్బలమడుగు డ్యామ్ను పలు లోతట్టు ప్రాంతాలని సందర్శించారు. ఆమెతో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. డ్యామ్ నీటి నిల్వ స్థితి, పరిసరాల పరిస్థితులను పరిశీలించిన తహసీల్దార్ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాభావ ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజల పక్షంలో ఉందని ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. ప్రజలు భయపడకుండా జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు...

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -పెళ్లకూరు ఎస్సై కె.నాగరాజు



ప్రజాభూమి ప్రతినిధి - పెళ్లకూరు

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కె.నాగరాజు మండల ప్రజలకు తగు సూచనలు తెలియచేసారు. వర్షపు నీరు ఉదృతంగా ప్రవహిస్తున్న రోడ్డు పై వాహనాలు నడపరారు. మండలంలోని రైతులు వర్షాలకు పొలాల్లోని పనులు వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోండి. భారీ వర్షం కారణంగా గ్రామంలో ఉన్న తడిసిన విద్యుత్ స్తంబాలు తాకరాదు. ఆరోగ్య భద్రతలో భాగంగా గర్భిణీలు సురక్షిత ప్రాంతంలో రక్షణ ఏర్పాటు చేసుకోండి. బడి బాట పడుతున్న విద్యార్థులను భారీ వర్షాల నేపథ్యంలో ఇంట్లోనే ఉండేటట్టు తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ఏమైనా విపత్కరమైన సమస్యలు ఉంటే వెంటనే ఈ నెంబర్ కు కాల్ చేయండి o91 9440796358 అని సూచనలు ఇచ్చారు...

## అభయ క్షేత్రంలో ఉన్నం చెంచు చరణ్ సాయి జన్మదిన వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలంలో ఉన్న అభయ క్షేత్రంలో ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం.వాసుదేవ నాయుడు తొట్టంబేడు మండల ఎంపీపీ ఉన్నం. నిర్మలమ్మ దంపతుల కుమారుడు ఉన్నం చరణ్ సాయి జన్మదిన సందర్భంగా బుధవారం అభయ క్షేత్రంలో జన్మదిన వేడుకలు జరుపుకొని వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. 200 మంది వికలాంగులకు అన్నదానం కార్యక్రమం చేపట్టి చరణ్ సాయి తల్లిదండ్రులు దగ్గరుండి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అభయ క్షేత్రం వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారి ఆశీస్సులతో అష్ట ఆయురోగ్యాలతో సంతోషంగా ఉండాలని చరణ్ సాయిని దీవించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు...

## గుడిమల్లం భక్తులకు విన్నపం

ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

వర్షాల కారణంగా శ్రీ పరుశురామస్వామి దేవస్థానం గుడిమల్లం గ్రామంలొ ఉన్నటువంటి ఆలయమునకు వెళ్ళుటకు ఆలయం దగ్గర మిట్ట మీద కండ్రిగ ఉన్నటువంటి వంతెన వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవర్తిస్తున్న ఆలయమునకు వెళ్ళుటకు దారి లేనందున భక్తులు సదర విషయమును గమనించి దేవస్థానం వారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఈవో రామచంద్ర మరియు మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు పాల్గొన్నారు.



## వాకాడు స్వర్ణముఖిలో ఉధృతంగా వరద ప్రవాహం



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు
తిరుపతి జిల్లా వాకాడులో ఉన్న స్వర్ణముఖి నదిలో బుధవారం మధ్యాహ్నం నాటికి వరద ప్రవాహం ఉధృతమైనది వరద ప్రవాహం పెరుగుతుండడంతో బ్యారేజీ 36 గెట్లలో ఆరు గేట్లు ఎత్తి దిగు భాగానికి వరద నీరును విడుదల చేసినట్లు స్వర్ణముఖి బ్యారేజీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రావు తెలిపారు. 7000 క్యూసిక్కుల జలాలు దిగు భాగానికి



విడుదల చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం నదిలో వరద ప్రవాహం ఉధృతంగా ఉంది 30 ఎంసిఎఫ్టి జలాలు నిల్వ ఉన్నాయి. స్వర్ణముఖి బ్యారేజ్ క్రింద ఉన్న 10 చెరు వుల్లో నాలుగు చెవులు పూర్తిగా నిండినాయి. మరో ఆరు చెరువులకి జలాలు పంపుతున్నట్లు ఏఇ తెలిపారు. నదిలో వరద ప్రవాహం ఉధృతమైతే మరిన్ని గేట్లు ఎత్తి దిగువ భాగానికి జలాలు విడుదల చేస్తామన్నారు. నదీ దిగు భాగాన ఉన్న నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు...

## భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరద ముంపు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది

### రేణిగుంటలో ముంపు గురైన ప్రాంతాలలో పర్యటించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట:
భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లా వ్యాప్తం



గా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి రేణిగుంటలో ముంపు గురైన పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నా కారణంగా వరద నీరు అధికంగా చేరుతున్న రేణిగుంట వసుంధర నగర్, నక్కల కాలనీ ప్రాంతాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. తుడా నుంచి కూడా అవసరమైన సహాయక చర్యలు అందిస్తామని హామీ ఇచ్చారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి -ఎంపీడీవో, ఎంఆర్ఓ



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలంలో బుధవారం వాకాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.సాయి ప్రసాద్, మండల రెవెన్యూ ఆఫీసర్ సయ్యద్ ఇక్బాల్, జమీన్ కొత్తపాళెం సచివాలయాన్ని సందర్శించారు.



జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు అధిక వర్షాలు తుఫాను దృష్ట్యా ఎంపీడీవో సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ప్రజలకి ఏమైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వెంటనే సహాయ సహకారాలు అందించాలి. అతి భారీ వర్షాల దృష్ట్యా వరదలు కారణంగా ఇల్లు లేని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎటువంటి పరిస్థితుల్లో కూడా ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలని నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వర్షం అనంతరం ఎదురయ్యే సమస్యల పై సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అధిక వర్షం తగ్గేవరకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య, వీఆర్వో సీనయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## భారీ వర్షాల కారణంగా గిరిజనులు ఆదుకోవాలి



ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్
గత నాలుగు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలు వల్ల శ్రీకాళహస్తి మండలంలోని ముళ్ళపూడి గిరిజనులను ఆదుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా గిరిజన కాలనీలో నీట మునిగిన కుటుంబాలను ఆదుకోవాలని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులతో టెలి కాన్ఫరెన్స్

- విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి
- లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చండి
- ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా మార్చండి అవసరమైతే ప్రైవేటు భవనాలను కూడా తీసుకోండి
- వాగు పరివాహ ప్రాంతాల్లోని దారులను డైవర్ట్ చేయండి
- వాగులు, వరదలు వచ్చే ప్రాంతాలను గుర్తించండి
- వర్షాలు నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టండి
- ఆహారం, నిత్యవసరాలు సరఫరా చేయండి

ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా సంభవించే విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సుధీర్ రెడ్డి ప్రభుత్వాధికారులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అందులోకి తరలించి సురక్షితంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా వాడుకోవాలని అవి సరిపోకపోతే ప్రైవేటు



భవనాలను కూడా తీసుకొని ప్రజలను సురక్షితంగా ఉంచాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహార ఏర్పాట్లు చేయటానికి కూడా సిద్ధంగా ఉండాలన్నారు. వాగు, నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న రోడ్లను ప్రజలు ఉపయోగించకుండా మరొక రోడ్డు మార్గానికి రవాణాను మళ్లించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా అవసరాలకు ప్రజలు బయటకు రాకుండా చూడాలన్నారు. ఈ భారీ వర్షాలను సమర్థవంతంగా ఎదుర్కొని ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు జరిగే ప్రమాదాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతం. లోతట్టు ప్రాంత ప్రజలకు ఆహారం నిత్యవసరాలు సరఫరా చేయాలని తెలిపారు...

## రాయలచెరువు -వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అధికారులు, టిడిపి నాయకులు







ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం.
నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో ఎడతెరపి లేకుండా గత నాలుగు రోజులుగా వర్షాలు కురవడంతో మండల స్థాయి అధికారులు వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) ఆదేశాల మేరకు రామచంద్రపురం మండలంలోని రాయలచెరువు, అనుపల్లి చెరువు, బాదూరు చెరువు లను అధికారులు మండల టిడిపి నాయకులు పరిశీలించారు. వర్షాలు కారణంగా మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షానికి గ్రామాలలో ఎలాంటి సమస్య ఏర్పడిన వెంటనే తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు కోరారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సచివాలయ సిబ్బంది, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎత్తి రాజులు మాట్లాడుతూ రాయలచెరువులో వర్షపునీటితో 30% మాత్రమే నిండిందని, మిగిలిన 40% ఉండాల్సి ఉందని ఈ వర్షానికి రాయల చెరువుకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు. అనుపల్లె చెరువు వర్షానికి పూర్తిస్థాయిలో నుండి మొరవ ద్వారా వర్షపు నీరు పెద్దేటి వంక ద్వారా ప్రవహించి రాయల చెరువుకు చేరుకుంటున్నాయి. మండలంలో రామచంద్రపురం - పూడి రోడ్డు మార్గంలో నెనూరు వద్ద ఉన్న నక్కల వాగు వంక రాయలచెరువు నుండి వచ్చే వరద నీటితో ఉధృతంగా ప్రవహించింది. దీంతో నక్కల వాగులు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న కంప చెట్లను ఎక్స్కవేటర్ ద్వారా మాజీ వైస్ ఎంపీపీ కే మధుసూదన్ రెడ్డి తొలగించి రహదారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ పరిశీలనలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సి జనార్దన్ చౌదరి, ఎన్ చిన్నబాబు, కే నరసింహారెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ యు మధుసూదన్ రావు, ఇరిగేషన్ ఏఈ ఎత్తిరాజులు, ఎస్సై భక్తవత్సలం, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది సి రాజశేఖర్, సి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

### -డాక్టర్ నెలవల విజయశ్రీ, స్థానిక శాసన సభ్యురాలు జన్మదినం సందర్భంగాజాబ్ మేళా







ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట:
సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించినది. ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, అందులో భాగంగానే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ మరియు సిడాప్ ఆధ్వర్యంలో డా.నెలవల విజయశ్రీ శాసనసభ్యులు, సూళ్లూరుపేట నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో, అధ్యక్షతన శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం, సూళ్లూరుపేట నందు ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. బుధవారం ముఖ్య అతిధులు సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా ఇక్కడ బుధవారం గత సంవత్సరము (22-10-2024 - 22-10-2025) ఈ సంవత్సరము నా జన్మదినం సందర్భంగా జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13000/- నుంచి 25000/- వరకు వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా గవర్నమెంట్ ఐటిఐ, తడ నందు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ కాని వారికి ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని కావున నియోజకవర్గంలో ఉండే యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా యువతి యువకులు ఉపాధి అవకాశాలు పొంది మీ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, యువతి యువకుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 22 కంపెనీలు పాల్గొన్నారు. కావున యువతి యువకులందరూ మీకు నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూ హాజరయ్యి ఉపాధి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తిరుపతి జిల్లా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం, మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాలో దాదాపు 1000 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కావున యువతీ యువకులు ఈ జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకి 22 బహుళ జాతీయ కంపెనీలు జాబ్ మేళాకు హాజరు అవ్వగా 507 మంది హాజరవుగా, 284 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అయ్యి, అలాగే 37 మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

## భారీ వర్షాలను నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి
- కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ - నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమరావతి నుంచి హోమ్ మంత్రి అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. జిల్లా కలెక్టరేట్ నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య డిఆర్ఓ నరసింహులు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ హెూం మంత్రికి వివరిస్తూ.. ఈశాన్య రుతుపవనాల ప్రభావం వలన జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి సూళ్లూరుపేట లో ఎక్కువ శాతం వర్షపాతం నమోదయిందని, తడ, వాకాడు, కోట తీర ప్రాంతంలో కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితిని తెలుసుకోవడం పాటు పునరావాస హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో భారీ వర్షం నేపథ్యంలో కంట్రోల్ రూమ్లుఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రేణిగుంటలో ఎక్కువ వర్షపాతం వలన అక్కడ కొన్ని కాలనీలోనీ లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని అన్నారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీరు కలుషితం లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ టెస్టింగ్ కూడా జరుపుతున్నామని తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ భారీ వర్షం కారణంగా జిల్లాల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్తు అంతరాయం లేకుండా సంబంధిత శాఖ వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. పీహెచ్సీ సెంటర్లో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలోని డ్యాములు నీటి నిల్వ స్థాయిని తెలుసుకుంటూ ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించాలన్నారు. రేపు కూడా వర్షాలు అధికంగా ఉండడం వలన జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలలో సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు వర్షపాత నమోదు వివరాలను, రిపోర్టులను తెలియజేసేలా ఉండాలని తెలిపారు.

# శెట్టిపల్లి భూములకు పట్టాలు జారీ చేయాలి

## రైతులకు, ప్లాట్స్ కొనుగోలుదారులకు సమన్యాయం - తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి బ్యూరో - తిరుపతి:
అనుకున్న సమయానికి శెట్టిపల్లి భూములు కొనుగోలుదారులకు, రైతులకు పట్టాలను పంపిన చేయడం జరుగుతుందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు వెల్లడించారు. శెట్టిపల్లి భూముల లేఔట్ ఏర్పాటు, పట్టాలు పంపిణీ తదితర అంశాలపై బుధవారం తుడా కార్యాలయంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అధ్యక్షతన తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, తుడా లోని అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే శెట్టిపల్లి భూముల ప్లాట్స్ కొనుగోలుదారులకు, రైతులకు పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. లేఅవుట్ ప్లానింగ్ మౌలిక వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి పట్టాలను సిద్ధం చేస్తున్నామని వివరించారు. వీలైనంత త్వరలో పట్టాలు పంపిణీకి సిద్ధం అవుతున్నామని, అపోహలు వీడి ప్లాట్స్ కొనుగోలుదారులు రైతులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న శెట్టిపల్లి భూముల పరిష్కారానికి చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, యువ నాయకులు మంత్రి లోకేష్ కి, ఎప్పటికీ రుణపడి ఉండాలని ప్రజలను కోరారు.

# స్వాతంత్ర సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## ఇన్సాఫ్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ షేక్.జమాలుల్లా

### గూడూరులో ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్
స్వాతంత్ర సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇన్సాఫ్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి షేక్ జమాలుల్లా అన్నారు. బుధవారం ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో పట్టణ మైనారిటీలతో కలిసి అష్ఫాఖుల్లా ఖాన్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరిగ్గా 125 ఏళ్ల క్రితం అమరవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ జన్మించారని మాతృభూమి స్వాతంత్ర్య సంగ్రామంలో చిన్న వయసులోనే ఉరికంబం ఎక్కిన అమరవీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ అన్నారు. మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకుల పై విప్లవ శంఖారావం పూరించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షాజహాన్‌పూర్ లోని సంపన్న జమీందారి కుటుంబంలో జన్మించారన్నారు. చిన్ననాటి నుండే తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకున్న అష్ఫాఖ్ ఉర్దూ కవిగా రూపొందారన్నారు. ఉన్నత పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తం చేశారన్నారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితులైన ఆయన హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు రాంప్రసాద్ బిస్మిల్ తో కలిసి విప్లవ సంఘానికి ఆయుధాల సమీకరణ కోసం 1925 ఆగష్టు 9న కాకోరి గ్రామం మీదుగా వెళ్ళే మెయిల్‌లో తరలిస్తున్న ప్రభుత్వ ఖజానాను కైవసం చేసుకునేందుకు రూపొందిన పథకాన్ని విజయవంతం చేయడంలో అష్ఫాఖ్ ప్రధాన పాత్రను నిర్వహించారన్నారు. ఆంగ్ల న్యాయ స్థానం అష్ఫాఖ్‌తో పాటు మరో ముగ్గురికి ఉరిశిక్షను 1927లో అమలు చేసిందన్నారు. మైనారిటీ నాయకులు ఎండి. ఇబ్రహీం




మాట్లాడుతూ..స్వాతంత్ర సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ ను యువత ఆదర్శంగా తీసుకుని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అవినీతిని ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి, కాంగ్రెస్ పార్టీ, ఏఐవైఎఫ్ నాయకులు జమాలుల్లా, గౌస్ బాషా, చల్లా.వెంకటేశ్వర్లు, ఎండి. ఇబ్రహీం, హిదాయతుల్లా, జమాల్ అహ్మద్, పర్వతాల శ్రీనివాసులు, ఇలియాజ్, జీలానీ, సాధిక్ నాయబ్ తదితరులు పాల్గొన్నారు...

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ప్రజలకు సహాయ పడుతున్న వరదయ్యపాలెం ఎస్ఐ మల్లికార్జున

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం:
అల్పపీడన ప్రభావంతో పడుతున్న విస్తార వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరదయ్యపాలెం ఎస్ఐ మల్లికార్జున విజ్ఞప్తి చేయడం జరిగినది. బుధవారం మండలంలోని ఇతర శాఖలతో కలిసి పర్యవేక్షిస్తు, సహాయ పడుతున్న వరదయ్యపాలెం ఎస్ఐ మల్లికార్జున. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు, పుత్తూరు డిఎస్పి పర్యవేక్షణలో, సత్యవేడు సీఐ మురళి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని, మండలం లోని ఇతర శాఖలతో కలిసి మండలంలో పర్య వేక్షిస్తున్నామని వర్షం ఇదే స్థాయిలో పడితే ముంపుకు గురయ్యే గ్రామాలు, జలదిగ్బంధనానికి గురయ్యే గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తామని, ప్రధాన రహదారుల





పై వంతెనల వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు హాని కలవకుండా నిఘా పెట్టామన్నారు. మరోవైపు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పూర్తిగా నిండిన చెరువులు, వాగులు, వంకలు, గుంటల వద్ద స్నానాలకు, చేపల వేటకు, వెళ్లకూడదని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు కూడా చేయరాదని, వంతె వంతెనల వద్దన వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రమాదవ స్థాయిలో నీరు ప్రవహిస్తుంటే దాటి సాహసం చేయకూడదని, మరి ముఖ్యంగా వృద్ధులువృద్ధులు, మహిళలు, పిల్లలు మహిళలు పిల్లలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏది ఏమైనా అధికారులు కూడా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సత్యవేడు నియోజకవర్గంలో పడుతున్న విస్తార వర్షాలకు మరింత అప్రమత్తమై ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రాంతాలు ఉన్న మండలాలైన వరదయ్యపాలెం, కె వి బి పురం మండలాలలో అధికారులు మరింత అప్రమత్తం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

# శ్రీ వైష్ణవ భక్తాగ్రేసులకు శ్రీవారి అప్పపడి

## -శ్రీవారు తమ భక్తులకు స్వయంగా పంపే ప్రసాదం




ప్రజాభూమిప్రతినిధి - తిరుమల
వేంకటేశ్వర స్వామివారి అనాదికాలప రంపరగా కొనసాగుతున్న వైష్ణవ సాంప్రదాయాల్లో ఒకటైన అప్పపడి నివేదన విశిష్టమైన ఆచారం. భక్తుల పట్ల తమ అపార కరుణను ప్రతిఫలింపజేస్తూ శ్రీవారు స్వయంగా తమ భక్తులకు ప్రసాదాన్ని పంపించే ఆచారంగా దీనిని భావిస్తారు. స్వామివారి సేవలో తరించిన శ్రీ వైష్ణవ భక్తాగ్రేసుల వర్ష తిరు నక్షత్రోత్స వాలను పవిత్ర దినాలుగా వ్యవహరించడం కద్దు. అందులో భాగంగా ఈ మాసంలో ఎంతోమంది శ్రీ వైష్ణవాచార్యుల తిరు నక్షత్రోత్సవాలు ఉన్నాయి. ఈ సందర్భంగా తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో అక్టోబర్ 24న తిరుమల నంబి శాత్తుమొర, అక్టోబర్ 27న మణవాళ మహామునుల శాత్తుమొర, అక్టోబర్ 30న వేదాంత దేశికుల శాత్తుమొర నిర్వహించనున్నారు.

**తిరుమల నంబి**

తిరుమల నంబి శ్రీవారి భక్తి పరంపరలో ప్రముఖ శ్రీవైష్ణవ ఆచార్యులు. 11వ శతాబ్దంలో జీవించిన ఆయన శ్రీ వేంకటేశ్వరునికి నిత్యసేవ చేయడమే జీవిత ధర్మంగా భావించిన మహాభక్తుడు. ఆకులతో నీటిని కొండపైకి తీసుకెళ్లి స్వామివారికి సేవ చేసిన సేవామూర్తి గా ఆయన ప్రసిద్ధి చెందారు.

**మణవాళ మహామునులు**

మణవాళ మహామునుల వారు 15వ శతాబ్దానికి చెందిన ప్రముఖ శ్రీవైష్ణవ ఆచార్యులు. రామానుజీయ విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రజల్లో విస్తరించి, గురుపరంపర పరిరక్షణలో అపూర్వ కృషి చేసి "శిష్య తిలకము" అనే బిరుదు పొందిన మహొన్నత ఆచార్యులు.

వేదాంత దేశికుల వారు 13-14వ శతాబ్దాలకు చెందిన మహానుభావ శ్రీవైష్ణవ ఆచార్యులు, తత్వవేత్తలు మరియు కవులు. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని రక్షించి, ప్రచారం చేసి, "కవి తార్కిక సింహం", "వేదాంతాచార్యులు" వంటి బిరుదులు పొందారు. సంస్కృతం మరియు తమిళంలో 120కు పైగా గ్రంథాలు రచించిన వీరు శ్రీరామానుజాచార్యుల ఉపదేశాలను ప్రపంచవ్యాప్తంగా స్థిరపరచిన మహామహులు. వీరి వర్ష తిరు నక్షత్రోత్సవాల సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి శ్రీగోవిందరాజస్వామి ఆలయానికి అప్పపడిని పంపడం సాంప్రదాయంగా వస్తోంది. తమ భక్తులకు స్వామివారు స్వయంగా ప్రసాదాలను పంపే ఆచారంగా దీనిని భావిస్తారు. ఈ పడిలో 51 అప్పాలు, పచ్చ కర్పూరం, గంధపు చెక్క ఉంచి తిరుమల అర్చకులు, జీయర్ స్వాములు, అర్చకుల సమక్షంలో శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పడిని పోటు పరిచారకులు ఆలయ నాలుగు మాడ వీధుల గుండా ఊరేగిస్తూ తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి చేర్చుతారు. ఆయా సన్నిధికి చెందిన ఆచార్య పురుషుల శిష్యుల ద్వారా పడిని ఊరేగింపుగా తీసుకువెళ్లి గోవిందరాజస్వామి ఆలయంలో వెలసివున్న ఆయా ఆచార్యుల సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

# కార్తీక మాస ఆరంభం సందర్భంగా శ్రీకాళహస్తీలో సాంస్కృతిక వేడుకలు

## - భక్తులను అలరించిన నృత్య పాటల ప్రదర్శనలు




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస ఆరంభం సందర్భంగా భక్తి భావపూరిత వాతావరణం నెలకొంది. ఈనెల 22వ తేదీ నుండి గాలిగోపురం ఎదురుగా గల సాంస్కృతిక కళావేదికపై దేవస్థానం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు, భక్తి గీతాల కచేరీలు నిర్వహించారు సాంప్రదాయ భక్తి నృత్యాలు, కీర్తనలు, సంగీత ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. వేడుకల సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి దంపతులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.ఆర్. కృష్ణారెడ్డి దంపతులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాంస్కృతిక ప్రదర్శనలను ఆస్వాదించారు. భక్తి నృత్యాలు, పాటలతో గాలిగోపురం పరిసరాలు ఆధ్యాత్మిక మాధుర్యంతో మార్మోగాయి.



# శ్రీ కపిలేశ్వరాలయంలో విశేషపూజ హెూమ మహెూత్సవాలు ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి
తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం గణపతి హెూమంతో విశేషపూజహెూమ మహెూత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్నారు. గణపతి హెూమం చేయడం వల్ల జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగుతాయని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూదితో విశేషంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం గణపతిపూజ, పుణ్యహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం,





అంకురార్పణ, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి హెూమం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. అక్టోబర్ 22, 23 తేదీలలో గణపతి స్వామి వారి హెూమం జరుగనుంది.

**అక్టోబర్ 24 - 26 వరకు శ్రీ సుబ్రమణ్యస్వామివారి హెూమం**

అక్టోబర్ 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్య స్వామివారి హెూమం మూడు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. అక్టోబర్ 27న దక్షిణమూర్తి హెూమం అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. అక్టోబర్ 28న శ్రీ నవగ్రహ హెూమం జరుగనున్నాయి. అక్టోబర్ 29న కాలభైరవ హెూమం జరుగనుంది. అక్టోబర్ 30 నుండి నవంబర్ 07వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహెూమం (చండీహెూమం), నవంబరు 08 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హెూమం(రుద్రహెూమం) నిర్వహించనున్నారు. నవంబరు 18న మహా శివరాత్రి, శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు రూ.500/- చెల్లించి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. నవంబర్ 19న ధర్మ శాస్త్ర హెూమం, నవంబర్ 20వ తేదీన శ్రీచండికేశ్వరస్వామివారి హెూమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. పవిత్రమైనకపిలతీర్థంలోని శ్రీకపిలేశ్వరస్వామివారి క్షేత్రంలో హెూమాల్లో పాల్గొనడం ఎంతోపుణ్య ఫలమని అర్చకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ కె. పి. చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాయుడుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్
జిల్లా పోలీసు వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంపొందించేందుకు భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ బుదువారం సాయంత్రం నాయుడుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా స్టేషన్లోని రిజిస్టర్లు, కేసు రికార్డులు, మాలానా రికార్డులు, సీసీటీవీ ఫుటేజీలు తదితర వివరాలను పరిశీలించారు. అలాగే పెండింగ్లో ఉన్న కేసుల స్థితి, దర్యాప్తు పురోగతిని స్టేషన్ అధికారుల నుండి తెలుసుకున్నారు. ఎస్పీ కేసుల విచారణలో వేగం, నాణ్యత రెండింటినీ సమన్వయంగా కొనసాగించాలని, ప్రతి కేసు దర్యాప్తు చట్టబద్ధమైన విధానంలో, సాక్ష్యాధారాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే, ప్రజల ఫిర్యాదులను సీరియస్గా తీసుకొని, చిన్న విషయాన్నీ నిర్లక్ష్యం చేయకుండా తక్షణ స్పందన ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి అధికారి కృషి చేయాలని తెలిపారు. అక్రమాలు, అవినీతి వంటి చర్యలకు ఏ మాత్రం తావు ఇవ్వకూడదని, ఎవరి నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో చట్టం, శాంతి భద్రత పరిరక్షణలో ఎల్లప్పుడూ ప్రజలతో సమన్వయం కొనసాగించాలని, "ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలం" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బరాయుడు స్టేషన్ ప్రాంగణం, లాకప్ గది, కంప్యూటర్ రూమ్, వాహన పార్కింగ్ స్థలం వంటి విభాగాలను కూడా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. తనిఖీ అనంతరం, ఎస్పీ స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధి నిర్వాహణలో క్రమశిక్షణ, నిబద్ధత ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డీస్పీ చెంచు బాబు ఇన్స్పెక్టర్ బాబి, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటలో..రోడ్డు పై గుంత.. కర్రే హెచ్చరిక.!

**కోట మండలం కోట-కొత్తచెరువు మార్గంలో లోతైన గుంత**
**పట్టింపు లేని ఆర్ అండ్ బీ అధికారులు.. ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు**
**నిధులు మంజూరైనా జాప్యమే.. ప్రజల ఆగ్రహం, ప్రయాణికుల విమర్శలు**
**రోడ్డు నిర్మించండి మహాప్రభో ప్రజలు, ప్రయాణికుల వేడుకోలు**



ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలంలోని కోట పట్టణం - కొక్కుపాడు మార్గంలో పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు పై గుంతపడింది. అత్యంత ప్రమాదకరంగా మారింది. గుంత పూడ్చివేతకు చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్నో ఏళ్లుగా ఈ మార్గం అధ్వాన్నంగా తయారయ్యింది. రోడ్డు నిర్మాణం మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ఐస్ ఫ్యాక్టరీ వద్ద పెద్ద గుంట ఏర్పడింది. వర్షాకాలం వస్తే ఈ దారిలో ప్రయాణం ప్రమాదకరమే. కోటలో ఎక్కడైనా భవనాలను కూల్చినప్పుడు ఆ శిథిలాలతో ఈ పెద్ద గుంటను పూడ్చి చదునుచేసి కాలం వెల్ల తీస్తూ వచ్చేవారు. మళ్ళీ వర్షాకాలం వస్తే షరా మామూలే! రోజూ ప్రమాదాలే. కనుపూరు ముత్యాలమ్మ తల్లి దేవస్థానానికి దూరపు ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ గుంతలు గమనించక అదుపు తప్పి గాయపడిన సందర్భాలు ఎన్నో కొక్కుపాడు, వంజివాక గ్రామాల మీదుగా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో మరో చోట లోతైన గుంత ఏర్పడింది. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలే ఓ కర్రకు గోతాం కట్టి గుంతలో పెట్టి వాహనాదారులకు ప్రమాద హెచ్చరికగా ఏర్పాటు చేశారు. రాత్రిళ్లు దగ్గరకు వచ్చేవరకు ఈ కర్రను గుర్తించే అవకాశం లేక ఎవరో ఒకరు రోజూ గాయపడుతూనే ఉన్నారు. కోటలోని దాదరాయిగుంట నుండి కొత్త చెరువు వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా అధికారులు జాప్యం చేస్తున్నారు. త్వరగా రోడ్డు నిర్మాణం మొదలుపెట్టాలని లేని పక్షంలో గుంతలను పూడ్చి తమ ప్రాణాలను కాపాడాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు...

## కార్మిక హక్కులను ఐక్య పోరాటాల ద్వారా కాపాకోగలం

### సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో దువ్వా శేషుబాబ్జి




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

సిఐటియు ఏలేశ్వరం మండలం జనరల్ బాడీ సమావేశం స్థానిక లారీ వర్కర్స్ కార్యాలయంలో సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలంటే ఐక్య పోరాటాలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వకపోగా పనిగంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం అన్యాయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు .వేతనాలు గత 15 నెలలుగా పెరగకుండా తటస్థంగా ఉన్నాయని కానీ ధరలు విపరీతంగా పెరిగాయని ఈ సందర్భంగా శేష బాబ్జి వ్యాఖ్యానించారు . ప్రజలకు కాలుష్యానికి హానికరమైన డేటా సెంటర్లను దేశంలో రాష్ట్రంలో ఆహ్వానించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.అక్టోబర్ 25,26 పెద్దాపురంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు .అనంతరం మండల కన్వీనింగ్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. కన్వీనర్‌గా కాకరపల్లి సునీత, కో.కన్వీనర్లుగా కె. ఆదినారాయణ, ఎన్.అమలావతి, ఎం.అంజి, కె.భవాని ,సత్యవేణి, పి.రాంబాబు, ఎస్. వరలక్ష్మి ,జయరాం ,విజయ కుమార్ రాజు ,గండేటి వేణుబాబు,పి సోమరాజు ఎన్నిక కావడం జరిగింది.

## ఏ దేశం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూక్ష్మ, చిన్న మధ్య తరహాలో పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) పై శిక్షణ శిభిరం ప్రారంభం...

### విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలి

### ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత







ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు పై 20 రోజుల శిక్షణ శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి తరం యువత కేవలం ఉద్యోగాలపై ఆదారపడకూడని, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని అందుకు తగిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ట్రెడ్జ్ ఐటి (ట్రిడ్జ్ ఐ టి ) మంగలిగిరి వారితో కళాశాల ఇనిస్టిట్యూసన్ ఇన్నొవేషన్ కౌన్సిల్ (ఐఐసి) సంయుక్తంగా శిక్షణ శిభిరాలను ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థులు ఈ శిక్షణ కాలాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాపార మెలికలు, ప్రభుత్వ సుబ్సిడీ, యంత్రాలు మరియు పరికరాలు కొనుగోలు చేయడానికి రుణాలు పొందడం, లోన్లు తక్కువ వడ్డీ రేట్లతో పొందే విధానం మొదలైన అంశాల గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ శిక్షణ కాలం లో 30 మంది విద్యార్థులు ఒక గ్రూప్ గా ఉంది శిక్షణ పొందుతారని ప్రతి 20 రోజులకు ఒక గ్రూప్ ఉంటుందని తెలియజేశారు. 2025 ఏప్రిల్ 1 నుండి, మైక్రో, స్మాల్ మరియు మీడియం సంస్థలకు సంబంధించి టర్నోవర్ పరిమితులు వరుసగా రూ. 10 కోట్లు, రూ. 100 కోట్లు మరియు రూ. 500 కోట్లుగా సవరించబడ్డాయని, వీటిని ఉపయోగించుకొనే విదంగా ఎదగాలని కోరారు. విద్యార్థులకు కావలసిన మెటీరియల్, నోట్ పుస్తకాలు మరియు పెన్నులు సరఫరా చేస్తారని తెలియజేస్తూ మెటీరియల్ని సభావేదికపై రిలీస్ చేశారు. ఈ కార్య క్రమానికి ఏలేశ్వరం మండల ఎంపిడిఓ రవికుమార్ వర్మ మరియు డిప్యూటీ ఎంపిడిఓ ఎంవిఆర్ఆర్ వర్మ అతిదులుగా హాజరై విద్యార్థులు చదువుతో పాటుగా ఆర్థికంగా ఏ విధంగా ఎదగలో , దేశాభివృద్ధిలో ఏ విధంగా పాత్ర పోషించాలో ఇప్పటి నించే శిక్షణ పొంది ఉన్నత మరియు ఆర్థిక స్థితి పొందాలని కోరారు. ఏదైనా పొందాలంటే క్రమ శిక్షణ మరియు శ్రమ అవసరమని తెలియజేశారు. సిఎచ్ గణపతి కాకినాడ జిల్లా జాయింట్ డైరెక్టర్ ఒఫ్ ఇండస్ట్రీస్ ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్య క్రమంలో ఇనిస్టిట్యూసన్ ఇన్నొవేషన్ కౌన్సిల్ (ఐఐసి) ప్రెసిడెంట్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ , వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు, ఎంఎస్ఎంఈ జిల్లా కొ ఆర్డినేటర్ వై శ్రీనుబాబు, నియోజక వర్గ కొ ఆర్డినేటర్ రాజేశ్ , కాకినాడ కొ ఆర్డినేటర్ ప్రసాద్ అధ్యాపకులు రామారావు , సురేశ్ , డా. మదీనా, డా. శివ ప్రసాద్, వీరభద్ర రావు , డా. బంగార్రాజు, పుష్ప,మేరీ రోజలీనా, సతీశ్ రాజేశ్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రత్తిపాడులో నవంబర్ 3 తేది న కోటి దీపోత్సవం,సహస్ర లింగార్చన.....పత్రి రమణ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



పవిత్ర కార్తీక మాసం లో నవంబర్ 3 అనగా సోమవారం ప్రత్తిపాడులో డిసిసిబి బ్యాంకుకి వెనక ఉన్న ఖాళీ స్థలంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆశీస్సులతో ప్రముఖ పురోహితులు తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణతో కోటి దీపోత్సవం,సహస్ర లింగార్చన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు గురుభవాని పత్రి రమణ మీడియాతో బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా పత్రి రమణ మీడియాతో మాట్లాడుతూ 1000 రూపాయల టికెట్ తీసుకుని ఈ మహా యజ్ఞంలో పాల్గొనే 500 మంది దంపతులకు మొత్తం పూజా సామాగ్రి అందిస్తామని,500 శివ లింగాలకు స్వయంగా అభిషేకం చేసే అవకాశంతో పాటు కోటి దీపాలను వెలిగించడంలో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.తెల్లవారుజామున 3 గంటల నుండే వివిధ రకాల ప్రత్యేక పూజలతో పాటు 24 రకాల ద్రవ్యాలతో పరమశివుడికి మహా కుంభాభిషేకం జరుగుతుందని,ఆసక్తి ఉన్న భక్తులు 9949874380, 9182547897 నెంబర్లకి ఫోన్ చేసి పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభకు,ఆమె అనుచరులకు,అయ్యప్ప స్వాములకు,గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కోటి దిపోత్సవం నిర్వహణ పనులను మాజీ ఎంపీటీసీ చిలకమర్తి వీరభద్రం,పోలిశెట్టి శ్రీను,గానాల గంగాధర్,రాయుడు దొరబాబు తదితరులతో కలిసి ఆయన పర్యవేక్షించారు.

# కల్తీ మద్యం పాపాత్ముడు జగనే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్

**కూటమి ప్రభుత్వం ప్రతిష్టకు భంగం కలిగేలా కుట్రలు**

**తాడేపల్లి ప్యాలెస్ లో కల్తీ మద్యం తయారీకి ప్రణాళికలు**

**జగన్ హయాంలో ఏరులైన పారిన కల్తీ మద్యం**

**త్వరలోనే కల్తీ మద్యం తయారీ వాస్తవాలు బయటపెడతాం : మంత్రి సవిత**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



కల్తీ మద్యం పాపాత్ముడు జగనే అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. అయిదేళ్ల జగన్ పాలనలో కల్తీ మద్యం ఏరులై పారిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ట మంటగలిపేలా తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా కల్తీ మద్యం తయారీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అయిదేళ్ల జగన్ పాలనలో జే బ్రాండ్ పేరుతో కల్తీ మద్యానికి అధికారిక ముద్ర విచ్చలవిడిగా అమ్మకాలు చేశారన్నారు. ఆ 5 ఏళ్లలో కల్తీ మద్యం తాగి 30 వేల మంది ప్రాణాలు కోల్పోగా, 30 లక్షల మంది అమాయకులు అనారోగ్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జంగారెడ్డి గూడెంలో కల్తీ నాటుసారా తాగి 27 మంది ప్రాణాలు కోల్పోతే కనీసం పోస్టు మార్టమైనా చేయకుండా, విచారణ జరపకుండా కేసు తప్పుదారి పట్టించారన్నారు. గతంలో విజయవాడలోని వైసీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బార్ లో కల్తీ మద్యం తాగి ఆరుగురు మృతిచెందడం వాస్తవం కాదా..? అని నిలదీశారు. 2014 ఎన్నికల సమయంలో సర్వేపల్లి, కావలి నియోజక వర్గాల వైసీపీ అభ్యర్థులు కాకాణి గోవర్దన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పంపిణీ చేసిన కల్తీ మద్యంతాగి ఎందరో అమాయకులు మరణించడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. జగన్ అయిదేళ్ల పాలనలో బ్రాండెడ్ మద్యం అమ్మకాలను నిలిపేసి, జే బ్రాండ్ పేరుతో కల్తీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయించి, పేదల రక్తమాంసాలు పీల్చిపిప్పి చేసి రూ.3,500 కోట్లు దోచుకున్నారన్నారు. దోచుకున్న డబ్బుతో ఆఫ్రికా దేశాల్లో కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్నారన్నారు. ఇదే విషయం కామెరూన్ లో అక్కడి మంత్రి చెప్పడం వాస్తవం కాదా... రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ ను సీజ్ చేయడం నిజం కాదా..? అని ప్రశ్నించారు.

తాడేపల్లి ప్యాలెస్ లో కుట్రలు

కూటమి ప్రభుత్వం ప్రతిష్టకు భంగం కలిగేలా తాడేపల్లి ప్యాలెస్ లో కల్తీ మద్యం తయారీ ప్రణాళికలు రచిస్తున్నారని మంత్రి సవిత విమర్శించారు. నకిలీ మద్యం తయారీకి జోగి రమేష్, ఏ-1 జనార్ధన రావు జగన్ ఇంటిలోనే ప్రణాళికలు రచించారన్నారు. రాష్ట్రంలో అలజడి, అశాంతిని సృష్టించడానికి కుట్రలు పన్నుతున్నారని వైసీపీ నాయకులపై మంత్రి సవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. అయిదేళ్ల జగన్ పాలనలో కల్తీ మద్యం అక్రమాలు బయటకొస్తుండడంతో, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు.

కల్తీ మద్యంపై ఉక్కుపాదం

రాష్ట్రంలో కల్తీ మద్యం తయారీ, అమ్మకాలపై సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని మంత్రి సవిత వెల్లడించారు. జగన్ హయాంలో మూడు లక్షలకు పైగా బెల్ట్ షాపులుంటే, ప్రస్తుతం వాటిని పూర్తిగా మూయించామని తెలిపారు. బెల్ట్ షాపు తెరిస్తే రూ.5 లక్షల ఫైన్ వేస్తున్నామన్నారు. మొలకల చెరువు మద్యం తయారీ ఘటనపై ఇప్పటికే అయిదుగురు ఐపీఎస్ లతో సిట్ ఏర్పాటు చేశామని, త్వరలోనే వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామని మంత్రి సవిత వెల్లడించారు. కల్తీ మద్యం ఆరోపణలు రాగానే, వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన జయచంద్రారెడ్డిని, కట్టా సురేంద్రనాయుడిని సీఎం చంద్రబాబు పార్టీ నుంచి సస్పెండ్ చేశారన్నారు. ఇదీ తమ పార్టీకి, ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. కల్తీ మద్యంలో నిందితులుగా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఇతర వైసీపీ నాయకులను పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని మంత్రి ప్రశ్నించారు. జగన్ కు, తాడేపల్లి ప్యాలెస్ కు కల్తీ మద్యం పాత్ర ఉండబట్టే, వారిని వెనుకేసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని అడ్డుకట్టవేయడానికి సురక్షా యాప్ రూపొందిస్తున్నామన్నారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, చిత్తూరులో నూతన మద్యం పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మద్యం నాణ్యతను పరీక్షించడానికి 13 రకాల ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఈఎన్ఏ) పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. దేశ, విదేశాలకు బ్రాండ్ మద్యాన్ని అందుబాటులో ఉంచామన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# అమరావతిలో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంధాలయం

**విరాళం ప్రకటించిన దుబాయ్ సంస్థ శోభా గ్రూప్ ఛైర్మన్ పీఎన్సీ మీనన్**

**ఏపీలో రియాల్టి రంగంలో పెట్టుబడుల అవకాశాలు**

**టౌన్ షిప్ లు, లగ్జరీ హెూటళ్ల నిర్మాణ రంగంలో పెట్టుబడులు పెట్టండి**

**దుబాయ్ ప్రముఖ రియాల్టీ సంస్థ శోభా గ్రూప్ ఛైర్మన్ తో సీఎం చంద్రబాబు**




**దుబాయ్ :** దుబాయ్ లోని ప్రముఖ సంస్థ శోభా రియాల్టి అమరావతిలో ప్రపంచ స్థాయి గ్రంధాలయం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. రూ.100 కోట్ల విరాళంతో వరల్డ్ క్లాస్ లైబ్రరీని నిర్మించనుంది. ఏపీలో పెట్టుబడి అవకాశాలు వివరించేందుకు దుబాయ్ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుతో ఆ దేశంలోని శోభా రియాల్టి ఫౌండర్ ఛైర్మన్ పీఎన్సీ మీనన్ తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో లైబ్రరీ ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చించారు. శోభా రియాల్టి సంస్థ అమరావతిలో ప్రపంచ స్థాయి స్టేట్ లైబ్రరీ నిర్మించేందుకు ముందుకు రావటంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గ్రంథాలయం నిర్మాణానికి ఇంత పెద్ద మొత్తంలో విరాళం ప్రకటించటంపై ధన్యవాదాలు తెలియచేశారు. అమరావతిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా నిర్మిస్తున్నామని సీఎం ఆయనకు వివరించారు. రాజధాని నిర్మాణంలో శోభా రియాల్టి సంస్థ కూడా భాగస్వామి కావాలని ఆహ్వానించారు. ఏపీకి వచ్చి రాజధాని నిర్మాణాన్ని పరిశీలించాలని కోరారు. దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయిలో నగరాలు నిర్మితం అవుతున్నాయని వాటితో సమానంగా మౌలిక సదుపాయాలతో అమరావతిని నిర్మిస్తున్నట్టు సీఎం వివరించారు. గ్రీన్ ఎనర్జీకి రాష్ట్రాన్ని చిరునామాగా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు శోభా గ్రూప్ ప్రతినిధులకు చంద్రబాబు వివరించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు అవుతోందని చంద్రబాబు చెప్పారు. ఇక తిరుపతి, విశాఖ వంటి నగరాల్లో రానున్న రోజుల్లో అనేక మార్పులు రానున్నాయని... మౌలిక సదుపాయాలపై భారీగా ఖర్చు చేస్తున్నట్టు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లో రియల్ ఎస్టేట్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు.

**పోర్టులున్నాయి... కారిడార్లు వస్తున్నాయి**

రాష్ట్రంలో రియాల్టి రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ క్రమంలో అమరావతి, విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాల్లో కూడా బిజినెస్ ఐటీ పార్కులు, మాల్స్, హెూటళ్లు, కన్వెన్షన్ సెంటర్లతో పాటు ఉన్నతశ్రేణి వర్గాలకు హౌసింగ్ ప్రాజెక్టులను చేపట్టేందుకు అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో నిర్మితం అవుతున్న పారిశ్రామిక కారిడార్లు, పోర్టులకు అనుసంధానంగా ఇండస్ట్రియల్ టౌన్ షిప్, హౌసింగ్ ప్రాజెక్టులకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి శోభా రియాల్టీ ఛైర్మన్ పీఎన్సీ మీనన్ కు తెలిపారు. ఈ సందర్భంగా శోభా గ్రూప్ సంస్థ చేస్తున్న ఛారిటీని సీఎం అభినందించారు. తమ ఆదాయంలో 50 శాతాన్ని ఛారిటీగా ఖర్చు పెట్టడాన్ని ప్రస్తావిస్తూ తాము ఏపీలో పీ4 విధానాన్ని అవలంభిస్తూ అమలు చేస్తున్న జీరో పావర్టీ మిషన్ అంశాలను వివరించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి అంశాలపై ఇరువురూ చర్చించుకున్నారు. ప్రస్తుతం తమ సంస్థ దుబాయ్ తో పాటు ఓమన్, బహ్రెయిన్, ఖతార్, బ్రూనై దేశాల్లో ప్రాజెక్టులు నిర్వహిస్తోందని శోభా గ్రూప్ ఛైర్మన్ మీనన్ ముఖ్యమంత్రికి వివరించారు. భారత్ లోని 14 రాష్ట్రాల్లోని 27 నగరాల్లో శోభా రియాల్టీ ప్రాజెక్టులు చేస్తోందని.. ప్రత్యేకించి బెంగుళూరు, గుర్గాంవ్, చెన్నై, కేరళలోని హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టామని సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం దుబాయ్ ప్రభుత్వంలో సీనియర్ సలహాదారు హెూదా పనిచేస్తున్న మీనన్ ఆ దేశం నుంచి కూడా పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని కోరారు. వచ్చే నెల నవంబర్14, 15వ తేదీల్లో విశాఖలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తున్నామని...ఆ సదస్సుకు రావాలని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు.

## కార్తీకమాస మహెూత్సవాల సందర్భంగా పోలీసువారి నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు...

### ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు అన్నవరం ఎస్ఐ శ్రీహరిబాబు

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ వారి సూచనల మేరకు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పెద్దాపురం డి శ్రీహరి రాజు ఆదేశాలతో ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు అన్నవరం ఎస్సైలు రానున్న కార్తీక మాసం మహెూత్సవాల సందర్భంగా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే భక్తుల రద్దీ దృశ్య ఒక అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. షాపు యజమానులకు లాడ్జిల ఓనర్లకు ఆటో డ్రైవర్లకు ఈ క్రింది సూచనలు చేసారు. షాపుల వాళ్లు రోడ్డు పైకి ఉన్న ఆక్రమణలను వెనక్కి తీసుకొని ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించకుండా ఉండాలని వచ్చే భక్తులు పట్ల మర్యాదగా మెలగాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతిపాడు సిఐ సూర్య అప్పారావు తెలిపారు.లాడ్జిలో ఓనర్లు వచ్చే భక్తులు యొక్క వివరాలు పూర్తిగా సేకరించాలని వారి యొక్క పూర్తి వివరాలు రిజిస్టర్లో పొందుపరచాలని మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా సస్పెన్షన్ వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా వంటివి ఉన్న యెడల అనుమానితులు ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. ఆటో వారికి అధిక వేగంగా ఆటోలు నడపవద్దని అన్నవరం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు పట్ల మర్యాదగా మెలగాలని అధిక రేట్లు వసూలు చేయరాదని హెచ్చరించారు. రద్దీ రోజులలో ట్రాఫిక్ ఆంక్షలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రతిపాడు సిఐ బి సూర్య అప్పారావు ఈ సందర్భంగా హెచ్చరించారు.



## రైతులకు శిక్షణ సాంకేతిక అవగాహన ప్రదర్శన క్షేత్రాలు చైతన్య యాత్రలు నిర్వహించే బాధ్యత ఆత్మ కమిటీలదే

**ప్రత్తిపాడు తుని నియోజకవర్గాల ఆత్మ కమిటీ పాలక సభ్యుల ప్రమాణ స్వీకారనికి మాజీ మంత్రి యనమల ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల**



ప్రజా భూమి శంఖవరం

శంఖవరం మండలం అన్నవరం హరిహర రిసార్ట్స్‌లో తుని జోన్ ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన కొత్త పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. శంకవరం,రౌతులపూడి మండలాల కూటమి సభ్యులు ఈ ఆత్మ కమిటీలో భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. ప్రత్తిపాడు ,తుని నియోజకవర్గాల ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యులు ఒకే కుటుంబంగా భావించి, రైతుల అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.రైతుల సమస్యలను తెలుసుకుని, వారికి సాంకేతిక అవగాహన, శిక్షణ, ప్రదర్శన క్షేత్రాలు, చైతన్య యాత్రలు నిర్వహించడం వంటి కార్యక్రమాల ద్వారా సహాయం చేయాల్సిన బాధ్యత ఆత్మ కమిటీలపై ఉందని ఆమె పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, పంటల ఎంపిక, మార్కెటింగ్ వంటి అంశాలపై రైతులకు సమయానుకూల సమాచారం అందించడం అత్యంత కీలకమని ఆమె సూచించారు.ఉత్తమ రైతులను గుర్తించి ప్రోత్సహించాలి, వారి విజయాలను ఇతరులకు ఆదర్శంగా చూపించాలన్నారు. ఆత్మ కమిటీ వ్యవసాయ రంగం మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని ఆమె ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), ఎన్‌డిఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వసతి గృహాలలో పిల్లల సంరక్షణ పై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిదిరాజమహేంద్రవరం :

జిల్లా వసతి గృహాలలో ఉండే పిల్లల విషయంలో అన్ని వసతి గృహాల వార్డెన్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదు అనిజిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహాల నుండి పిల్లలను పంపేముందు, పిల్లల సంరక్షణలో భద్రతను గరిష్టంగా నిబంధిస్తూ, బంధువుల వివరాలు, తగిన ఆధారాలు ముందుగా నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే వారితో పంపవలసినది అని స్పష్టం



చేశారు.ఇటీవల నగరంలో చోటు చేసుకున్న సంఘటన నేపథ్యంలో, హాస్టల్ వార్డెన్‌కు షో కాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘటనపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్తో సమగ్ర విచారణ చేపట్టడం జరుగుతోందని కూడా వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తులో, వసతి గృహాల్లో నిర్లక్ష్యం గమనించబడక పోయినప్పటికీ, ఆడపిల్లలు, వసతి గృహాల్లో ఉండే పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్, ఈ హెచ్చరికల ద్వారా, వసతి గృహాల వార్డెన్లు పూర్తి అప్రమత్తత, జాగ్రత్త మరియు బాధ్యతా దృక్పథంతో విధులు నిర్వహించాలి అని ఆదేశించారు. ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు స్పష్టంగా అర్థం అయ్యే విధంగా, పిల్లల భద్రతను మరింత బలపరచడం అని తెలిపారు.

## ప్రభుత్వానికి మంచి చేయడంపై పూర్తి ధ్యాస

### ఎమ్మెల్యే బ్రెడ్ ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమిప్రతినిధి – ఏలూరు**

అంకితభావంతో పనిచేసే ప్రభుత్వానికి మంచిచేయడంపైనే పూర్తి ధ్యాస ఉంటుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. వారినుండి వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వరచర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలనేదే తమ అభిమతమని పేర్కొన్నారు. ఇదేక్రమంలో ప్రజాసమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 2025-26 ఖరీఫ్ కు సంబంధించి ధాన్యం కొనుగోలులో

## ఏలూరు జిల్లాను మొదటిస్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషిచేద్దాం

- ధాన్యం కొనుగోలుకు 4 లక్షలు 50 వేలు మెట్రిక్ టన్నులు జిల్లా టార్గెట్‌కు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చెయ్యాలి
- జిల్లాలో 233 రైతుసేవా కేంద్రాలలో రైతులకు అందుబాటులో గోనే సంచులు, టార్పాయిన్లు సిద్ధంగా ఉంచాలి
- రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ : కలెక్టర్ కె.వెట్రిసెల్వి




**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్లో గల డిసియంయస్ ఫంక్షన్ హాల్లో బుధవారం జిల్లా పౌర సరఫరాలు శాఖా అధ్యర్యంలో "ఖరీఫ్ 2025- 26 ధాన్యం కొనుగోలుపై సంబంధిత సిబ్బందికి అవగాహన సదస్సు మరియు సాంకేతిక శిక్షణ" కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముందుగా పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా 2025-26 ఖరీఫ్ కు సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను, టెక్నికల్ అంశాలను టెక్నికల్ బృందం సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఇక్కడ ఉన్నవారు అంతా గత ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అనుభవం ఉన్నవారేనని, కొంతమంది క్రొత్త వారు ఎవరైనా ఉన్నను పూర్తి అవగాహన పొందాలని అన్నారు. మరల వారికి ప్రత్యేకంగా శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 1 లక్ష మెట్రిక్ టన్నులు టార్గెట్ అదనమని, ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని, ప్రతి రైతు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధరపొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదనంగా సిబ్బందిని, మౌలిక సదుపాయాలు, టెక్నికల్ పరికరాలను అదనంగా సమకూర్చుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చిన్నచిన్న పొరపాట్లను ముందుగానే సవరించుకుని ముందుకు సాగాలన్నారు. ధాన్యం కొనుగోలుకు 700 మంది సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి రైతుసేవా కేంద్రంల్లో గోనె సంచులు, టార్పాన్లు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా తమ ధాన్యాన్ని సిద్ధం చేసుకునేలా రైతులకు సూచించాలని అన్నారు. రైతుసేవా కేంద్రం నుంచి జారీ చేసిన కూపన్లు ఆధారంగా మాత్రమే ధాన్యం సేకరణ జరుగుతుందని, ధాన్యం విక్రయించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లర్లను సంప్రదించవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ, ఖరీఫ్ 2025-26 కు సంబంధించి గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. జిల్లా స్థాయితో పాటు నియోజకవర్గ, మండల స్థాయిలో కూడా సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు మండలస్థాయి అధికారులను సంప్రదించి తక్షణ పరిష్కారం చూపాలన్నారు. ఖరీఫ్ సీజన్ 2025-26 రైతులకు కనీస మద్దతు ధర ఒక క్వింటాలు సాధరణ రకం రూ 2,369/- , గ్రేడ్ ఏ రకం రూ 2389/- అందించి నేరుగా రైతులు బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగు తుందని, పూర్తి సమాచారాన్ని రైతులకు తెలియజెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి, సివిల్ సప్లై జిల్లా మేనేజరు పి.శివరామమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, జిల్లా డియస్ వో ఇ.బి.విలియమ్స్, డిసివో ఆరిమిల్లి శ్రీనివాసు, జిల్లా ట్రాన్సుపోర్టు అధికారి యస్.బి.శేఖరు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయశాఖ అధికారులు, కోపరేటివ్ అధికార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రైతుసేవా కేంద్రాలు ఇంచార్జిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రైతుసేవా కేంద్రాలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం : నియోజకవర్గ అధ్యక్షురాలు అంగడాల సీతారావమ్మ



**ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు**

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసిస్తూ కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ,దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం తమ వంతు పాత్ర పోషిస్తుందని వైఎస్ఆర్సిపి దెందులూరు నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు అంగడాల సీతారావమ్మ అన్నారు . బుధవారం మేదినరావు పాలెం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలని పూర్వపు ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ,వైయస్ జగన్మోహన్‌రెడ్డి దేశమంత గర్వించేలా ఆదర్శవంతంగా విద్య, వైద్య రంగాల్లో నూతన సంస్కరణలు అమలు చేశారన్నారు. అందుకు భిన్నంగా సమాజంలో పేద, బడుగు, ముస్లిం మైనారిటీ దళిత గిరిజన వర్గాల ప్రజలందరికీ ఉచిత విద్య వైద్యం దూరం చేసే విధంగా కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటం దుర్మార్గమన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించటం రాష్ట్ర ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. కోటి సంతకాల కార్య క్రమానికి తమ వంతు బాధ్య తగా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం దెందులూరు నియో జకవర్గంలో నాలుగు మండలాల్లో అన్ని గ్రామాల్లో చురుకైన పాత్ర పోషిస్తుంది అన్నారు. అతి త్వరలోనే మహిళా విభాగం సంతకాల సేకరణ కార్యక్ర మం పూర్తిచేసి మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బ య్యచౌదరి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు కేసరి సరితారెడ్డికి అందజేయడం జరుగుతుందన్నారు. మేదిన రావుపాలెం ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. అతి త్వరలోనే రాష్ట్ర ప్రజల నుంచి వ్యతిరేకత వివిధరూపాల్లో వ్యక్తం కావడం ఖాయం అన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజల మేలు కోరాలే తప్ప వాళ్ల కి అన్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటే వాటి ఫలితాలను అనుభవించక తప్పదన్నారు.

## నకిలీ మద్యం అంటే గత వైసీపీ ప్రభుత్వమే

### ఎం ఎల్ ఎ రోషన్ కుమార్




**ప్రజాభూమి ప్రతినిధి – చింతలపూడి**

నకిలీ మద్యం అంటే రాష్ట్ర ప్రజలకు గుర్తుకు వచ్చేది గత వైకాపా ప్రభుత్వం అని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్ ఆరోపించారు. మద్యంపై వైసీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలపై బుధవారం ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకువచ్చినట్లు,ఈ యాప్ ద్వారా మద్యం అసలా,నకిలీ అనేది మద్యం కొనుగోలు దారులు అప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు అని అన్నారు. గత ప్రభుత్వం హయంలో నకిలీ మద్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ముప్పై వేల మంది చనిపోయారు అని,జంగారెడ్డిగూడెం లో ఇరవై ఒక్క మంది చనిపోయిన సంగతి ప్రజలు మరవ లేదని అన్నారూ. వైసీపీ ప్రభుత్వంలో మద్యాన్ని జె బ్రాండ్ పేరుతో ఏరులై పారించిందని, దానిని లీగలైజ్ చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ప్రారంభించిందని ,.గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం, ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి అయ్యేదని రోషన్ అన్నారు.కేవలం మద్యంపై జగన్ ప్రభుత్వం మూడు వేల ఐదు వందల కోట్ల రూపాయలు దోచుకుందని, సొంత బ్రాండ్లనే లీగల్ చేశారని, ట్రాన్స్‌పోర్ట్ కూడా సొంత వాళ్లకు ఇచ్చారని, ఇల్లీగల్ నేర సామ్రాజ్యం ఏర్పాటు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నకిలీ పై ఉక్కుపాదం మోపారు అని,అందులో భాగంగానే ఎక్సైజ్ సురక్ష యాప్ అని అన్నారు.మద్యం బాటిల్ మీద క్యూఆర్ కోడ్ స్కానింగ్ ఉంటుందని, దానిపై స్కానింగ్ చేస్తే, మద్యం బాటిల్ ఎక్కడ తయారైంది పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయి అని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాటూరి వెంకటరామయ్య, గుత్త వెంకటేశ్వరరావు,ఇసుక శీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని కారు ఢీకొని ఒకరి మృతి

**సూర్యప్రతినిధి – కడియం**

తూర్పుగోదావరిజిల్లా కడియం మండలం కడియపులంక (బుర్రిలంక) గోకుల్ నర్సరీ సమీపంలో 216ఏ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు హైవేపెట్రోలింగ్ అధికారులు తెలిపారు. గాజువాక అగనంపూడికి చెందిన దాసరి కిరణ్ కుమార్ (26) విజయవాడ నుండి విశాఖపట్నం కారులో వెళుతూ బుధవారం ఉదయం కడియపులంక వద్ద ఆగి ఉన్న లారీని అదుపుతప్పి కారుతో ఢీ కొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెంది నట్లు వారు వెల్లడించారు. హైవే సేఫ్టీ అధికారులు క్రేన్ సహాయంతో లారీ నుండి కారును వేరు చేసి మృతదేహాన్ని బయటకు తీశారు. దీనిపై కడియం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అంకితభావంతోనే గుర్తింపు



**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**

అంకితభావంతో పనిచేస్తే ఏ రంగంలోనైనా గుర్తింపు వస్తుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అనైడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్(అపూస్మా) నాయకులు అన్నారు .బుధవారం దెందులూరు యు పి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల టీచర్గా పని చేస్తున్న ముత్యాల వెంకటేశ్వరమ్మ ,డి పాల్ స్కూల్లో పనిచేస్తున్న కాకర్ల భద్రాద్రిలకు జిల్లాస్థాయి బెస్ట్ టీచర్ అవార్డులను అసోసియేషన్ అందించింది. అనంతరం ఇరువురిని అసోసియేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. సెయింట్ మేరీస్ యుపి స్కూల్ ఉపాధ్యాయులు కే జ్యోతి, లక్ష్మణరావు ,నమిత ఉన్నారు.

## కార్తీక మాసం ప్రారంభం.. నదుల్లో భక్తులు పుణ్యస్నానాలు

**ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

శివ కేశవుకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం ఈరోజు బుధవారం నుంచి ప్రారంభం మయింది, విశిష్టమైన కార్తీక మాసంలో రెండు పూటలా దీపారాధన చేయడం ద్వారా సర్వ పాపాలు హరించుకుపోతాయని ప్రజల నమ్మకం సూర్యోదయానికి ముందే పుణ్యస్నానం చేసి శివకేశవ పూజలు చేసిన వారికి విశిష్టమైన పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. హిందూ సాంప్రదాయంలో కార్తీకమాసం అత్యంత పవిత్రమైన కాలంగా పరిగణించబడుతుంది. ఈ మాసంనేడు ప్రారంభమవుతోంది. "న కార్తీక నమో మాసః, న దేవం కేశవాత్పరం! న చ వేద సమం శాస్త్రం, న తీర్థం గంగాయాస్తమమ్!!"లి అని స్కంద పురాణం లో పేర్కొనబడింది. అంటే కార్తీక మాసానికి సమానమైన నెల లేదు, కేశవుడికి సమానమైన దేవుడు లేదు, వేదాలకు సమానమైన శాస్త్రం లేదు, గంగకు సమానమైన తీర్థం లేదు అని అర్థం. ఈ మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికరమైన కాలంగా ఉండటంతో, భక్తులు శివాలయాలు, విష్ణు ఆలయాలను దర్శించడానికి, దీపాలు వెలిగించడానికి, వ్రతాలు ఆచరించడానికి ముందుంటారు. కార్తీక మాసం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే సమయం. ఈ కాలంలో శివుడు, కేశవుడు ఇద్దరినీ పూజించడం ద్వారా జన్మజన్మాంతర పాపాలు నశిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు తెల్లవారుజామున నదీ స్నానం చేయడం, దీపారాధన, రుద్రాభిషేకం, తులసి పూజ, విష్ణు సహస్రనామ పారాయణం వంటి ఆచారాలను పాటిస్తారు. ముఖ్యంగా కార్తీక దీపం వెలిగించడం అత్యంత పుణ్యప్రదమని పండితులు సూచిస్తున్నారు. ఈ నెలలో



ఉపవాసం, ధ్యానం, భజనల ద్వారా ఆత్మశుద్ధి సాధించవచ్చని విశ్వాసం ఉంది.కార్తీక మాసంలో పూజలు, దానాలు, ఉపవాసాలు చేయడం ద్వారా భక్తుడికి అఖండ పుణ్యం లభిస్తుంది. ఈ నెలలో గంగా స్నానం, అన్నదానం, వస్త్రదానం, గోదానం వంటివి శివకేశవుల కృపను పొందడానికి మార్గంగా పరిగణించబడ తాయి. ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి, తులసి కోట వద్ద దీపారాధన చేయడం భక్తి శ్రద్ధకు సూచిక. ఈ పవిత్ర మాసంలో ప్రతి భక్తుడు తన ఆత్మను దేవుని సన్నిధిలో లయపరచుకునే అవకాశం కలుగుతుంది. అందుకే కార్తీకం భక్తి, శాంతి, పుణ్యానికి ప్రతీకగా నిలిచే ఆధ్యాత్మిక యాత్రగా భావించబడుతోంది.

## దెందులూరు నర్సింగ్ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**

బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని మంగరాణి మాట్లాడుతూ సిపిఆర్ అంటే కార్డియో పల్మోనరీ రిససిటేషన్ అని విద్యార్థులకు తెలియజేసింది. సిపిఆర్ అనగా వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోనీ స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఈ అత్యవసర ప్రక్రియ ఉపయోగపడుతుంది. ఈ చర్య ద్వారా గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చును. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గుండెపోటు వచ్చిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలో ఎలాంటి పద్ధతిలో చేయాలో డమ్మిపై చక్కటి ప్రయోగ రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. గుండెపై నొక్కడం (ఒత్తిడి చేయటం) వంటి చర్యలతో వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చని తెలియజేశారు. మరియు చిన్నపిల్లలకు ఏ విధంగా సిపిఆర్ చేయాలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం అయ్యేవరకు గిరిజనులకు అండగా ఉంటాం : సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ

**ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయిగూడెం**

గిరిజనుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిపిఐ పార్టీ వారికి అండగా నిలబడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. పోడు భూములకు పట్టాలు, వలస గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం మండలం కోట రామచంద్రపురం, ఐటిడిఎ వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కారం దారయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారని,అటవీ హక్కుల చట్టం వచ్చి నేటికి 19 సంవత్సరాలైనా గిరిజనులకు పట్టాలు ఇవ్వడంలో పాలకులు మీన మేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. గిరిజనుల సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇస్తామని పాలకులు ఇస్తున్న హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని ఎన్నికల ముందు రాజకీయ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు త్యాగధనులని నినాదాలు పాలకుల ప్రకటనలకే పరిమితమయ్యాయని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉండి వైఖరి ప్రదర్శిస్తున్నాయని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించాలని గతంలో డిజైన్ చేసి ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టు ఎత్తును 41.15 కుదించి నిర్వాసితులకు నష్టపరిహారాన్ని తగ్గించాలని కేంద్రం దుష్టపన్నాగం పన్నుతుందని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు ఎత్తు 45.72మీటర్లకు నిర్మాణం చేసి, మొత్తం నిర్వాసిత కుటుంబాలకు న్యాయమైన పరిహారం చెల్లించే వరకు ఎర్రజెండా అండగా ఉంటుంద న్నారు.




కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో దశాబ్దాల క్రితం వలస వచ్చిన గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈ కారణంగా వలస గిరిజనులు అనేక సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉభయ రాష్ట్రాలకు అనుబంధంగా ఉన్న పెదవాగు ప్రాజెక్టు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు సమ న్వయంతో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్య రాలు, పార్టీ ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కి నేని వనజ మాట్లాడుతూ పోడు భూము లకు పట్టాలు పంపిణీ చేయాలని అనేక దఫాలుగా వినతి పత్రాలు అందించామని అధికారులు మాత్రం పెడ చెవిని పెట్టారని విమర్శించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం చెల్లించలేదని, పునరావాస కాలనీలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వన సంరక్షణ సమితిలోని సభ్యులకు వ్యక్తిగత సాగుకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు చలసాని వెంకట రామారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము,కొన్నే లక్ష్మయ్య,జేవి రమణరాజు మాట్లాడారు. అనంతరం ఐటీడీఏ పీవోకు పోడు భూముల, కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీపీఓ రాములు నాయక్ మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ మునీర్,సిపిఐ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి చోడెం దుర్గ,కామవరపు కోట మండలకన్వీనర్ టీవీఎస్‌రాజు, కొయ్యలగూడెం కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరాకుల బాబురావు, సహాయకార్యదర్శులు గొలిమే బాల యేసు, మడిమి కామయ్య, సిపిఐ నాయకులు బేతికిషోర్, ఉయికే చంద్రం, కొప్పుల నాగరాజు, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం హెూటల్స్‌పై దుష్ప్రచారాన్ని ఖండించిన చాంబర్ ఆఫ్ కామర్స్



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

అమలాపురం పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం వర ప్రసాద్ ఆద్వర్యంలో అమలాపురం కోకస్ లాడ్జి లో బుధవారం మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం వర ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల ఒక యువకుడు బిర్యానీ తిని మృతి చెందాడని ఒక అవాస్తవమైన వార్త సోషల్ మీడియాలోని వైరల్ అయిందని, బిర్యానీలో వచ్చింది మండ్ర కప్ప , తేలు, వంటివి కాదని వీడియో కూడా నిజమైనది అని ఎవరు ధ్రువీకరించలేదని, అవాస్తవం అని ఆయన అన్నారు. అతను బిర్యానీ తిని మృతి చెందలేదని, బ్లెడ్ క్లాట్ అవడం వలన హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెంద డం జరిగిందని మృతుడి తండ్రి , బంధువులు కూడా తెలిపారని, అలాగే వైద్యులు కూడా గత మూడు నెలలుగా అతని ప్రైవేట్ హాస్పటల్‌లో వైద్యం చేయించుకుంటున్నాడని,అతను అనారోగ్య సమస్యలతో హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడని,ధ్రువీకరించారు అన్నారు.సోషల్ మీడియాలో ఏదైనా వార్త వస్తే అది నిజమా, కాదా అని నిర్ధారించుకుని షేర్ చేయాలని అన్నారు.ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులను కూడా ఎటువంటి కంప్లైంట్లు రాలేదని ధృవీకరించారు, ఈ ఘటనపై హెూటల్ ప్రతినిధులుమాట్లాడుతూ అవాస్తవాలు షేర్ చేయడం వలన హెూటల్ వ్యాపారులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి తండ్రి గంగాధర్ తన కుమారుడు అనారోగ్యం కారణం వల్లనే చనిపోయాడని, తల్లిదండ్రులు చెప్తుంది నిజమని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దని, తన కుమారుని మృతిని వ్యక్తిగత కారణాలతో ప్రచారం చేయవద్దని, ఇలాంటి వార్తలని వైరల్ చేయటం సరికాదన్నారు. దీనిని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున వ్యాపారస్తులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు కొమ్మూరి వెంకటాచలప్రసాద్, చాంబర్ సలహాదారులు నల్లా పవన్ కుమార్, హెూటల్స్ అసోసియేషన్ సెక్రటరీ కోకా రాంబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణు మూర్తి (విష్ణు శ్రీ రెస్టారెంట్), గారపాటి వంశీ,(జీకే రెస్టారెంట్) బాలూ (గణపతి రెస్టారెంట్ ), సురేష్ నాయుడు (హ్యాపీ రెస్టారెంట్), నాయుడు (గ్రీన్ పార్క్) చిక్కం గణేష్ (బొండం బాబాయ్ హెూటల్ ), హరిబాబు (తారా రెస్టారెంట్) మరియు వ్యాపార ప్రముఖులు పాల్గొన్నారు.

# 35 రోజులకు వాడపల్లి వెంకన్న ఆదాయం కోటి 87 లక్షల 33,000





**ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట**

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రధాన విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి 1,41,69,487/- రూపాయలు ఆదాయంగా లభించింది. అన్న ప్రసాద హుండీల నుంచి 45,63,842/- రూపాయలు ఆదాయంగా లభించింది . 35 రోజులకు గాను 1,87,33,329 కోటి ఎనభై ఏడు లక్షల, ముప్పై మూడు వేల, మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. నగదుతో పాటు 47గ్రాముల బంగారం, 1 కేజీ 240 గ్రాముల వెండి కానుకలుగా లభించినట్లు తెలిపారు. మొత్తం 6 దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ నోట్లు సైతం లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ అధికారిగా డి.సురేశ్ బాబు అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి (ఎఫ్ఎసి) శ్రీ మందేశ్వరస్వామి వారి దేవస్థానం మందపల్లి, జె.రామలింగేశ్వర రావు తనఖీ దారు రాజమండ్రి పివివిఎస్ కామేశ్వరరావు ఈవో గ్రేడ్ –2 దేవాలయం పలివెల, అర్చక స్వాములు, వేద పండితులు, గ్రామస్తులు, పత్రిక ప్రతినిధులు, పోలీసులు, శ్రీవారి సేవకులు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ లక్ష్మీ పోలవరం, కెనరా బ్యాంక్ రావులపాలెం, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కాలనీల నిర్మాణానికి మొత్తం 7812. 05 ఎకరాల భూమి అవసరం...

**జిల్లాలో ఇంతవరకు 2799. 60 ఎకరాల భూమిని గుర్తించామని, వీటిలో 1734. 63 ఎకరాల భూమికి భూసేకరణ దశలో ఉందన్న... కలెక్టర్ వెట్రి సెల్వి.**



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పునరావాస కార్యక్రమాలకుగాను ఏలూరు జిల్లాలో 2799. 60 ఎకరాల భూమిని గుర్తించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ కు తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పునరావాస కార్యక్రమాల ప్రగతి పై సంబంధిత జిల్లా కలెక్టర్లతో సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు అందించిన నిర్వాసితులకు పునరావాస ప్యాకేజి పరిహారంతో పాటు పనులు వేగవంతం చేయాలనీ, భూమికి భూమి, పునరావాస ప్యాకేజి, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ సాయి ప్రసాద్ సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పునరావాస ప్యాకేజి లో భాగంగా అవసరమైన భూమి కి భూమి, పునరావాస కాలనీల నిర్మాణానికి మొత్తం 7812. 05 ఎకరాల భూమి అవసరం కాగా, ఏలూరు జిల్లాలో ఇంతవరకు 2799.60 ఎకరాల భూమిని గుర్తించామని, వీటిలో 1734.63 ఎకరాల భూమికి భూసేకరణ దశలో ఉందన్నారు. జిల్లాలో పునరావాస కాలనీల నిర్మాణ పనులు, కాలనీలలో మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పెషల్ సిఎస్ సాయి ప్రసాద్ కు తెలియజేసారు. జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, భూసేకరణ ప్రత్యేక కలెక్టర్, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, ఆర్డీఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్తపేటలో అన్న క్యాంటీన్ ప్రారంభం

## 5 రూపాయలకే అన్నార్తుల ఆకలిను తీర్చే అన్న క్యాంటీన్లు




**ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట**

కొత్తపేట – ఐదు రూపాయలకే ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్ కొత్తపేటలో త్వరలో ప్రారంభం కాబోతోంది, ఇది అన్నార్తులకు ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్న క్యాంటీన్‌లను ప్రధాన పట్టణ కేంద్రాలలో ప్రారంభించారు. నియోజవర్గాల వారీగా అంచలంచలుగా విస్తరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఆనాడు తెలియజేశారు. అన్న క్యాంటీన్ అవసరాన్ని గుర్తించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొరవ తీసుకుని కొత్తపేటలో ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. స్థల సేకరణ చేపట్టి నిధులు మంజూరుకు కృషి చేశారు. దాని ఫలితంగా కొత్తపేటలో త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభం కాబోతోంది. ఇటీవల ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్న క్యాంటీన్ పనులను పరిశీలించారు. పనులు వేగవం తంగా పూర్తి చేసి అందుబాటులో తీసుకు రావాల్సిందిగా కాంట్రాక్టర్ కు ఆదేశాలిచ్చారు. కొత్తపేటలో ముఖ్య కూడలిలో అన్న క్యాంటీన్ నిర్మించడం వలన విశేష ఆదరణ కలుగుతుం దని పేర్కొనవచ్చు.ఇటు ప్రభుత్వ ఆసుపత్రికి సబ్ రిజిస్టర్ ఆఫీస్‌కు పూర్వపు ఎమ్మార్వో ఆఫీ స్ దగ్గరగా రైతు బజార్ పక్కన బస్టాండ్ సెంటర్ వద్ద అన్న క్యాంటీన్ నిర్మిస్తున్నారు. అందరికీ అందుబాటులో నిర్మించడం అన్నార్తులకు ఎంతో ప్రయోజనకరం కానుంది. చుట్టుపక్కల ప్రాంతాల నుండి వివిధ పనులపై మండల కేంద్రం కొత్తపేట వచ్చే ప్రజలకు భోజన సమయంలో ఆకలి తీర్చే అక్షయ పాత్రగా నిలుస్తుందని హర్షిస్తూ మంచి స్థలాన్ని ఎన్నుకుని అన్న క్యాంటీన్ నిర్మిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ను, కూటమి ప్రభుత్వాన్ని కొత్తపేట నియోజకవర్గ ప్రజానీకం ప్రసంశిస్తున్నారు. అన్ని పనులు పూర్తిచేసి త్వరలో ఈ అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే సత్యానందరావు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నారు.

# ఏపీకి వాయుగుండం ముప్పు.. రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు

## ప్రజల అప్రమత్తంగా ఉండాలి ... అధికారులు ఆదేశాలు జారీ



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

ఏపీ తీరానికి తీవ్ర వాయుగండం ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలపడుతోంది. తీవ్ర వాయుగుండంగా మారిన తర్వాత దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరానికి సమీపిస్తుందని ఐఎండీ అంచనా వేసింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండం మరింత విస్తరిస్తే తుఫాన్గా కూడా రూపాంతరం చెందే చాన్స్ కనిపిస్తోంది. మరోవైపు ఈనెల 26న అండమాన్ దగ్గర మరో అల్పపీడనం పుట్టేందుకు అనుకూలమైన వాతావారణం ఉంది. వీటి ప్రభావంతో దక్షిణ కోస్తాలో వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలో మోస్తరు వానలు పడనున్నాయి.దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, తిరుపతితో పాటుగా రాయలసీమ జిల్లాలు అయిన చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో రాబోయే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా జిల్లా అయిన ప్రకాశంతో పాటుగా వైయస్సార్ కడప, సత్యసాయి జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.రాబోవు ఐదు రోజుల్లో కోస్తా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా జిల్లాల తీరానికి వెంబడి, ఆవల అనుకొని ఉన్న కొన్నిచోట్ల 35 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఈనెల 23, 24 తేదీల్లో 50 నుండి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలుల వీచే అవకాశం ఉంది. మత్స్యకారులు సురక్షితం ప్రాంతాలకు చేరుకోవాలని, వేటకు వెళ్ళవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# 50వ స్వర్ణోత్సవ వేడుకలలో శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

ఏలూరు అగ్రహారంలోని శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయవాడలోని పి.బి. సిద్ధార్థ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన 50వ స్వర్ణోత్సవ వేడుకల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.సుమారు 12,000 మంది విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ ఘనమైన వేడుకలో శ్రీ ఆదిత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అనేక కళాశాలల విద్యార్థులు కూడా తమ సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి శ్రీ ఆదిత్య కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ కె.అనిల్ బాబు మార్గదర్శకత్వం వహించగా, కళాశాల యాజమాన్యం విద్యార్థుల ప్రతిభను అభినందించింది.కళాశాల ప్రిన్సిపాల్ జి. చంద్రరావు వైస్ ప్రిన్సిపల్ వి సుభాష్‌రావు అధ్యాపకులు, మరియు విద్యార్థులు ఈ సందర్భంగా పాల్గొన్న వారిని ప్రశంసించారు.

## జనసైనికులకు సభ్యత్వ ఐడి కార్డులు, పార్టీ సిద్ధాంతాలతో కూడిన పేపర్లు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం**


జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో ములకలపల్లి పంచాయతీలో క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులు, పార్టీ సిద్ధాంతాలతో కూడిన పేపర్లు కిట్లును బుధవారం పంపిణీ చేశారు. ములకలపల్లి పంచాయతీ నాయకులు నూనె రాజు, ఆసు నారాయణ లకు పంచాయతీ కి సంబందించిన సభ్యుల ఐడి కార్డులును అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పంచాయతీలో పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేయాలని, ముందస్తు ప్రణాళికతో ఇప్పటినుండే ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. అనంతరం పంచాయతీ సచివాలయాన్ని సందర్శించి, పంచాయతీకి సంబంధించిన సమస్యలను, సచివాలయ పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాగుల అంజనరావు, సహాయ కార్యదర్శి మాచర్ల వేణుబాబు, యూత్ వైస్ ప్రెసిడెంట్ పెదపెట్ల పవన్ కళ్యాణ్, కోట్ల సాయిబాబు, నూనె అజిత్, పండా కిషోర్, నూనె సాయి వర్ధన్, తరుణ్, స్థానిక వీఆర్వో పూజరి అప్పారావు, డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్ గొర్రె శరత్ పవర్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరావు, సర్వేయర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సంక్రాంతికి ఆత్రేయపురంలో జరిగే

## జాతీయస్థాయి బోట్ ఫెస్టివల్‌కి సహకరించండి

**నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధికి సహకారం అందించాలి.**

**ప్రాజెక్ట్స్ ఈడీతో చర్చించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**



**ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట**

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం విజయవాడలో ఏ.పి.టి.డి.సి ప్రాజెక్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యం. శేషగిరిని కలిశారు. రానున్న సంక్రాంతికి ఆత్రేయపురం వద్ద నిర్వ హించనున్న జాతీయస్థాయి బోట్ ఫెస్టివల్ కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈసారి జాతీయ స్థాయిలో పడవల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో లొల్ల లాకుల వద్ద టూరిజం అభివృద్ధి మరియు వాడపల్లిలో రివర్ ఫ్రంట్ రిసార్టుల నిర్మాణం తో పాటు వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి మొద లైన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను కలుపుతూ బస్సులు ఏర్పాటు, కొరకు అనుమతులు, టూరిజం అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు.

## దార గణేష్‌కు కో ఆర్డినేటర్ శ్రీకాంత్ ఎమ్మెల్సీ బొమ్మి శుభాకాంక్షలు



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యార్థి విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన దార గణేష్ కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన అమలా పురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ డా పినిపే శ్రీకాంత్ ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్ తుమ్మలపల్లి ఎంపిటీసీ పులుసుగంటి రాజేశ్వరీ ప్రమోద్ ,కాశి కరుణాకర్ ,బల్ల అశోక్ ,కడిమి శ్రీను ,ధార సత్యనారాయణ ,ఉల్లింగి శ్రీను, మరియు పెద్ద యెత్తునగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భూముల రీ- సర్వే పారదర్శంగా జరగాలి

**–దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి.**

**ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు**



పెదవేగి మండలంలో జరుగుతున్న భూముల రిసర్వేలను ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం దుగ్గిరాలలోని పంచాయతీ కార్యాలయం వద్ద సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా భూముల రీ సర్వే అంశంపై పలువురు గ్రామస్థులు తమ సందేహాలను వ్యక్తపరచగా అధికారులు వాటిపై గ్రామ స్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అస్తవ్యస్త విధానాలు, పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమం ద్వారా ఎంతో పారదర్శకంగా అమలు చేస్తూ వివాదరహితంగా ప్రజలు జీవిం చేలా పాలన అందిస్తుందని, ఈ కార్యక్రమం పట్ల ప్రజలు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా అధికారులు కూడా ఎక్కడ ఎలాంటి విమర్శలకు తావులేకుండా భూముల రీ సర్వే పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పెదవేగి మండల తాసిల్దార్ భ్రమరాంబ సహా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 15

గురువారం, అక్టోబరు 23, 2025


వ్యవసాయ అనుబంధ రంగాలలో అమలవుతున్న పథకాలపై

# రైతులకు అవగాహన కల్పించాలి

## రైతులకు అవసరమైన సందేహాలు తీర్చడం, నూతన సాంకేతికతను తెలియజేయడం చేయాలి :జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

వ్యవసాయ అనుబంధ రంగాలలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై రైతులకు విస్తృతంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన అనుబంధ శాఖల అధికారులు వీలైనంతవరకు ఆత్మ అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను మరింత పెంచాలని, రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను చేరవేసేందుకు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఇందులో రైతులకు కలిగే సందేహాలను నివృత్తి చేయడం, నూతన సాంకే తికతను ఆయా శాఖల అధికారులు తెలియజేయడం చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమాలకు ఆత్మ పిడి నోడల్ అధికారిగా ఉండాలని, ఆయా శాఖల అధికారులతో మానిటర్ చేస్తూ షెడ్యూల్ ని ప్రాపర్ గా సిద్ధం చేయాలని, శిక్షణ కార్యక్రమాల్లో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ, ఫిషరీస్ లాంటి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వాటి ఫీడ్బ్యాక్, ఫోటోలను క్యాప్చర్ చేయడం చేయాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఆత్మ పిడితో మాట్లాడి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో ఆయా శాఖల నుంచి



ఒక్కో అధికారిని నియమించాలని, క్షేత్రస్థాయిలో జరిగే కార్యక్రమాలను కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేయాలన్నారు. యూరియా పంపిణీకి సంబంధించి అవసరం ఉన్న చోట సరఫరా చేసి పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతానికి యూరియా నిల్వలకు ఇబ్బంది లేదని, రాబోయే కాలంలో ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడైనా సమస్య ఉందని అనిపిస్తే ముందుగానే తెలియజేయాలన్నారు. ఈపంట నమోదుకు సంబంధించి సర్వేని గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో కొన్ని కంపెనీలు ఎంఓయులు చేసుకోవడం జరిగిందని, ఆయా కంపెనీలతో నెలకు ఒకసారి మాట్లాడాలని, ఎంఓయుల మేరకు కంపెనీలు పని చేసేలా చూడాలని, ఆయా కంపెనీలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలియజేయాలన్నారు. నేషనల్ బ్యాంబో మిషన్ (ఎన్బిఎం) లక్ష్యాలు చేరుకునేందుకు దృష్టి సారించాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి లక్ష్యం నిర్దేశించుకుని పనిచేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు లక్ష్యం పూర్తి చేసేందుకు సహకారం ఇవ్వాలన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా చీని పంటలో నూతన వంగడాల సాగును ప్రోత్సహించాలని, వచ్చే సమావేశం నాటికి నూతన వాంగడాలు సాగుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఈ విషయమై రైతులతో, కేవీకే శాస్త్రవేత్తలతో మాట్లాడాలని ఉద్యాన శాఖ డిడిని ఆదేశించారు. రైతులు పండించిన ఉద్యాన పంటలకు ఇబ్బంది లేకుండా మంచి ధర వచ్చేలా చూడడం, ఇతర పంటల సాగుకు వెళ్లడం అనేదానిపై ప్రణాళిక రూపొందించాలన్నారు. పిఎంఎఫ్ఎంఈ / ఏపిఎఫ్పిఎస్ పథకం కింద మంజూరైన యూనిట్లకు సంబంధించి త్వరితగతిన గ్రౌండ్ చేసేలా ఆయా శాఖల అధికారులు పనిచేయాలని, మంచి నాణ్యమైన ప్రతిపాదనలను పంపించాలన్నారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ ఆర్టికల్చర్ (ఎంఐడిహెచ్) కింద పెండింగ్ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. పశుకిషాన్ క్రెడిట్ కార్డులను ఎలాంటి పెండింగ్ లేకుండా పారదర్శకంగా అందజేయాలని, క్యాంపెయిన్ మోడ్ లో క్యాంపులను నిర్వహించి వంద శాతం పూర్తి చేయాలన్నారు. లైవ్ స్టాక్ యూనిట్లకు సంబంధించి గ్రౌండింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏపీఎంఐపీ పరిధిలో నాన్ సబ్సిడీ కలెక్షన్ లలో వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కింద వచ్చే నాలుగేళ్లలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలన్నారు. జిల్లాలో 163 ఎఫ్.పి.ఓలు (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్) ఉండగా, వాటి టర్నోవర్ రెండు మూడు కోట్ల వరకు జరిగేలా చూడాలని, మొదటి మూడు నాలుగు స్థానాలలో ఉన్న ఎఫ్.పి.ఓలను గుర్తించి వాటికి వీలైనంత వరకు సహకారం అందించి టర్నోవర్ పెరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, ఫిషరీష్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం అనురాధ, జడ్పీ సీఈవో శివశంకర్, డిఆర్డీఏ పిడి శైలజ, కెవికె శాస్త్రవేత్త మల్లేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెరువులను పరిశీలించిన తహసిల్దార్

### మూడు రోజుల పాటు భారీ వర్షాలు



చెరువులను పరిశీలిస్తున్న తహసిల్దార్

ప్రజా భూమి,లేపాక్షి :

మండల పరిధిలోని పలుచెరువులను తహసిల్దార్ సౌజ న్య లక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాధవి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లేపాక్షి పెద్ద చెరువులో 15 రోజులు నీళ్లు ఉన్నా య న్నారు. అదేవిధంగా లేపాక్షి చిన్న చెరువు, సిరి వరం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ భారీ వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చా టింపు వేయించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ, మూడు రోజులపాటు మన ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పాత ఇళ్లల్లో ఉండరాదు అన్నారు. వర్షం పడే సమ యంలో చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశంలో ఉండకూడదని సూచించారు. వర్షాల కారణంగా ఎలాం టి సమస్యలు వచ్చినా తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్కు సమాచారం అందించాలన్నారు. వర్షం కురిసే సమయంలో ఎవరు బయటకు రాకూడదని సూచించారు.

## ముస్లిం రిజర్వేషన్ల పాదయాత్రకు సంఘీభావం

### న్యాయం జరిగే వరకూ పోరాటం

ప్రజాభూమి, హిందూపురం టౌన్





పాదయాత్రకు సంఘీభావం తెలియజేస్తున్న దృశ్యం

ముస్లిం రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టిన పాదయాత్రకు ముస్లిం నగరా చైర్మన్, టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ సంఘీభావం తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల సాధన కోసంసింహాద్రి పురం నుండి పులివెందుల వరకు ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముస్లిం రిజర్వే షన్ల సాధన కోసం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో ఉమర్ ఫారూఖ్ ఖాన్ పాల్గొని సంఘీ భావం తెలియజేస్తూ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ముస్లిం సామాజిక వర్గాన్ని ప్రతి రాజకీయ పార్టీ ఓట్ల సమయంలో మాత్రమే ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని పేర్కొన్నారు. ముస్లింలకు రావాల్సిన రాజకీయ, సామాజిక, ఉద్యోగ హక్కులను విస్మరిస్తోందని, ఇకపై అలాంటి విధానాలు చెల్లవన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పీడిత అణగారిన సామాజిక సమాజం పాలకులుగా మరినప్పుడే దేశంలో శాంతి సమానత్వం సమాజ శ్రేయస్సు దేశ అభివృద్ధి సుస్థిర సమాజం ఏర్పడుతుందని అన్నారని గుర్తు చేశారు. జస్టిస్ రాజేంద్ర సచ్చార్ కమీషన్, జస్టిస్ రంగనాథ మిశ్రా కమీషన్ నివేదిక గతంలో కేంద్ర ప్రభుత్వాలకు ముస్లిం సమాజం ఎస్సీ, ఎస్టీ ల కన్నా దిగజారిన పరిస్థితులలో బతుకు లీడుస్తున్నారని, ముస్లిం మైనారిటీలకు జనాభా దామాషా పద్ధతిలో విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కేటాయింపులు హక్కులు కల్పించాలని నివేదికలను అందజేశారని తెలిపారు. ఆయా నివేదికలను పార్లమెంట్ లో చట్టం చేసి ముస్లిం లకు న్యాయం చేసేవరకు పోరాటం ఆగదని, శాంతియుత మార్గంలో రాజ్యాంగ బద్ధంగా పోరాటం ఉద్ధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ సయ్యద్. కదిరి మహిళా నాయకురాలు పర్వీన్ బాను, జాఫర్ పులి, వసీం బేగ్, నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయన పల్లి ఎస్సీ కాలనీలో మహిళలకు చట్టాలపై అవగాహన

ప్రజా భూమి,లేపాక్షి:



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న శక్తి టీం సభ్యులు

మండల పరిధిలోని నాయన పల్లి ఎస్సీ కాలనీలో శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ వెంకటరాముడు, కానిస్టేబ ళ్ళు లింగ మూర్తి, సౌందర్యలు మహిళ లు, బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ, అత్యవసర సమయంలో 112 కు సమాచారం అందిస్తే పోలీసులు అతి త్వరగా సంఘటనా స్థలానికి చేరుకుంటారన్నారు. అవసరమైన చర్యలు చేపడతారని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో 101 నెంబర్ కు ఫోన్ చేస్తే అగ్నిమాపక సిబ్బంది త్వరితగతిన సంఘటనా స్థలానికి చేరుకుని అవసరమైన చర్యలు చేపడతారన్నారు. రహదారులు, గ్రామాల్లో ప్రమాదాలు సంభవించిన సమయాల్లో 108 అంబులెన్స్ అంబులెన్స్ కు ఫోన్ చేస్తే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు 1098కు ఫోన్ చేస్తే ఐసిడిఎస్ అధికారులు, పోలీసు అధికారులతో కలసి సంబంధిత స్థలానికి చేరుకుంటారన్నారు. బాల్యవివాహాలను జరగకుండా ఆపి ఇరువైపుల వారిపై కేసులను నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మైనర్ బాలికలపై అత్యాచార సంఘటనలు జరిగిన సమయంలో పోలీసులను సంప్రదించాలన్నారు. అత్యాచారం జరిగినట్టు రుజువైతే బాధ్యులపై ఫోక్సోకేసులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఫోక్సొకేసుల నుండి బయటపడడం ఎవరి తరము కాదన్నారు. 20 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించడంతోపాటు లక్షలాది రూపాయలు అపరాధ రుసుము కట్టాల్సి వస్తుంది అన్నారు.ఫోక్సొ కేసుల్లో ఎవరూ తప్పించుకునే వీలుండదని, అలాంటి తప్పులు చేయకూడదని కాలనీవాసులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కాలనీవాసులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు మహిళలతో పాటు బాలికలు, పురుషులు పాల్గొన్నారు.

## మహిళ ఆచూకీ కోసం పెన్నా నదిలో విస్తృత గాలింపు

### ఫైర్ రెస్క్యూ బృందం బోటింగ్ ద్వారా గాలింపు చర్యలు


ప్రజాభూమి ఒంటిమిట్ట:



దేగనవారిపల్లె గ్రామానికి చెందిన అమ్మన్ని (59) అనే మహిళ బుధవారం మధ్యాహ్నం నుంచి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆమె ఆచూకీ కోసం పెన్నా నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినట్లు సిద్ధవటం సీఐ బాబు తెలిపారు అమ్మన్ని కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా, స్థానిక పోలీసులు ఫైర్ రెస్క్యూ బృందాన్ని సమాచారంతో అప్రమత్తం చేశారు. వెంటనే కడప ఫైర్ రెస్క్యూ బృందం బోటింగ్ సాయంతో పెన్నా నదిలో గాలింపు చర్యలు ప్రారంభించింది ఈ గాలింపు చర్యల్లో స్థానిక పోలీసులతో పాటు రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు కూడా పాల్గొని సహకరించారు. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించకపోవడంతో గాలింపు చర్యలు మరింత వేగంగా కొనసాగుతున్నట్లు సీఐ బాబు తెలిపారు పరిస్థితిని గమనిస్తూ ప్రతి చిన్న వివరాన్ని పరిశీలిస్తున్నామని, అవసరమైతే అదనపు బృందాలను కూడా రంగంలోకి దింపుతామని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పేకాట క్లబ్బులు తనిఖీ చేసిన డిఎస్పి మురళి

ప్రజాభూమి,పులివెందుల



ఎస్పీ ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న క్లబ్బును, గర్ల్స్ హై స్కూల్ సమీపంలో ఉన్న క్లబ్బును డిఎస్పి మురళి నాయక్ సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్బులో ఉన్న వారికి ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. పట్టణం లో క్లబ్బులలో పేకాట గాని, మద్యం సేవిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.

## బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోండి.. వైసీపీ నాయకులు

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిని విమర్శించే అర్హత బిజెపి నాయకులకు లేదు.. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి బీసీలకు అండగా ఉన్నారు.. చెలిమి రామయ్య

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి విమర్శించే అర్హత బిజెపి నాయకులకు లేదు అని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో కేతిరెడ్డి కార్యాలయంలో బుధవారం వైసీపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. వైయస్సార్ సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లారు. కేతిరెడ్డి ఎమ్మెల్యే కాకముందు ధర్మవరం పట్టణ ప్రజల కోసం త్రాగునీటిని తీసుకువచ్చారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, నూతన మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్, నూతన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, నూతన ప్రభుత్వ హాస్పిటల్ ను నిర్మించారు. కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటికి సంబంధించిన అధికారులను అక్కడికక్కడే పిలిపించి ప్రజల సమస్యలను పరిష్కరించారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సంక్షేమ పథకాలు అందించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై మంగళవారం బిజెపి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి అనుచిత వాక్యాలు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. పట్టణంలోని కదిరిగేటి ఫ్లైఓవర్ ఏర్పాటు కొరకు కేతిరెడ్డి కృషి చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఫ్లై ఓవర్ పనులు ఎందుకు ఆగిపోయాయని ప్రశ్నించారు. వైసిపి పార్టీ ఎస్టి సేల్ సహాయ కార్యదర్శి దేవరకొండ రమేష్ మాట్లాడుతూ.. మంగళవారం బిజెపి నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్ బీరే సోమశేఖర్ అను వ్యక్తి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన స్థలాన్ని కబ్జా చేశాడని అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని ఎద్దేవా చేశారు.



2014 సంవత్సరం నుండి 2019 వరకు ఉన్న ప్రభుత్వంలోనే ఆయన స్థలాన్ని కబ్జా చేశారు. అప్పటి ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని ఒకసారి గుర్తు చేసుకోవాలని ప్రశ్నించారు. అభివృద్ధికి మారుపేరు కేతిరెడ్డి పై తప్పుడు సమాచారంతో ప్రెస్మీట్లు నిర్వహించడం మంచిది కాదన్నారు. వైసిపి రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి చెలిమి రామయ్య మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలోనే బీసీలకు నాయకులకు సముచిత స్థానం ఇచ్చారు. బిజెపి నాయకులు కేతిరెడ్డి బీసీలకు మోసం చేశార నడం హాస్యా స్పదంగా ఉందన్నారు. ప్రస్తుత బీజేపీ పార్టీలో ఉన్న కురబ కార్పొరేషన్ చైర్మన్ గా కోటి సూర్య ప్రకాష్ బాబు, తొగట వీర క్షత్రియ చైర్మన్గా గడ్డం సునీతను కేతిరెడ్డి నియమించారు. మున్సిపల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు గజ్జల శివ మాట్లాడుతూ.. కూటం ప్రభు త్వం ఏర్పాటు జరిగే 18 నెలల అవుతున్న ధర్మవారాన్ని అభివృద్ధి దిశగా తీసుకుపోలేదు అన్నారు. పట్టణంలో రోడ్లు అధ్వానంగా తయార య్యాయి అన్నారు. పలు వీధుల్లో వీధిలైట్లు పడక, కాలువల ను శుభ్రం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ధర్మవరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసింది గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి చెలిమి రామయ్య, ఎస్టి సేల్ సహాయ కార్యదర్శి దేవరకొండ రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చౌడప్ప, బత్తలపల్లి మండలం ఉపాధ్యక్షుడు పెద్దయ్య, మండల బూత్ కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, గజ్జల శివ, గుజ్జల బొమ్మన్న, కత్తే పెద్దన్న, పోతుకుంట వెంకటేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## క్రీడల్లో జిల్లా స్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

### - ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ



ప్రజాభూమి, వేంపల్లె

పులివెందులలో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి క్రీడల్లో వేంపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శివమునెమ్మ తెలిపారు. నియోజకవర్గం క్రీడా పోటీల్లో పాల్గొని జిల్లాస్థాయికి వివిధ విభాగాల్లో ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. అండర్ 14 కబడ్డీ విభాగంలో కె. గుణశేఖర్, అండర్ 17 కబడ్డీ విభాగంలో పి. గంగా మధుసూదన్ రెడ్డి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అలాగే అండర్ 14 బ్యాట్మెంటన్ (షటిల్) విభాగంలో ఎమ్. వంశి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 యోగా విభాగంలో బి. భాస్కర్ కుమార్ మరియు టి. ధీరజ్ కుమార్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ త్వరలో జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ నిశాల్, ప్రమీల కుమారి మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.





## సమాజ అవగాహనకు ఎన్ఎస్ఎస్ పునాది వంటిది:ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వ, వైవియు ఎన్ఎస్ఎస్ సెల్ ఆదేశానుసారంగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో తంగేడిపల్లి నందు ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేయబడినది అని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల అవగాహన, సమాజ కార్యక్రమాల్లో పాల్గొని నాయకత్వ లక్షణాలను, సేవ యొక్క నిబద్ధతను విద్యార్థులలో వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు ఉపయో గప డతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ స్వర్ణలత మాట్లాడుతూ మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మీరు భాగస్వాములగుట చాలా సంతోషదాయకమని తెలియజేశారు. అనంతరం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు షమీనా బాను మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. అలాగే ఎమ్ఎల్ హెచ్పి కుమారి సంధ్య మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సమాజ పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఓబుల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయుడు రాఘవరెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో సూచనలు ఇస్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్

## పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన పెంచాలి

### -లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా జాగ్రత్త తీసుకోండి


### -విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం డివిజన్ వ్యాప్తంగా విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల్లో పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన పెంచి, వారి ఇళ్ళ మీద సోలార్ ప్యానల్ లను అమర్చుకునే విధంగా చూడాలని విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న పెనుకొండ, మడకశిర అకౌంట్స్ అధికారులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సంపత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. లో వోల్టేజ్ సమస్యలు రాకుండా అవసరమైన చోట డి టీ ఆర్ ఎస్ లను అమర్చాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీస్ కనెక్షన్ లలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనల మేరకు తక్షణం సర్వీసు ఇవ్వాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు బాధ్యతగా గృహ విద్యుత్ వినియోగదారులకు అవగాహన పెంచి పిఎం సూర్యా ఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విడిఎస్ స్కీం లో గృహాలకు 50 శాతం డిపాజిట్ కట్టి రెగ్యులర్ చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ వరకు 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ విషయాలను క్షేత్రస్థాయిలో వినియోగదారులకు వివరించి అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. డి టి ఆర్ ఎస్ మరమ్మత్తుల విషయంలో సిబ్బంది సకాలంలో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. సబ్ స్టేషన్స్ లలో కెపాసిటర్స్ లేనిచోట్ల వెంటనే అమర్చి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలన్నారు. గ్రామాలతో పాటు పట్టణాలలో వీధి దీపాల కోసం ప్రత్యేక లైవ్ ఏర్పాటు చేసి దానికి కంట్రోల్ స్విచ్ అమర్చే విధంగా చూడాలన్నారు. అకౌంట్స్ సిబ్బంది సహకారంతో విద్యుత్ బకాయిలు వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. సిబ్బంది వారికి కేటాయించిన స్థలాల్లోని నివాసం ఏర్పాటు చేసుకుని వినియోగదారులకు అందుబాటులో ఉండాలన్నారు. సిబ్బందితో పాటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ తోపాటు ఏడీలు, ఏ ఈ లు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్పీడీఎల్ సిఎండి శివ శంకర్ లోతేటి ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఏపీ ఎస్పీడీసీఎల్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ లోతేటి ఐ.ఎ.ఎస్. ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తిరుపతి లోని ఆయన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఏపీ ఎస్పీడీసీఎల్ నూతన సిఎండి గా బాధ్యతలు చేపట్టిన శివ శంకర్ లోతేటి ని దుశ్శాలు వాతో సన్మానించి అభినందనలు తెలిపారు. తదనంతరం విద్యుత్ సమస్యలు, ము ఖ్యంగా వ్యవసాయ కనెక్షన్లు, విద్యుత్ మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై రామగోపాల్ రెడ్డి సీఎండీ తో చర్చించా రు.సిఎండీ ప్రజలకు మెరుగైన సేవలందించడానికి, సంస్థ లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఏలేశ్వరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శైలజ పరిశీలన..




ప్రజా భూమి ప్రతినిధి
ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఉన్నా ప్రభుత్వ సామజిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక నేతలు,సూచనలతో బ్లడ్ స్టోరేజ్ గా ఉన్న దానిని బ్లడ్ బాంక్ గా ఏర్పాటు చేయాలని



స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆరోగ్యశాఖమంత్రి ని , సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శైలజ బుధవారం ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక కూటమినేతలు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ అలియాస్ గోపి ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్ శైలజను కలిసి ఈ ప్రాంత పరిస్థితులను అవగాహన కల్పించారు. ఏలేశ్వరంలో బ్లడ్ స్టోరేజ్ కేంద్రాన్ని బ్లడ్ బ్యాంక్ గా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ మౌలిక వసతులను కల్పించాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముఖద్వారం అయినా ఏలేశ్వరంలో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందేందుకు అలాగే గర్భిణీ స్త్రీలకు డెలివరీలు చేసే సమయంలో వారికి బ్లడ్ ఎంతో అవసరం కలుగుతుందని పట్టణ ప్రాంతాలైన కాకినాడ లేదా రాజమహేంద్రవరం ప్రాంతాలకు వెళ్లి రక్తాన్ని సేకరించేందుకు నానా అవస్థలు గురవుతున్నారని వారి సందర్భంగా జాయింట్ డైరెక్టర్కు వివరించారు.బ్లడ్ బ్యాంకు కు అవసరం సిబ్బంది ఇన్ ఫస్ట్ ట్రక్చర్ తదితర అంశాలపై స్థానిక డాక్టర్లతో ఆమె చర్చించారు. ఆస్పత్రికి ప్రతిరోజు ఓపి ల విషయాలను అడిగి క్షుణ్ణంగా పరిశీలించారు.

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ వివరణ..**

ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిశీలించామని, ఇక్కడ బ్లడ్ బ్యాంక్ అవసరం ఉందని, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయడానికి కావలసిన వసతులపై ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తామని తెలిపారు .ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్ టిడిపి యువ నాయకుడుబొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి) మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వరుపులు సత్యప్రభ ఇప్పటికే ఆరోగ్య శాఖ మంత్రి, సంబంధిత అధికారులతో ఏలేశ్వరం లో బ్లడ్ బ్యాంకు అవసరంపై వివరించడం జరిగిందని, దానిలో భాగంగానే ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు బుధవారం పర్యవేక్షించారని అన్నారు. బ్లడ్ బ్యాంకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు ఎమ్మెల్యే సత్య ప్రభ సూచనలతో ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ జొన్నాడ వీరబాబు కౌన్సిలర్ ఎండగుడి నాగబాబు, వీఆర్వో అవసరాల కిషోర్,సామంతుల రాంబాబు, ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్, రాజమండ్రి లో క్యాన్సర్ చికిత్సా సదుపాయాలు అందుబాటులో..

### జి టి జి హెచ్ లో క్యాన్సర్ కి చికిత్స, 10 కేజీల భారీ ట్యూమర్ విజయవంతంగా తొలగింపు

### తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను జయించవచ్చు – కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం





జిల్లా ప్రజలు భయపడకుండా క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స కోసం ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్ ( జి టి జి హెచ్ ), రాజమండ్రి లో అందచేస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇప్పుడు క్యాన్సర్ చికిత్సకు పూర్తి సదుపాయాలు ఉన్నాయి. ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా జయించడం సాధ్యం. ప్రజల్లో అవగాహన పెంచి, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకునే అలవాటు పెంపొందించుకోవాలి" అని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు.గత ఏడాది కాలంలో 150 మందికి పైగా రోగులకు కీమోథెరపీ చికిత్స విజయవంతంగా అందించబడింది. అదనంగా 300 మందికి పైగా రోగులు మందులు, కౌన్సిలింగ్ ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం సర్జికల్ అంకాలజీ (సర్జికల్ ఒంకలజీ ), కీమోథెరపీ (చెమొథెరపీ ) మరియు ఇతర అనుబంధ సేవలు లో అందుబాటులో ఉన్నాయి.


ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్, మరియు తగిన వైద్య సేవలు అందిస్తున్నాం. రోగులకు మానసిక ధైర్యం కల్పిస్తూ సమగ్ర వైద్య సహాయం అందించడం మా లక్ష్యం. రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓ.పి వార్డు నం.45 లో నమోదు చేసుకొని సేవలు పొందవచ్చు అని డా. డి. సమీరాజా (మెడికల్ ఒంకలోజిస్ట్) మరియు డా. స్పందన (రేడియేషన్ ఒంకలోజిస్ట్) తెలిపారు.


ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్, రాజమండ్రి %–% ఓ.పి వార్డు నం.45 లో పేర్లు నమోదు చేసుకున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. "మన ఆరోగ్యం %–% మన ప్రభుత్వ ఆసుపత్రిలోనే భరోసా" కల్పించడం జరుగుతోందని వెల్లడించారు. క్యాన్సర్‌ను తొందరగా గుర్తించండి %–% జీవితం కాపాడుకోండి సాధ్యం అవుతుందని సూచించారు.ఈ 7 హెచ్చరిక సంకేతాలను గమనించండి... గాయం ఎక్కువకాలం నయం కాకపోవడం, మూత్రం లేదా విసర్జనలో మార్పులు, అసాధారణ రక్తస్రావం, ముద్దలు లేదా గడ్డలు ఏర్పడటం, మింగడం లేదా జీర్ణం చేయడంలో ఇబ్బంది , చర్మంలో మచ్చలు లేదా రంగు మార్పులు , నిరంతర దగ్గు లేదా గళం మార్పు

ఈ లక్షణాలు గమనిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే జి టి జి హెచ్ క్యాన్సర్ విభాగాన్ని సంప్రదించండి అని వైద్యులు సూచించారు.

**భారీ 10 కేజీల ట్యూమర్ విజయవంతంగా తొలగింపు**

**డా. సమీరా రాజా నేతృత్వంలో వైద్య బృందం అరుదైన శస్త్రచికిత్స**





రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో బుధవారం డా. సమీరా రాజా (మెడికల్ ఒంకలోజిస్ట్ ) నేతృత్వంలోని వైద్య బృందం ఒక మహిళా రోగిపై అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు . ఈ ఆపరేషన్‌లో రోగి పొత్తికడుపులో ఉన్న సుమారు 10 కిలోల బరువైన ట్యూమర్ (కాంప్లెక్స్ ఓవరియన్ సైస్ట్ ) ను తొలగించారు. డా. సమీరాజి తెలిపిన ప్రకారం,కొత్త పేటకు చెందిన 78 సంవత్సరాల మహిళకు ఓవరీ ట్యూమర్ సమస్య ఉండగా, రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో బుధవారం వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని, రోగి ప్రస్తుతం కోలుకుంటున్నారని తెలిపారు. ఈ అరుదైన శస్త్రచికిత్స ద్వారా జి టి జి హెచ్ లో అత్యాధునిక శస్త్రచికిత్సా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయనే విషయం మరోసారి రుజువైందన్నారు.డా సమీరా రాజా వైద్య బృందాన్ని పలువురు అభినందించడం జరిగింది.

## కాకినాడ నగర శుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..

### రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా తప్పదు.

### అదనపు కమిషనర్ కే. టి. సుధాకర్ హెచ్చరిక

ప్రజా భూమి ప్రతినిధి
కాకినాడ



కాకినాడ నగరంలో రోడ్లపై చెత్త వేస్తే కఠినంగా జరిమానాలు విధిస్తామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ బుధవారం హెచ్చరించారు. ఆయన నగరం లోని పలు డివిజన్లలో పర్యటించి శానిటేషన్ నిర్వహణ పనులను పరిశీలించారు. కాకినాడ జగన్నాథపురం వంతెన సమీపంలోని చంద్రిక థియేటర్ వద్ద కల్వర్ట్ పై స్లాబ్ లేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని దానిని కూడా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పరిశీలించి తక్షణమే అధికారులకు కల్వర్టుపై స్లాబ్లు వేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మాట్లాడుతూ, ఇళ్ల నుంచి వచ్చే చెత్తను రోడ్లపై పడేయకుండా తప్పనిసరిగా పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు.ఇకపై ఎవరు రోడ్డుపై చెత్త వేస్తే వారికి జరిమానా విధించడం జరుగుతుందని సుధాకర్ హెచ్చరించారు. నగర శుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.డంపింగ్ యార్డ్ వద్ద నెలకొన్న సమస్యలను ఆయన అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. అలాగే త్రాగునీటి సాంద్రతను పరీక్షించి, ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు.సంజీవ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్ కార్యకలాపాలను కూడా ఆయన పరిశీలించారు. అల్పాహారం నాణ్యతగా లేదని పలువురు అదనపు కమిషనర్ సుధాకర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్లు రాంబాబు, నాయుడు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన యువకుడు లారీ డ్రైవర్ పై విచక్షణారహితంగా దాడి

### పోలీసులు స్పందించి దాడి చేసిన యువకుడ్ని అరెస్టు చేయాలని లారీ యూనియన్ నాయకులు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ







డ్రైవింగ్ లో ఎంతో కష్టపడి వచ్చిన కార్మికుడు కొద్దీసేపు షేడా తీద్దామనుకున్న ఒక లారీ డ్రైవర్ ని గంజాయి సేవించిన యువకుడు విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయాలు పాలయ్యాడు. ఈ సంఘటన కాకినాడ జిల్లా సూరంపాలెం ఏడిబి రోడ్ లో జరిగింది. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు ఒక లారీ డ్రైవర్ తన వాహనాన్ని ప్రక్కన ఆపి కాసేపు మిశ్రమిస్తున్న సమయంలో గంజాయి సేవించిన యువకుడు డ్రైవర్ ను లేపి తనకు డబ్బులు కావాలని అడగడంతో లేవు అని జవాబు చెప్పినందుకు డ్రైవర్ పై ఆ యువకుడు ముందుగానే తనతో తెచ్చుకున్న కత్తితో డ్రైవర్ పై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచి పారిపోయాడు. గాయాల పాలైన డ్రైవర్ తమ యూనియన్ నాయకులకు చెప్పడంతో హుటాహుటిన గాయపడిన డ్రైవర్ ను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. అనంతరం లారీ యూనియన్ నాయకులు సోషల్ మీడియా ద్వారా డ్రైవర్లను అప్రమత్తంగా ఉండాలని ఎక్కడపడితే అక్కడ లారీని ఆపి విశ్రమించొద్దని తెలిపారు. అలాగే దారిలో ఎవరైనా అనుమానితులు ఆపిన ఆగవద్దని మితిమీరిపోతే దగ్గరలో ఉన్న పోలీసులకు తెలిపాలని అపరమత్తం చేసారు . ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి హైవేలపై పటిష్ట నిఘాను ఏర్పాటు చేసి ఇటువంటి నేరాలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేసారు. లారీ డ్రైవర్ను గాయపరిచిన ఆ యువకుడు గూర్చి పోలీసులు సమగ్రంగా దర్యాప్తుని జరిపి ఆ యువకుడ్ని పట్టుకొని శిక్షించాలని లారీ యూనియన్ నాయకులు పోలీసులకు ఈ సందర్భంగా కోరారు. ఈ సంఘటన సాధారణ విషయం కాదని ఇలా వారిని వదిలేస్తే ప్రతీ ఒక్కరిపై దాడిలు చేసే ప్రమాదం ఉందని వారి ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి బ్యాచ్ ల పై నిఘా ఉంచి భవిష్యత్తులో ద్విచక్ర ఆటో తదితర వాహనాలు పై వెళ్లే వారిని కూడా ఈ బ్యాచ్ దాడి నిర్వహించే అవకాశం ఉందని లారీ యూనియన్ నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గాయపడ్డ లారీ డ్రైవర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు.

## రాజమండ్రిలో మరో దారుణం

### మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న బాలిక. తన అన్న వద్ద నుండి డబ్బులు తీసుకుంటానని చెప్పి బయటకు వెళ్లిన బాలిక. బాలికను ట్రాప్ చేసి పుష్కర్ ఘాట్ కు తీసుకువెళ్లిన యువకుడు. మాయ మాటలు చెప్పి బాలికను లాడ్జికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన రావులపాలెంకు చెందిన అజయ్ అనే యువకుడు. హాస్టల్ కు తిరిగి వచ్చిన బాలిక పరిస్థితిని గమనించి వార్డెన్ ప్రశ్నించడం తో బయటపడిన వ్యవహారం. దీని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## మహిళ హత్య కేసులో నేరస్థుడి అరెస్ట్

### మీడియాకు వివరాలు వెల్లడించిన సీఐ చంద్రశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి
విజయవాడ




ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో మహిళహత్య కేసుకేసు నమోదు చేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం పోలీసు వారు సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.ఈ నేపథ్యంలో హత్య కేసును త్వరితగతిన చేదించి నిందితులను అరెస్ట్ చేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, ఇబ్రహీంపట్నం పోలీసు వారు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిచుకుని అనుమానితులు మరియు పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.దర్యాప్తు బృందాలకు రాబడిన సాంకేతిక పరిజ్ఞానం సమాచారం మేరకు ది. 22.10.2025 న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపల్లి, శర్మ సిలిడర్స్ కంపెనీ వద్ద ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి విచారించగా అతని పేరు. తిమల్ ఏ తిమల్ నిసాద్, తండ్రి, గజాధర్, 25 సంవత్సరాలు, సోహన్పూర్, కుర్మల్, కుశినగర్, ఉత్తర ప్రదేశ్. ముద్దాయి తనతో పాటు శర్మ సిలిండర్స్ కంపెనీ లో పనిచేస్తున్న మణి అనే ఆమెతో పరిచయం కలిగి వున్నట్లు గానూ, ఆమెతో పలుమార్లు శారీరకముగా కలిసినట్లు, అదే విధముగా ది. 10-10-2025 వ తేదీన కూడా తనతో కలవమని ముద్దాయి అడుగగా ఆమె నిరాకరించినందున తనని హత్య చేసినట్లు గాను, తరువాత తన సెల్ ను ముద్దాయి తీసుకొని ది. 12-10-2025 వ తేదీన తన స్వగ్రామం వెళ్ళినట్లు, తిరిగి ఈరోజు అనగా ది.22-10-2025 వ తేదీన కంపెనీ వద్ద కు రాగా పట్టుకున్నారు అని చెప్పినాడు. సదరు కేసులో ప్రతిభ కనబరచిన సిబ్బంది అయిన ఎస్ ఐ సేనాపతి శ్రీనివాసరావు, కనక కుమార్, ఆంజనేయులు మరియు సంతోష్ లను నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు మరియు ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ అభినందిచారు.

## శ్రీ సత్య ప్రమోద బృందావనం వద్ద అక్టోబర్ 24 తేది న సత్య ప్రమోద ఆరాధన కార్యక్రమం ప్రారంభం..

### మద్వసభ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాచూరి శేషగిరిరావు వెల్లడి..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉత్తరాది మఠపూర్వ యతివరేన్యులు మహిమాన్వితులు శ్రీ సత్య ప్రమోద తీర్థ స్వామీజీ ఆరాధన ఈనెల 24న కాకినాడ మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాచూరి శేషగిరిరావు తెలిపారు .స్థానిక చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ సత్య ప్రమోద మృత్తిక బృందావనానికి విశేష పూజలను నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు.ఈ నెల 24 తేది ఉదయం 7 గంటలకు బృందావనానికి అభిషేకము, పంచామృత అభిషేకము, పుష్పాలంకరణ జరుగుతుందన్నారు. శ్రీ హరి వాయు స్తుతి పారాయణ కార్యక్రమాన్ని సామూహికంగా భక్తులందరూ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయంగా మధ్వ గృహస్తులు పాల్గొని గురువుల బృందావనాన్ని దర్శించుకోవాల్సిందిగా ఆయన కోరారు. అనంతరం కాకినాడ రామారావు పేట లో ఉన్న మధ్వసభ లో ఉదయం 11:30 గంటల నుండి ప్రవచన కార్యక్రమము తో పాటు అలంకార బ్రాహ్మణ సేవా, ప్రసాద వితరణ జరుగుతుందని శేషగిరిరావు తెలిపారు .భక్తులు అన్ని కార్యక్రమాలలోనూ పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాకినాడ నగర పాలక సంస్థ పార్క్ ల ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలి

### పబ్లిక్ స్థలాల్లో ప్రవేశానికి చార్జీల వసూలు రాజ్యాంగ విరుద్ధం...
### నగర పాలక సంస్థ కు తక్షణమే ఎన్నికలు నిర్వహించి ప్రజాపాలన సాగించాలి...
### ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చొరవ చూపి నగర అభివృద్ధికి నిధులు రాబట్టాలి.. సిపిఎం డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగరపాలక సంస్థ పార్కుల ప్రైవేటీకరణ ప్రతిపాదన ఉప సంహరించు కోవాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ ఆదాయాన్ని సమకూర్చుకునే పేరుతో కాకినాడ నగరంలో 9 పార్కులు ప్రైవేటు వారికి అప్పగించడానికి ఆహ్వానిస్తున్నట్లు ఇచ్చిన ప్రకటన రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. భారత రాజ్యాంగం పబ్లిక్ స్థలాల్లో ప్రజలు సంచరించడానికి ఎటువంటి తారతమ్యాలకు తావుండరాదని పేర్కొన్న విషయాన్ని గమనించాలన్నారు. పార్కులు ప్రైవేటు వారికి అప్పగిస్తే వారు వసూలు చేసే ఫీజు ఎంత ఉన్నప్పటికీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారు ఆ ప్రాంతాల్లో సంచరించే అవకాశం కోల్పోతారని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఉన్నతాధికారులు గమనించాలన్నారు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాకినాడ కుళాయి చెరువు రాజా ట్యాంక్ వివేకానంద పార్క్ ప్రైవేటీకరణ చేయాలని చేసిన ప్రయత్నాలను నగర ప్రజలు సమిష్టిగా తిప్పికొట్టారని గుర్తు చేశారు. గత మూడు సంవత్సరాలుగా నగరపాలక సంస్థ ఎన్నికలు జరగకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ 15 ఆర్థిక సంఘం నిధులు కాకినాడ నగరపాలక సంస్థకు రాకుండా నిలిచిపోయాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోతున్నాయన్నారు. పాలకవర్గం లేనప్పుడు ప్రజల అభిప్రాయాలను ప్రజాసంఘాలు , పౌర సంఘాల ద్వారా అధికారులు తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కాకినాడ నగరానికి ప్రాతినిధ్యం వహిస్తూ పార్లమెంటు సభ్యులు, ఇద్దరు శాసనసభ్యులు, పలువురు శాసనమండలి సభ్యులు ఉన్నారని, వారు చొరవ తీసుకుని నగర అభివృద్ధికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాబట్టాలని, అందుకు తగిన విధంగా అధికారులు ప్రతిపాదనలు తయారు కృషి చేయాలని సిపిఎం కోరుతుందన్నారు. ఆదాయాన్ని సమకూర్చుకునే పేరుతో నగరపాలక సంస్థ పార్కులను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రతిపాదన విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో నగరంలో విస్తృతంగా ప్రజాసంఘాలను, రాజకీయ పక్షాలను కూడగట్టి ఉద్యమం చేపడతామని పలివెల వీరబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

## బాలికపై దాడి యత్నంపై ఎంపీ సానా సతీష్ బాబు ఆగ్రహం


ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తుని రూరల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటనపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటన పై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ తుని ఘటన తనను ఎంతగానో కలిచివేసిందన్నారు వేసిందన్నారు.తునిలోని సంబంధిత అధికారులను సంప్రదించి సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు.అలాగే జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో కూడా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని సూచించారు.నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని, ఎంతటి వారైనా సరే ఉపేక్షించరాదని ఎంపీ సానా సతీష్ బాబు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.బాలికకు మానసిక ధైర్యం కల్పించేలా కౌన్సిలింగ్ అందించాలని అధికారులను ఆయన సూచించారు.ఈ నేపథ్యంలో ఎంపీ మాట్లాడుతూ ఇలాంటి ఘాతుక చర్యలకు పాల్పడే ఎవ్వరినీ కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని,కఠినమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - సీఐ.టి. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం వల్ల కడప జిల్లా లో భారీగా వర్షాలు కురుస్తున్నాయని జిల్లా ఎస్పీ. షెల్కే నచికేట్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ ఆధ్వర్యంలో సీఐ. టి. నరసింహులు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అల్పపీడనం ప్రభావం వల్ల గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు నదీ ప్రవాహం పెరుగుదల అయ్యే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాగులు, వంకలు, నదీ ప్రవాహం దగ్గర కు వెళ్లకుండా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. నీటితో నిండిన వాగులు, వంకలు, వంతెనలు దాటేందుకు ప్రయత్నం చేయవద్దని సీఐ అన్నారు. తడిచిన విద్యుత్ స్తంభాలు, తీగలు తాకరాదని, వాటికి దగ్గరగా కూడా వెళ్లవద్దని హెచ్చరించారు. పిడుగు సమయంలో చెట్ల కింద లేదా ఓపెన్ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్, టీవీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు కిటికీలు, తలుపులు మూసి సురక్షితంగా ఉండాలని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించి వాటిని పాటించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ. నరసింహులు తెలిపారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677